జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 219, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజీలు : 08, వెల రూ. 5రూ/ బుధవారం -04 - డిసెంబర్ - 2024

Published From, Srikakulam : Circulated at,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool , Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad

విలేకరులు కావలెను

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948

ఏపీని వెంటాడుతున్న మరో అల్పపీడనం...

## మరికొన్ని రోజులు వర్షాలే!



- డిసెంబర్ 9 నుంచి 16వ తేదీ మధ్య అల్పపీడనం ఏర్పడే ఛాన్స్
- దక్షిణ కోస్తా జిల్లాలపై ప్రభావం ఎక్కువని ఐఎండీ అంచనా
- ఫెయింజల్ తుఫాన్ తీరం దాటినా ఆగని వర్షాలు

నన్ను హత్య చేసేందుకు

## ఎన్నో కుట్రలు జరిగాయి: షేక్ హసీనా



- అవామీ లీగ్ కార్యక్రమానికి వర్చువల్‌గా హాజరైన షేక్ హసీనా
- బంగ్లాదేశ్ లో అనిశ్చితికి మహమ్మద్ యూనస్ కారణమని విమర్శ
- తాను అక్కడే ఉంటే మారణహోమం జరిగేదని వ్యాఖ్య

బందీలను విడిచిపెట్టండి..

## లేదంటే నరకం చూస్తారు.. హమాస్‌కు ట్రంప్ హెచ్చరిక



- జనవరి 20న అధ్యక్ష బాధ్యతలు స్వీకరించనున్న ట్రంప్
- ఆలోగా బందీలను విడుదల చేయాలని హుకుం
- లేదంటే చరిత్రలోనే ఇప్పటి వరకు చూడని పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరిక
- హమాస్ చెరలో 35 మంది సైనికులు సహా 97 మంది ఇజ్రాయెలీ పౌరులు

## సీఎంగా ఫడ్నవీస్, డిప్యూటీ సీఎంగా ఏక్‌నాథ్ షిండే... ఎల్లుండి మహారాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు



- ఏక్‌నాథ్ షిండే డిప్యూటీ సీఎం అంటూ జాతీయ మీడియాలో వార్తలు
- డిప్యూటీ సీఎంగా అజిత్ పవార్ కూడా ప్రమాణం చేస్తారని కథనాలు
- శాసనసభాపక్ష నేతను ఎన్నుకోనున్న బీజేపీ ఎమ్మెల్యేలు

# 'సూపర్ 6కు' ఐవీఆర్ఎస్..

# బాబు ప్లాన్ వెనుక రీజనేంటి ..!

- వీటిని ప్రభుత్వం ఏర్పడిన రెండు మాసాలకే ఇస్తు న్నారు
- కీలక హామీలను ఇప్పటికీ అమలు చేయలేదు.
- ఈ నేపథ్యంలో తాజాగా సూపర్ 6పై ఐవీఆర్ ఎస్ సర్వే చేయాలని చంద్రబాబు
- ఈ నెల 10 నుంచి ఐవీఆర్ ఎస్ కాల్స్ ద్వారా ప్రజల నుంచి సమాచారం
- పథకాలను వచ్చే ఏడాది నుంచి అమలు చేసే దిశగా సర్కారు ఆలోచన చేయనుంది






ఎన్నికలకు టీడీపీ అధినేత, ప్రస్తుత సీఎం చంద్రబాబు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల విషయంలో సర్కా రు కొత్త బాట పట్టింది. సూపర్ సిక్స్‌లో కీలకమైన మాతృ వందనం, ఆడబిడ్డ నిధి, ఆర్టీసీ బస్సులో మహిళ లకు ఉచిత ప్రయాణం, నిరుద్యోగ భృతి, రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ వంటి కీలక హామీలను ఇప్పటికీ అమలు చేయలేదు. వీటిపై పెద్ద ఎత్తున ప్రభుత్వానికి ప్రశ్నలు వస్తు న్నాయి. మొత్తం ఆరు పథకాలు ప్రకటిస్తే.. వీటిలో కేవలం - దీపం-2 - పథకాన్ని మాత్రమే ప్రస్తుతం అమలు చేస్తున్నారు. ఇక, సాధారణ హామీల్లో అన్న క్యాంటీన్లు ఉన్నాయి. వీటిని ప్రభుత్వం ఏర్పడిన మిగతా..2లో

## 'ప్రగతి'తో పరుగులు పెడుతోన్న అభివృద్ధి.. ప్రధాని మోడీ పనితీరుపై ఆక్స్‌ఫర్డ్ ప్రశంసలు



ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన డిజిటల్ గవర్నెన్స్ ప్లాట్‌ఫారమ్ ప్రో-యాక్టివ్ గవర్నెన్స్ అండ్ టైమ్లీ ఇంప్లిమెంటేషన్ ద్వారా మౌలిక సదుపాయాల కల్పన వేగంగా అమలవుతోందని ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం, గేట్స్ ఫౌండేషన్ అధ్యయనాల్లో వెల్లడైంది. 'ప్రగతి ప్లాట్ ఫామ్ దేశవ్యాప్తంగా 340 ప్రాజెక్ట్‌లను వేగవంతం చేసింది. దీని విలువ సుమారు 205 బిలియన్ల డాలర్లు. 'ఇది కీలకమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల రూపకల్పన విషయంలో రెడ్ టేప్ బ్యూరోక్రసీని తగ్గించడానికి వీలు కల్పించింది. ఇందులో భాగంగా ఇప్పటి వరకు 44 ప్రగతి సమావేశాలు నిర్వహించి మొత్తం రూ.18.12 లక్షల కోట్లతో 355 ప్రాజెక్టులపై సమీక్షించారు 'అని డిసెంబర్ 2 న విడుదల చేసిన అధ్యయనంలో వెల్లడించాయి. కాగా తాజా సమావేశంలో రోడ్డు కనెక్టివిటీకి సంబంధించి రెండు, రెండు రైలు, బొగ్గు, విద్యుత్, జలవనరుల రంగాల్లో ఒక్కో ప్రాజెక్టుతో సహా ఏడు ప్రాజెక్టులపై సమీక్ష జరిగింది.

## జనాభా సంక్షోభం!



- భారత్‌లో వేగంగా తగ్గుతున్న సంతానోత్పత్తి రేటు
- 2050 నాటికి 1.29కు తగ్గనున్న ఫెర్టిలిటీ రేట్
- ఇప్పుడు జపాన్ పరిస్థితే 30 ఏండ్ల తర్వాత మనకూ..
- దేశంలో భారీగా పెరిగిపోనున్న వృద్ధుల జనాభా

న్యూఢిల్లీ : ప్రపంచంలోనే ఎక్కువ యువత ఉన్న దేశం మనదని గొప్పగా చెప్పుకుంటాం. 'యువ భారతం'గా మన దేశాన్ని పిలుచుకుంటాం. ఒళ్లొంచి పని చేసే మిగతా..2లో

## పవన్ 'సీజ్ ది షిప్' తర్వాత రగులుతున్న రాజకీయం.. రచ్చ మామూలుగా లేదుగా..



అమరావతి : డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ మొన్న కాకినాడ పోర్టులో హల్‌చల్ చేసి.. షిప్పుల్లో జరిపిన తనిఖీలపై రాజకీయ రగడ చల్లారనే లేదు. రేషన్ బియ్యం అక్రమ రవాణా అనేది ఎప్పట్నుంచో జరుగుతున్న సిండికేట్ వ్యవహారమని, ఇందులో లోకల్ టు గ్లోబల్ అనేకమంది చేతివాటం ఉందని ఆరోపణలొస్తున్నాయి. ఇదంతా మంత్రికి తెలిసే జరుగుతుందంటూ బాంబ్ పేల్చింది వైసీపీ. అలాగే పవన్ టూర్‌పై కొత్తకొత్త సందేహాల్ని వ్యక్తం చేస్తోంది వైసీపీ. స్టెల్లా షిప్‌ను జల్లెడపట్టారు సరే.. కెన్‌స్టార్ షిప్పును ఎందుకు వదిలిపెట్టారు అనే లాజిక్‌తో ముందుకొచ్చారు మాజీ మంత్రి పేర్ని నాని. కెన్‌స్టార్ షిప్‌లో 42వేల టన్నుల బియ్యం ఉందంటూ బాంబ్ పేల్చారు. ఆర్థిక శాఖమంత్రి వియ్యంకుడి షిప్పు కనుకనే దాన్ని ఉపేక్షించారంటూ మండిపడ్డారు. ఆ షిప్‌ను పవన్ ఎందుకు విజిట్ చేయలేదంటూ ఫైర్ అయ్యారు. ఏపీ కాంగ్రెస్ కూడా ఈ ఇష్యూపై కస్సుమంటోంది. రేషన్ బియ్యం తరలింపు వెనుక మిగతా..2లో

# కర్రు కాల్చి వాత పెట్టండి

- మమ్మల్ని అధికారంలోకి తెచ్చిన మీరే
- ఈ ప్రభుత్వాన్ని కాపాడుకోవాలి
- విద్య, వైద్యం కాంగ్రెస్ ప్రభుత్వం
- కేంద్రంగా ఉపయోగించడం లేదు
- త్వరలో గ్రూప్1 నియామక
- పత్రాలు అందజేస్తాం నల్ల
- చట్టాలు తెచ్చిన మోడీ, వరి వేస్తే
- ఉరి అన్న కెసిఆర్ ఇప్పుడు రైతుల
- గురించి మాట్లాడడం విడ్డూరంగా
- ఉంది ఆరోగ్య ఉత్సవాలను
- ప్రారంభించిన అనంతరం
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



హైదరాబాద్ : కాంగ్రెస్ ప్రభుత్వంపై జరుగుతోన్న అసత్య ప్రచారాన్ని ప్రజలు, యువత తిప్పికొట్టాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చా రు. మీరు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మీదే అని ప్రజలను ఉద్దేశిస్తూ వ్యాఖ్యానించారు. ఈ ప్రభుత్వం కష్టం మీద వచ్చిందని చెప్పడం లేదని, కానీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయించడం ద్వారా మా తలరాతను మార్చి పెద్ద బా ధ్యతలు ఇచ్చారని, కాబట్టి విషప్రచారాన్ని కూడా తిప్పికొట్టే బాధ్యత మీదే అని యువతను ఉద్దేశిస్తూ పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి పది నెలలే అవుతోందని, ఈ పది నెలల్లోనే అద్భుతాలు జరుగుతాయా..? అని అడిగారు. అయినా ఏడాది కాలంలోనే ఎన్నో కార్యక్రమాలు చేశామన్నారు. ప్రజాపాలనకు ఏడా ది పూర్తయిందని.. తమ ప్రభుత్వంలో విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యం ఇ చ్చామని వ్యాఖ్యానించారు. ఆరోగ్య ఉత్సవాలకు సిఎం రేవంత్‌రెడ్డి శ్రీకారం చు ట్టారు. రాష్ట్ర వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మిగతా..2లో

## దేశంలో క్రిస్మస్ పండుగను అధికారికంగా జరిపిన ఒకే ఒక సీఎం కేసీఆర్



హైదరాబాద్ : డిసెంబర్ మాసం వచ్చిందంటే ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవులందరూ సంతోషంగా ఉంటారని హరీశ్‌రావు అన్నారు. ఇది అత్యంత పవిత్రమైన మాసంగా భావించి నిత్యం పండు గలా జరుపుకుంటారని తెలిపారు. 2 వేల సంవత్సరాల క్రితం క్రీస్తు జన్మిస్తే ఇప్పటికీ వారిని ప్రార్థిస్తున్నామంటే వారి గొప్పతనం ఏమిటో చెప్పకనే చెప్పవచ్చని అన్నారు. సికింద్రాబాద్‌లోని సీఎస్ఐ వెస్లీ చర్చిలో గాడ్ విజన్ ఆధ్వర్యంలో మొదలైన క్రిస్మస్ సెలబ్రే షన్స్‌లో హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లా డుతూ.. ఏసు ప్రభు ప్రేమ, దయా గుణం, కరుణ, శాంతిని అందరి లో పెంపొందించారని పేర్కొన్నారు. ఇవే మనిషిని ఉన్నతమైన స్థానా నికి చేరుస్తాయని తెలిపారు. ఉన్నతమైన స్థానం అంటే సంపద ఉండ టమో, పదవి ఉండటమో కాదని హరీశ్‌రావు అన్నారు. గుణ గణాలతో ఉన్నతంగా జీవించే వారే ఉన్నతమైన స్థానంలో ఉండే వారని వివరించారు.

# అప్పులు దాటి.. అభివృద్ధి బాటలో



అమలు చేసేందుకు ప్రజా ప్ర భుత్వం ప్రత్యేక చొరవ చూపుతోంది

- ప్రతి ష్టాత్మక పథకాలకు రూ.61, 194 కోట్లను వెచ్చిస్తోంది
- 2024 నవంబర్ నెలాఖ రు వరకు రాష్ట్ర ప్రభుత్వం రూ.52,118 కోట్లు అప్పు లు తీసుకుంది
- రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు ఆర్థికంగా క్ర మశిక్షణను పాటిస్తోంది
- అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం దా దాపు రూ.7లక్షల కోట్లు అప్పులు
- ప్రజలకు ఇ చ్చిన గ్యారంటీలను




హైదరాబాద్ : అప్పులను దాటి అభివృద్ధి బాటవైపు ప్రభుత్వం పయని స్తోంది. అందులో భాగంగా ఆర్థిక క్రమ శిక్షణకు పెద్దపీ ట వేస్తోంది. తెచ్చిన అప్పు లు రూ.52,118 కో ట్లు కాగా, వడ్డీలు, కిస్తుల చెల్లింపులకు రూ. 64,516 కోట్లను ప్ర భుత్వం చెల్లిస్తోంది. దీనికితోడు ప్రతిష్టాత్మక పథకాలకు రూ.61, 194 కోట్లను వెచ్చిస్తోంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దేందుకు ప్రభుత్వం అధి కారంలో కి వ చ్చినప్పటి నుంచి తమ వంతు ప్రయత్నాలు మొదలు పెట్టింది.

రాష్ట్రంలోని 25.36 లక్షల రైతు కుటుంబాలను రుణ విముక్తులను చేసింది. దేశంలోనే ఎక్కడా లేని విధంగా ఒక్క ఏడాదిలోనే ప్రజా ప్రభుత్వం రైతుల సంక్షేమం, అభివృద్ధికి దాదాపు రూ.57 వేల కోట్లు ఖర్చు చేసింది. రుణమాఫీతో పాటు రైతు భరోసా, పంటల బీమా, రైతు బీమా, పంట నష్ట పరిహారానికి, వ్యవసాయానికి ఉచిత విద్యుత్, పంట ఉత్పత్తుల కొనుగోళ్లు, సన్న వడ్ల బోనస్‌కు భారీగా నిధులను ఖర్చు చేసింది.

# జగన్ కన్నా ముందే.. ప్రజల్లోకి కూటమి.. !



అమరావతి : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని.. ప్రభుత్వం గురించి ప్రచారం చేయాలని సీఎం చంద్రబాబు చెబుతున్నారు. ప్రభుత్వం ఏర్పడి ఆరు మాసాలు అవుతున్న నేపథ్యంలో ప్రజలకు ఏం చేశామన్న దానిపై వివరించాలన్నది సీఎం ప్లాన్. ఈ క్రమంలోనే ముందుగా తన పార్టీ ఎమ్మెల్యేలకు చంద్రబాబు నూరిపోస్తున్నారు. ప్రజల మధ్య ఉండాలని చెబుతున్నారు. దీనికి మరో కారణం కూడా ఉంది.

జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక
బుధవారం - 04 - డిసెంబర్ - 2024

## ఏపీని వెంటాడుతున్న మరో అల్పపీడనం...

# మరికొన్ని రోజులు వర్షాలే!

అమరావతి : ఫెయింజల్ తుఫాన్ తీరం దాటినా దాని ప్రభావం మాత్రం ఆంధ్రప్రదేశ్ పై కొనసాగుతూనే ఉంది. శనివారం సాయంత్రం తుఫాన్ తీరం దాటింది. అయితే, రాష్ట్రంలో మంగళవారం కూడా పలుచోట్ల వర్షం కురిసింది. ఒంగోలు, చిత్తూరు, గుంటూరు జిల్లాల్లో వర్షం బీభత్సం సృష్టించింది. రోడ్లు జలమయంగా మారి వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. ఒంగోలులో బస్టాండ్ కూడలి, కర్నూల్ రోడ్డులో భారీగా వర్షపునీరు నిలవడంతో వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఇక, చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో వాగుల ఉధృతి పెరిగింది. మద్దెలవంక వాగు ఉప్పొంగి ప్రవహిస్తుండడంతో దేవళంపేట - వెదురుకుప్పం ప్రధాన రహదారిపై వాహనాలు నిలిచిపోయాయి. బాపట్ల జిల్లాలోనూ పలు ప్రాంతాలు జలమయంగా మారాయి. మరోవైపు, ఫెయింజల్ తుఫాన్ ప్రభావం తగ్గిందనుకునే లోపే వాతా వరణ శాఖ ఏపీకి మరో హెచ్చరిక జారీ చేసింది. ఈ నెల 9 నుంచి 16వ తేదీ మధ్య బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని అంచనా వేసింది. తమిళనాడును ఆనుకుని ఏర్పడే ఈ అల్పపీడనం బలపడి వాయుగుండంగా మారితే దక్షిణ కోస్తా జిల్లాలపై ప్రభావం ఎక్కువగా పడుతుందని చెప్పింది. పంట చేతికి వచ్చే సమయంలో వర్షాలు కురుస్తుండడం, ఐఎండీ హెచ్చరికలతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

## నన్ను హత్య చేసేందుకు ఎన్నో కుట్రలు జరిగాయి: షేక్ హసీనా

న్యూఢిల్లీ : బంగ్లాదేశ్ లో పరిస్థితులు నానాటికీ దిగజారుతున్నాయి. హిందువులు, మైనార్టీలపై అక్కడ జరుగుతున్న దాడులపై ప్రపంచ వ్యాప్తంగా ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో భారత్ లో ఒక రహస్య ప్రదేశంలో ఆశ్రయం పొందుతున్న బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలో నెలకొన్న అనిశ్చితికి తాత్కాలిక ప్రధాని మహమ్మద్ యూనస్ కారణమని ఆమె అన్నారు. మూక హత్యలకు కారణమయ్యానంటూ తనపై కేసులు పెడుతున్నారని... వాస్తవానికి విద్యార్థి సంఘాల నాయకులతో కలిసి ఆందోళనలకు కుట్ర పన్నింది యూనస్ అని చెప్పారు. ఇప్పుడు బంగ్లాదేశ్ లో ఉపాధ్యాయులు, పోలీసులు ఇలా అందరిపై దాడులు జరుగుతున్నాయని అన్నారు. మైనార్టీలను లక్ష్యంగా చేసుకుని ఆలయాలపై దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. అల్లర్ల వెనకున్న మాస్టర్ మైండ్ యూనసేనని చెప్పారు. తన తండ్రి మాదిరే తనను కూడా హత్య చేసేందుకు ఎన్నో కుట్రలు జరిగాయని హసీనా తెలిపారు. వాటిని ఎదుర్కోవడానికి తనకు అరగంట సమయం కూడా పట్టదని... తన భద్రతా సిబ్బంది కాల్పులు జరిపి ఉంటే ఎంతో మంది ప్రాణాలు కోల్పోయేవారని చెప్పారు. అధికారం కోసం తాను అక్కడే ఉంటే మారణహోమం జరిగేదని అన్నారు. ప్రజలను విచక్షణారహితంగా చంపేస్తుండటంతోనే తాను దేశం విడిచి వెళ్లాలనే నిర్ణయం తీసుకున్నానని చెప్పారు. ఆందోళనకారులపై కాల్పులు జరపవద్దని తన భద్రతా సిబ్బందికి చెప్పానని తెలిపారు. షేక్ హసీనాకు చెందిన అవామీ లీగ్ పార్టీ కార్యక్రమం న్యూయార్క్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి ఆమె వర్చువల్ గా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పై వ్యాఖ్యలు చేశారు.

## బందీలను విడిచిపెట్టండి..
## లేదంటే నరకం చూస్తారు.. హమాస్‌కు ట్రంప్ హెచ్చరిక

న్యూఢిల్లీ : అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టబోతున్న డొనాల్డ్ ట్రంప్ గాజా ఉగ్రవాదులకు తీవ్ర హెచ్చరికలు జారీచేశారు. తాను అధ్యక్ష బాధ్యతలు స్వీకరించే నాటికి బందీలను విడిపెట్టాలని, లేదంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఇజ్రాయెల్-హమాస్ మధ్య 14 నెలల క్రితం ప్రారంభమైన యుద్ధం నేటికీ కొనసాగుతోంది. హమాస్ చెరలో ఉన్న బందీలను విడిపించే ఒప్పందాన్ని చేయడంలో బైడెన్ ప్రభుత్వం విఫలమైంది. ఈ నేపథ్యంలో ట్రంప్ తాజాగా ఈ హెచ్చరికలు చేశారు. "నేను అధ్యక్ష బాధ్యతలు స్వీకరించే జనవరి 20కి ముందు బందీలను విడుదల చేయకుంటే మధ్య ప్రాచ్యంలో ఈ దురాగతాలకు పాల్పడిన బాధ్యులు నరకయాతన అనుభవించాల్సి ఉంటుంది" అని ట్రంప్ తన సోషల్ మీడియా 'ట్రూత్' ద్వారా హమాస్‌ను పరోక్షంగా హెచ్చరించారు. బందీలను విడుదల చేయకుంటే చరిత్రలో ఇప్పటి వరకు చూడని పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని, కాబట్టి వెంటనే వారిని విడుదల చేయాలని సూచించారు. అక్టోబర్ 7, 2023న ఇజ్రాయెల్‌పై మెరుపుదాడికి దిగిన హమాస్ చెలరేగిపోయింది. ఇజ్రాయెల్ భూభాగంపై హమాస్ మిలిటెంట్లు జరిపిన దాడిలో 1,208 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ సందర్భంగా 251 మందిని బందీలుగా పట్టుకున్నారు. వీరిలో చాలామంది ఇప్పటికే చనిపోయారు. 35 మంది సైనికులు సహా 97 మంది ఇంకా గాజాలోనే బందీలుగా ఉన్నారు. హమాస్ దాడికి ప్రతీకారంగా ఇజ్రాయెల్ జరుపుతున్న పోరులో గాజాలో ఇప్పటివరకు 44,429 మంది మరణించినట్టు ఐక్యరాజ్య సమితి పేర్కొంది.

## 'ప్రగతి'తో పరుగులు పెడుతోన్న అభివృద్ధి..
## ప్రధాని మోడీ పనితీరుపై ఆక్స్‌ఫర్డ్ ప్రశంసలు

మొదటి పేజి తరువాయి

ఈ ప్రాజెక్టుల వ్యయం మొత్తం రూ.76,500 కోట్లకు పైగానే. ఈ ప్రాజెక్టులు 11 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు సంబంధించినవి. ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, జార?ండ్, మహారాష్ట్ర, రాజస్థాన్, గుజరాత్, ఒడిశా, గోవా, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్, ఢిల్లీలో ఈ ప్రాజెక్టులు ఉన్నాయి. 340 ప్రాజెక్టులలో చాలా వరకు మూడు నుండి 20 సంవత్సరాల వరకు గడువు ముగిసినట్లు కేస్ స్టడీ పేర్కొంది. ప్రగతి ప్లాట్ ఫామ్ లో ప్రాజెక్ట్ పర్యవేక్షణ కోసం డిజిటల్ డ్యాష్‌బోర్డ్ ఉంది. ఇది దశాబ్దాల నుండి నెలల వరకు ఆలస్యాన్ని తగ్గించడంలో సహాయపడింది. 2015లో ప్రారంభించబడిన ప్రగతి ప్లాట్‌ఫారమ్ ప్రజల ఫిర్యాదులను పరిష్కరిస్తుంది, అలాగే ముఖ్యమైన కేంద్ర కార్యక్రమాలను అలాగే రాష్ట్రాలు ఫ్లాగ్ చేసిన ప్రాజెక్టులను పర్యవేక్షిస్తుంది. వాటిని సమీక్షిస్తుంది. అలాగే కేస్ స్టడీ కొన్ని ప్రాజెక్టులను హైలైట్ చేస్తుంది. జమ్మూ కాశ్మీర్‌లోని చీనాబ్ వంతెన, ఇప్పుడు ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైలు వంతెన, అస్సాంలోని బ్రహ్మపుత్రపై బోగీబీల్ వంతెన, 2018లో పూర్తయింది. జల్ జీవన్ మిషన్, భారతదేశంలోని ప్రతి గ్రామీణ గృహానికి ఇండోర్ ట్యాప్ వాటర్ కనెక్షన్లను అందించే కార్యక్రమం. కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ, రాష్ట్ర స్థాయి అమలు చేసే ఏజెన్సీల మధ్య మెరుగైన సమన్వయాన్ని సులభతరం చేయడం ద్వారా ప్రగతి సమీక్షలు ఈ చొరవపై పురోగతిని వేగవంతం చేయడంలో సహాయపడ్డాయి. "ఉదాహరణకు 2021లో జరిగిన ఒక సమీక్ష, ఆరు నెలల వ్యవధిలో నీటి కొరత ఉన్న ప్రాంతాల్లో కొత్త కుళాయి కనెక్షన్ల రేటులో 20 శాతం పెరుగుదలకు దారితీసింది' అని అధ్యయనం తెలిపింది. '2019లో, మొత్తం భారతీయ కుటుంబాలలో కేవలం 17 శాతం మాత్రమే నీటి సరఫరాను కలిగి ఉన్నాయిబీ నవంబర్ 2024 నాటికి, 79 శాతం మంది ఉన్నారు' అని ఈ అధ్యయనాల్లో తేలింది.

## సీఎంగా ఫడ్నవీస్, డిప్యూటీ సీఎంగా ఏక్‌నాథ్ షిండే...

# ఎల్లుండి మహారాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు

న్యూఢిల్లీ : దేవేంద్ర ఫడ్నవీస్ ముఖ్యమంత్రిగా, ఏక్‌నాథ్ షిండే ఉపముఖ్యమంత్రిగా మహాయుతి కూటమి ఎల్లుండి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుంది. ఈ మేరకు జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. సీఎం పదవి, మంత్రివర్గం ఏర్పాటుపై మహాయుతి కూటమిలో పది రోజులుగా చర్చలు సాగుతున్నాయి. ఫలితాలు వచ్చి పది రోజులు దాటింది. అయితే వివిధ కారణాలతో కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేకపోయింది. మహాయుతి కూటమిలో చర్చలు కొలిక్కి వచ్చాయని, బీజేపీ సీనియర్ నేత ఫడ్నవీస్ ఎల్లుండి సీఎంగా ప్రమాణ స్వీకారం చేయనున్నారని ఇంగ్లీష్ మీడియాలో వార్తలు వచ్చాయి. ఏక్‌నాథ్ షిండే ఉపముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించనున్నారని విశ్వసనీయ వర్గాలు పేర్కొంటున్నట్టు కథనాలు వచ్చాయి. డిసెంబర్ 5న మహారాష్ట్ర కొత్త సీఎం ప్రమాణస్వీకారం చేస్తారని, ఇద్దరు ఉపముఖ్యమంత్రులు ఉంటారని ఆంగ్ల మీడియా కథనాల సారాంశం. ఏక్‌నాథ్ షిండేతో పాటు అజిత్ పవార్ ఉపముఖ్యమంత్రులుగా ప్రమాణ స్వీకారం చేస్తారని తెలుస్తోంది. బుధవారం నాడు బీజేపీ శాసనసభాపక్షం సమావేశమై కొత్త సీఎంను ఎన్నుకోనున్నారు. ఇదిలా ఉండగా, ఏక్‌నాథ్ షిండే కొన్నిరోజులుగా జ్వరం, గొంతునొప్పితో బాధపడుతున్నారు. ఆరోగ్యం మెరుగుపడకపోవడంతో మంగళవారం నాడు ఆయనను ఆసుపత్రికి తీసుకెళ్లారు. షిండే థానేలోని ఓ ఆసుపత్రిలో చెకప్ చేయించుకున్నారు.ద

## దేశంలో క్రిస్మస్ పండుగను అధికారికంగా జరిపిన ఒకే ఒక సీఎం కేసీఆర్

మొదటి పేజి తరువాయి

ఏసుప్రభు క్షమాగుణం అందరికీ ఆదర్శమని కొనియాడారు. తనను శిలువ వేసిన వారిని, తనను పట్టించిన వారిని కూడా క్షమించమని ప్రార్థించిన గొప్ప మహనీయుడు అని అన్నారు. ప్రపంచంలో అత్యంత ఎక్కువమంది జరుపుకునే పండుగ క్రిస్మస్ అని అన్నారు. ఈ రోజు గాడ్స్ విజన్ సంస్థ ఆధ్వర్యంలో ఈ పండుగ సంబరాలు జరుపుకోవడం, అందులో నేను పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. మన దేశంలో క్రిస్మస్ పండుగను అధికారికంగా జరిపిన ఒకే ఒక ముఖ్యమంత్రి కేసీఆర్ అని హరీశ్‌రావు అన్నారు. హిందువులైనా, క్రైస్తవులైనా, ముస్లింలైనా అందర్నీ సమానంగా చూసిన గొప్ప వ్యక్తి కేసీఆర్ అని కొనియాడారు. దేశంలో ఇతర రాష్ట్రాల్లో క్రైస్తవ ముఖ్యమంత్రులు ఉన్నాగాని క్రిస్మస్ పండుగను అధికారికంగా జరపలేకపోయారని అన్నారు. బతుకమ్మ పండుగకు కొత్త చీరలు ఇచ్చినట్లు, ముస్లింలకు కూడా కొత్త బట్టలు పంపిణీ చేశారని.. అలాగే క్రైస్తవులకు కూడా క్రిస్మస్ పండుగకు బట్టలు పంపిణీ చేసిన నాయకుడు కేసీఆర్ అని చెప్పారు. గతంలో క్రైస్తవుల సమస్యలను కేసీఆర్ పరిష్కరించారని గుర్తుచేశారు. క్రైస్తవులకు సమాధుల కోసం స్థలాల కేటాయింపు విషయంలో రాష్ట్రంలో ఎక్కడ సమస్య ఉన్నా సరే మీరు తనను సంప్రదించవచ్చని హరీశ్‌రావు తెలిపారు. తన వంతు సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. గతంలో సిద్దిపేటలో క్రైస్తవ భవనం నిర్మించడమే కాదు, హిందువులకు స్మశానవాటికలు, పార్థివ వాహనాలు ఇచ్చినట్టే క్రైస్తవులకు కూడా చివరి మజిలీ వాహనాన్ని అందించడం జరిగిందని తెలిపారు. కులాల మధ్య , మతాల మధ్య గొడవలతో మనుషులు సాటి మనుషులనే చంపుకునే పరిస్థితి ఏర్పడిందని.. అందరూ ద్వేషాలు మరిచిపోయి ఏసుప్రభు స్ఫూర్తితో క్షమాగుణంతో ఉండాలని సూచించారు. అందరూ సహనంతో ఉండాలని.. ప్రేమను పంచుకోవాలన్నారు. టీవీలు, పేపర్లు చూస్తే.. ఒకరిపై ఒకరు హత్యాప్రయత్నాలు, ఒక మతంపై ఇంకో మతం పెత్తనం, ఇక దేశం ఇంకో దేశాన్ని ఆక్రమించాలని ప్రయత్నం%ొ% ఇవే వార్తలు కనిపిస్తున్నాయని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. శాంతి లేకపోతే ప్రపంచం అస్తవ్యస్తమయ్యే అవకాశం ఉందని అన్నారు. కొన్ని శక్తులు మతాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తుంటాయని తెలిపారు. మతం కంటే మానవత్వం గొప్పదని.. ఉన్నతమైన విలువలతో కూడిన సమాజాన్ని నిర్మించడమే అందరి బాధ్యత అని స్పష్టం చేశారు. ఏసుప్రభు మాటలు, సూక్తులు వినడమే కాదు వాటిని ఆచరించి మంచి సమాజాన్ని పెంపొందించాలని కోరారు. క్రైస్తవుల అభివృద్ధి కోసం బీఆర్ఎస్ పార్టీపక్షంగా నా వ్యక్తిగతంగా కూడా కృషి చేస్తానని తెలిపారు.

# కర్రు కాల్చి వాత పెట్టండి

మొదటి పేజి తరువాయి

ఎన్‌టిఆర్ మార్గ్‌లో ని హెచ్ఎండిఎ గ్రౌండ్స్‌లో ఆరోగ్య ఉత్సవాలను సోమవారం సిఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా 213 నూతన అంబులెన్సులను వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహతో కలిసి సిఎం ప్రారంభించారు. ఇందులో 108 కోసం 136, 102 కోసం 77 అంబులెన్స్‌లు ఉన్నాయి. అనంతరం ఇటీవల 442 మంది సివిల్ అసిస్టెంట్ సర్జన్లు, 24 మంది ఫుడ్ ఇన్‌స్పెక్టర్లకు నియామకం కాగా, వారిలో కొంతమందికి డిప్యుటీ సీఎం భట్టి విక్రమార్క, వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహతో కలిసి సిఎం రేవంత్‌రెడ్డి నియామక పత్రాలు అందజేశారు. అలాగే 16 నర్సింగ్ కాలేజ్‌లను, 28 పారా మెడికల్ కాలేజ్‌లు , ట్రాన్స్‌జెండర్ల కోసం 32 మైత్రీ క్లినిక్‌లను సిఎం వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ పొన్నం ప్రభాకర్, స్థానిక ఎంఎల్ఎ దానం నాగేందర్, వైద్యారోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ, యువత బలిదానాలతో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నామని అన్నారు. లక్షలాదిమంది ఉద్యమబాట పట్టి తెలంగాణను సాధించుకున్నారని, కానీ గత పదేళ్లలో యువత ఆకాంక్షలు నెరవేరలేదని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే వేలాదిగా ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు చేశామని తెలిపారు. వైద్యాఆరోగ్య శాఖలో 7,750 మందిని నియమించామని, మరో 6,496 ఖాళీల భర్తీ ప్రక్రియ కొనసాగుతోందని చెప్పారు. వైద్యారోగ్యశాఖ బలోపేతమైతేనే ఆరోగ్య తెలంగాణ సాధ్యమవుందని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 8 మెడికల్ కాలేజ్‌లకు జీఓలు ఇచ్చినా.. కనీస మౌలిక సదుపాయాల కల్పనలో చిత్తశుద్ధి చూపించలేదని ధ్వజమెత్తారు. కానీ ప్రస్తుత వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ పట్టుదలతో కేంద్రంతో సంప్రదింపులు జరిపి, అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎనిమిది మెడికల్ కాలేజీలను అందుబాటులోకి తీసుకువచ్చారని చెప్పారు. దేశంలోనే అత్యధిక డాక్టర్లను అందించే రాష్ట్రంగా తెలంగాణ ఉందని అన్నారు. దామోదర రాజనరసింహ వృత్తి రీత్యా ఇంజనీర్ అయినా, వైద్యుడిగా పనిచేస్తూ వైద్యారోగ్య శాఖను ప్రక్షాళన చేస్తున్నారని కొనియాడారు.

50 వేలకు పైగా ఉద్యోగ నియామకాలు చేపట్టాం..

ఉద్యోగాల కల్పనలో బిఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని సిఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. యువత బలిదానాలతో రాష్ట్రాన్ని సాధించుకున్నామని, లక్షలాదిమంది ఉద్యమబాట పట్టి తెలంగాణను సాధించుకున్నారని వ్యాఖ్యానించారు. రాష్ట్రం వస్తే ఉద్యోగాలు వస్తాయని అనుకున్నారని, కానీ పదేళ్లపాటు నియామకాలు చేపట్టలేదని మండపడ్డారు. తాము అధికారంలోకి వచ్చిన ఏడాది వ్యవధిలోనే.. 50 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు చేపట్టామని చెప్పారు. దేశ చరిత్రలోనే ఎక్కడా లేనివిధంగా నియామకాలు చేపట్టామని వెల్లడించారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేశామని, పారదర్శకంగా పరీక్షలు నిర్వహించి నియామకాలు చేపట్టామని అన్నారు. డిఎస్‌సి ద్వారా 55 రోజుల్లో 11 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. గ్రూప్-1 పరీక్షపై కొందరు అనవసర రాద్ధాంతం చేశారని, పరీక్షలు ఎందుకు వాయిదా వేయలేదంటూ తనను తిట్టారని గుర్తు చేశారు. పరీక్షలు వాయిదా పడితే నిరుద్యోగుల సమయం వృథా అవుతుందని, దాంతో కొందరు నిరాశ నిస్పృతకు లోనయి ఆత్మహత్యలకు దారితీస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. పరీక్షలు వాయిదా వేస్తూ పోతే.. యువత విలువైన యుక్త వయసు వృథా అవుతుందని చెప్పారు. యువత తమ భవిష్యత్తును 21 నుంచి 35 ఏళ్ల లోపు చేసే పనులే నిర్ణయిస్తాయని అందుకే ఉద్యోగార్థుల సమయం వృథా చేయద్దని భావించి ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించిన షెడ్యూల్ ప్రకారం పరీక్షలు నిర్వహించి ఉద్యోగాలు ఇచ్చామని, ఇదీ తమ చిత్తశుద్ధి అని వ్యాఖ్యానించారు. తమ మంత్రివర్గంలో ఎవరి కుటుంబ సభ్యుల పిల్లలు ప్రభుత్వ ఉద్యోగాలు పొందలేదని, తెలంగాణ సమాజమే తమ కుటుంబం అనుకొని తాము ఉద్యోగాలు భర్తీ చేశారని వ్యాఖ్యానించారు. పరీక్షలు వద్దంటూ ఓ పార్టీ కృత్రిమ ఉద్యమాన్ని నడిపించిందని సిఎం మండిపడ్డారు. గత పదేళ్ల పాటు నిరుద్యోగులకు గ్రూప్ -1 పరీక్షలు జరగలేదని పేర్కొన్నారు. 2011 తర్వాత 2024లో విజయవంతంగా గ్రూప్ 1 పరీక్షలు జరిగాయని చెప్పారు. గత ప్రభుత్వంలో గ్రూప్ 1 పరీక్షలు జరిగితే ప్రశ్నాపత్రాలు జిరాక్స్ సెంటర్లలో అమ్ముకున్నారని సిఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. త్వరలోనే గ్రూప్-1 ఉద్యోగాల నియామకపత్రాలు అందజేస్తామని అన్నారు. 563 మంది గ్రూప్- 1 అధికారులను తెలంగాణ నిర్మాణంలో భాగస్వాములను చేయబోతున్నామని వెల్లడించారు. చిన్న ఆరోపణ లేకుండా టిజిపిఎస్‌సి పని చేస్తోందని తెలిపారు.

టిజిపిఎస్‌సిని గతంలో రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చారు

కాంగ్రెస్ ప్రభుత్వం నోటిఫికేషన్ ఇస్తే.. పరీక్షలు షెడ్యూల్ ప్రకారం జరుగుతాయని యువత నమ్ముతోందని వ్యాఖ్యానించారు. గతంలో ఆర్ఎంపీ డాక్టర్‌ను, తహసీల్దార్‌ను టిజిపిఎస్‌సి సభ్యులుగా నియమించారని విమర్శించారు. టిజిపిఎస్‌సిని రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చారని మండిపడ్డారు. తాము రాగానే ఉన్నత విద్యావంతులు, నిపుణులతో టిజిపిఎస్‌సిని సమూలంగా ప్రక్షాళన చేశామని అన్నారు. చిన్న ఉద్యోగి పెద్ద పెద్ద ఉద్యోగులను నియమించలేరుగా..? అని ప్రశ్నించారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఉద్యోగాల గురించి పూర్తి అవగాహన ఉన్న అధికారులే సక్రమంగా పరీక్షలు నిర్వహిస్తారని భావించి రాజకీయ ప్రమేయం లేకుండా ఉన్నత చదువులు చదువుకున్న వారికి, ఉన్నత ఉద్యోగాలు చేసిన వారిని కమిషన్ సభ్యులుగా నియమించామని తెలిపారు. డిజిపిగా పనిచేసిన మహేందర్‌రెడ్డి సమర్థవంతంగా పరీక్షలు నిర్వహించారని, ఆయన పదవీ కాలం ముగుస్తుండటంతో పేద కుటుంబంలో జన్మించి కష్టపడి చదివి ఐఎఎస్ అధికారి అయిన బుర్రా వెంకటేశంను టిజిపిఎస్‌సి చైర్మన్‌గా నియమించామని తెలిపారు. తాము పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను రాజకీయ పునరావాసంగా మార్చదల్చుకోదని స్పష్టం చేశారు. టిజిపిఎస్‌సి చైర్మన్‌గా గతంలో డిజిపి స్థాయి అధికారి ఉంటే.. ఇప్పుడు సీనియర్ ఐఎఎస్ అధికారి ఉన్నారని తెలిపారు.

యూనివర్సిటీల్లో ఖాళీల భర్తీ చేస్తాం

రాష్ట్రంలోని యూనివర్సిటీలకు వైస్ ఛాన్స్‌లర్లను సకాలంలో నియమించలేదని, కానీ తాము సమర్థులైన వారిని విసిలుగా నియమించామని ముఖ్యమంత్రి తెలిపారు. యూనివర్సిటీల్లో టీచింగ్, నాన్ టీచింగ్ ఖాళీలను భర్తీ చేయాలని ఆదేశించామని దేశించామచెప్పారు. అగమ్యగోచరంగా మారిన విద్య, వైద్య శాఖలను గాడిలో పెడుతున్నామన్నారు. తమ ప్రభుత్వం తొలి ప్రాధాన్యత విద్య, వైద్యం అని, తాము అధికారంలోకి వచ్చాక ఈ రెండు శాఖలపై ప్రత్యేక దృష్టి సారించామని అన్నారు. గత ప్రభుత్వం జిల్లాకో మెడికల్ కళాశాల, నియోజకవర్గానికో 100 పడకల ఆస్పత్రి ఇస్తామన్నారని, కానీ ఇవ్వలేదని చెప్పారు

## 'సూపర్ 6కు' ఐవీఆర్ఎస్..
## బాబు ప్లాన్ వెనుక రీజనేంటి ..!

మొదటి పేజి తరువాయి

రెండు మాసాలకే ఇస్తు న్నారు. ఇక, నాలుగో నెల నుంచి దీపం-2 కింద .. గ్యాస్ రాయితీలు ఇస్తున్నారు. అయినా.. ప్రజల్లో సంతృ ప్తి కనిపించడం లేదు. నాయకులు, మంత్రులు ప్రజా క్షేత్రంలోకి వెళ్లినప్పుడు.. జగన్ ఉన్నప్పుడు.. తమ చేతిలో సొమ్ములు ఉండేవని.. ఇప్పుడు డబ్బులకు ఇబ్బందులు పడుతున్నామని వారు నేరుగా చెప్పేస్తున్నారు. ఈ వ్యవహారం చంద్రబాబుకు కూడా తెలిసింది. ఇటీవల అనంతపురంలో బాబు పర్యటించి.. పెన్షన్లను పంపిణీ చేసినప్పుడు.. నిర్వహించిన సభలో పలువురు మహిళలు ఆయనను కలిసి ఆడబిడ్డ నిధి, ఆర్టీసీ బస్సు, అమ్మ ఒడి(మాతృవందనం) గురించి ఆరా తీశారు. దీనికి చంద్రబాబు తనదైన శైలిలో సమాధానం చెప్పారు. అప్పటికి ఆ సమస్య తీరినా.. తిరిగి సచివాలయానికి చేరుకున్నాక.. వాటిపై చంద్రబాబు రాష్ట్ర వ్యాప్తంగా ఫీడ్ బ్యాక్ తెప్పించుకున్నారు. దీనిలో నిజంగానే ప్రజల్లో డిమాండ్ ఉందని.. పథకాల కోసం వేచి చూస్తున్నారని తెలిసింది. ఈ నేపథ్యంలో తాజాగా సూపర్ 6పై ఐవీఆర్ ఎస్ సర్వే చేయాలని చంద్రబాబు నిర్ణయించారు. దీనిలో పథకాలపై ప్రజలేమనుకుంటున్నారనే విషయం కాదు.. అసలు పథకాలు ఇప్పటికిప్పుడు అమలు చేయాలా? వద్దా? అనే విషయంపై చంద్రబాబు దృష్టి పెట్టారు. ఈ విషయంపై ప్రజల నుంచి సమాచారం సేకరిస్తారు. ఈ నెల 10 నుంచి ఐవీఆర్ ఎస్ కాల్స్ ద్వారా ప్రజల నుంచి సమాచారం తీసుకుని.. ఆ తర్వాత అమలు చేయాలన్నది బాబు ప్లాన్. అంటే.. మెజారిటీ ప్రజలు ఇప్పుడు తమకు అవసరం లేదు. ముందు రాష్ట్రం బాగుపడాలని కోరితే.. ఆ ప్రకారం.. పథకాలను వచ్చే ఏడాది నుంచి అమలు చేసే దిశగా సర్కారు ఆలోచన చేయనుంది. మరి ప్రజల ఫీడ్ బ్యాక్ ఎలా ఉంటుందో చూడాలి.

## పవన్ 'సీజ్ ది షిప్' తర్వాత రగులుతున్న
## రాజకీయం.. రచ్చ మామూలుగా లేదుగా..

మొదటి పేజి తరువాయి

పెద్దసైజు మాఫియా ఉందని ఆరోపిస్తోంది. ఇదొక జాతీయస్థాయి కుంభకోణమంటున్నారు షర్మిల. అవినీతి అధికారుల ప్రమేయం ఉందని, ఎవరికి దక్కాల్సిన వాటా వాళ్లకు చేరుతుండటంతో నిఘా వ్యవస్థ నిర్వీర్యమైపోయిందన్నారు. మొత్తం వ్యవహారంపై అవసరమైతే సీబీఐతో దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారామె. రేషన్ బియ్యాన్ని అక్రమంగా విదేశాలకు తరలిస్తున్న మాట నిజం.. దాన్ని అరికట్టడంలో అధికారులు విఫలమైన మాట కూడా నిజం అంటోంది టీడీపీ. అందుకే పవన్‌కల్యాణ్ రంగంలోకి దిగి.. ప్రక్షాళనకు ప్రయత్నిస్తున్నారంటూ చెప్తోంది..

**సీఎం, డిప్యూటీ సీఎం భేటీలో బియ్యం ప్రస్తావన!**

రైస్ రాజకీయం ఇలా రచ్చ లేపుతుండగా%ొ% సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ భేటీ కావడం చర్చనీయాంశంగా మారింది. దాదాపు రెండు గంటల పాటు వీరి మధ్య మంతనాలు జరిగాయి. పాలనాపరమైన అనేక అంశాలతో పాటు రాజకీయ అంశాలపై కూడా సుదీర్ఘ చర్చ సాగినట్టు తెలుస్తోంది. కాకినాడ పోర్ట్ ఎపిసోడ్, బియ్యం అక్రమ రవాణా కూడా ప్రస్తావనకొచ్చిందని, కాకినాడ పోర్ట్ స్మగ్లింగ్‌కు అడ్డాగా మారిందని, బియ్యం అక్రమ రవాణాపై పూర్తి స్థాయి విచారణ జరపాలని పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రిని కోరినట్టు సమాచారం. ఇటు పోర్టుల నుంచి చౌక బియ్యం అక్రమ తరలింపును అరికట్టడంపై ఏపీ సచివాలయంలో మంత్రులు నాదెండ్ల మనోహర్, అచ్చెన్నాయుడు కూడా సమీక్షించారు. మరి చూడాలి ఈ ఇష్యూ ఇంకెంత దూరం వెళ్తుందో%ొ!

# జనాభా సంక్షోభం!

మొదటి పేజి తరువాయి

యువ జనాభా ఎక్కువగా ఉండటమే భారత్ బలం. అయితే, ఈ బలం భవిష్యత్తులో ఉండకపోవచ్చు. ఇప్పటి 'యువ భారతం' మూడు దశాబ్దాల తరువాత 'వృద్ధ భారతం'గా మారబోతున్నది. జనాభా రేటు తగ్గిపోయి, వృద్ధుల జనాభా పెరగడం వల్ల ఇప్పుడు జపాన్, దక్షిణ కొరియా వంటి దేశాలు సంక్షోభంలో కూరుకుపోతున్నాయి. ఆ దేశాల అభివృద్ధికి ఇది అడ్డంకిగా మారుతున్నది. ఇదే పరిస్థితి 30 ఏండ్ల తర్వాత మన దేశానికీ ఎదురుకాబోతున్నది. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలలో ఈ పరిస్థితి ఎక్కువగా ఉండనుంది.

భారీగా పడిపోయిన సంతానోత్పత్తి రేటు

ఒక మహిళ 15 ఏండ్ల నుంచి 49 ఏండ్ల మధ్య వయసులో జన్మనిచ్చే పిల్లల సంఖ్య సగటును సంతానోత్పత్తి రేటుగా లెక్కిస్తారు. 1950లో దేశంలో సంతానోత్పత్తి రేటు 6.18గా ఉండేది. అధిక జనాభా కారణంగా ఆహార కొరత వంటి సమస్యలు తలెత్తడంతో 1951 నుంచి కుటుంబ నియంత్రణ కార్యక్రమాన్ని అమలు చేశారు. ఇద్దరిని మించి కనవద్దని అవగాహన కల్పించారు. దీంతో క్రమంగా సంతానోత్పత్తి రేటు తగ్గుతూ వచ్చింది. ఈ తగ్గుదల మరీ ఎక్కువ కావడమే ఇప్పుడు సమస్యగా మారింది. జనాభా తగ్గొద్దంటే సంతానోత్పత్తి 2.1గా ఉండాలి. మన దేశంలో సంతానోత్పత్తి రేటు వేగంగా ఈ రీప్లేస్‌మెంట్ స్థాయికి దిగువకు పడిపోతున్నది. దేశంలోని 36 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో 31లో సంతాన రేటు 2.1కు, అంతకు దిగువకు పడిపోయింది. బీహార్, యూపీ, జార?ండ్, మేఘాలయ, మణిపూర్ మాత్రమే ఎగువన ఉన్నాయి. 2019-21కి దేశంలో సంతానోత్పత్తి రేటు 2.0తో రీప్లేస్‌మెంట్ స్థాయికి దిగువకు తగ్గినట్టు కేంద్రం వెల్లడించింది.

తేరుకోకపోతే సంక్షోభమే

భారత్‌లో సంతానోత్పత్తి ఇలాగే కొనసాగితే 2050 నాటికి 1.29కు పడిపోతుందని ఇటీవల లాన్సెట్ జరిపిన ఒక అధ్యయనంలో తేలింది. అంటే, మరో మూడు దశాబ్దాల్లో దేశంలో వృద్ధుల జనాభా భారీగా పెరగడంతో పాటు మొత్తం జనాభా సంఖ్య తగ్గిపోనున్నది. ఇదే జరిగితే దేశానికి బలంగా ఉన్న శ్రామిక శక్తి తగ్గిపోయి ఆర్థిక వృద్ధి కుంటుపడుతుంది. వృద్ధుల జనాభా పెరగడం వైద్య సేవలు, పింఛన్ల వ్యవస్థపై భారం పెంచుతుంది. కాగా, జీవన వ్యయం పెరిగిపోవడం వల్ల ఒకరిని మించి పిల్లలను కనేందుకు యువ దంపతులు వెనకాడటం సంతానోత్పత్తి రేటు తగ్గడానికి ప్రధాన కారణం. వివాహాలు ఆలస్యంగా చేసుకుంటుండటం, మానసిక ఒత్తిడి, జీవనశైలి, వాతావరణ సంబంధ సమస్యల వల్ల వంధ్యత్వం పెరగడం కూడా కారణమే. భారత్‌లో ఇప్పటికీ యువ జనాభా ఎక్కువ కాబట్టి వెంటనే అప్రమత్తమైతే భవిష్యత్తులో తలెత్తే సంక్షోభాన్ని నివారించవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

## జగన్ కన్నా ముందే..
# ప్రజల్లోకి కూటమి.. !

మొదటి పేజి తరువాయి



వచ్చే నెల నుంచి జగన్ ప్రజల్లోకి వస్తున్నారు. సాధారణంగా ప్రతిపక్ష నాయకుడు ప్రజల్లోకి వస్తే.. ప్రభుత్వానికి సెగ పెరుగుతుంది. ప్రజలు మరిచిపోయి న అంశాలను కూడా ప్రతిపక్షాలు గుర్తు చేస్తాయి. గతంలో చంద్రబాబు కూడా.. ప్రతిపక్ష నాయకుడిగా ప్రజల మధ్యకు వచ్చాకే.. జగన్ సర్కారుకు ఇసుక వేడి తగిలింది. మద్యం పరిస్థితి తెలిసింది. ప్రజల్లో తీవ్ర వ్యతిరేకతను మూడో ఏడాది నుంచే పెంచడంతో చంద్రబాబు సక్సెస్ కావడానికి ప్రజల్లోకి రావడమే కారణం. ఇదే పని ఇప్పుడు జగన్ కేవలం ఆరుమాసాల్లోనే చేస్తున్నారు. జగన్ ప్రజల మధ్యకు వస్తే.. ఖచ్చితంగా సూపర్ సిక్స్‌పై ప్రజలను రెచ్చగొట్టడం ఖాయం. అదేసమయం లో పన్నులు, విద్యుత్ చార్జీల భారం వంటివాటిని కూడా.. ఆయన లేవనెత్తుతారు. ఇది ఒకరకంగా.. కూటమి ఎన్ని చేసినా.. ఒక్కసారి వ్యతిరేకత అంటూ మొదలైతే.. దానిని తగ్గించడం చంద్రబాబుకు కూడా కష్టమే. 2019 ఎన్నికలకు ముందు ఇదే జరిగింది. ఆయన వంగి వంగి దణ్ణాలు పెట్టినా.. ఎవరూ పట్టించుకోలేదు. అందుకే.. జగన్ కంటే ముందుగానే కూటమి ప్రజల్లోకి రావాలనేది చంద్రబాబు మాట. %ూశ్రీంశీ =ముఎ% - ప్రధాని అయ్యాక మోదీ చూసిన తొలి సినిమా! ప్రజల మధ్యకువెళ్లి.. ప్రభుత్వం ఏం చేస్తున్నదీ చెప్పడం ద్వారా.. జగన్ చేసే ప్రచారానికి ముందే.. తమ ప్రోగ్రెస్‌ను ప్రజలకు వివరించాలని చూస్తున్నారు. ఈ విషయంపై ఇప్పటికే.. నాయకులకు సమాచారం కూడా ఇచ్చారు. కానీ, ఇప్పటి వరకు.. తమ్ముళ్లు ఆదిశగా ప్లాన్ చేయలేదు. ఈ నెల 15-20 మధ్యలో ప్రజల మధ్యకు కూటమి నేతలు రావాలని చంద్రబాబు చెబుతున్నారు. కానీ, దీనికి పార్టీ నాయకులు సహా .. బీజేపీ నాయకులు కూడా పెద్దగా రియాక్ట్ కాకపోవడం గమనార్హం. దీంతో చంద్రబాబు ఏం చేస్తారో చూడాలి.

# అప్పులు దాటి.. అభివృద్ధి బాటలో

మొదటి పేజి తరువాయి

అప్పు లతో అతలా కుతలమై న రాష్ట్రాన్ని గాడిలో పెట్టే ందుకు ఆర్థికంగా క్ర మశిక్షణను పాటి స్తోంది. 2014 నుంచి 2023 వ రకు పదేండ్లలో అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం దా దాపు రూ.7లక్షల కోట్లు అప్పులు చేసింది. వాటికి చెల్లించాల్సిన వడ్డీలు, కిస్తీలన్నీ కొత్తగా చేపట్టే అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలకు అవరోధాలు గా మారాయి. వాటిని అధిగమించి ప్రజలకు ఇ చ్చిన గ్యారంటీలను అమలు చేసేందుకు ప్రజా ప్ర భుత్వం ప్రత్యేక చొరవ చూపుతోంది. బడ్జెట్ పరిమితులకు లోబడి మార్కెట్ రుణాలు తీసుకొని ప్ర ణాళిక ప్రణాళికేతర ఖర్చులకు స రిపడేలా సర్దుబాటు విధానం అ నుసరిస్తోంది. లక్ష కోట్ల బి ల్లులను క్రమపద్ధతి లో చెల్లించేలా% గత ప్రభుత్వం బకాయి పెట్టిన దాదాపు లక్ష కో ట్ల బిల్లులను క్ర మపద్ధతిలో చెల్లించే విధానాన్ని అనుసరిస్తోంది. 2023 డిసెంబర్ నుం చి 2024 నవంబర్ నెలాఖ రు వరకు రాష్ట్ర ప్రభుత్వం రూ.52,118 కోట్లు అప్పు లు తీసుకుంది. ఇదే వ్యవధి లో రూ. 64,516 కో ట్లు రీ పేమెంట్లు (అసలు, వడ్డీలు కలిపి కిస్తీలు తి రిగి చెల్లింపులు) చేసింది. వీటికి తోడుగా ప్రజా ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం అమలు చేసిన ప్రతిష్టాత్మక పథకాలకు రూ. 61,194 కోట్లు ఖర్చు చేసింది. ఒకవైపు అప్పులను తీరుస్తూనే గ్యారంటీల అమలుకు ప్రభుత్వం పెద్దపీట వేసింది. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ పథకానికి అవసరమైన నిధులను సమీకరించటంలో ఆర్థిక శాఖ కీలక పాత్రను నిర్వర్తించింది. ఏక కాలంలో రైతులకు రూ.20,617 కోట్ల రుణమాఫీ చేసి రికార్డు నెలకొల్పింది. రాష్ట్రంలోని 25.36 లక్షల రైతు కుటుంబాలను రుణ విముక్తులను చేసింది. దేశంలోనే ఎక్కడా లేని విధంగా ఒక్క ఏడాదిలోనే ప్రజా ప్రభుత్వం రైతుల సంక్షేమం, అభివృద్ధికి దాదాపు రూ.57 వేల కోట్లు ఖర్చు చేసింది. రుణమాఫీతో పాటు రైతు భరోసా, పంటల బీమా, రైతు బీమా, పంట నష్ట పరిహారానికి, వ్యవసాయానికి ఉచిత విద్యుత్, పంట ఉత్పత్తుల కొనుగోళ్లు, సన్న వడ్ల బోనస్‌కు భారీగా నిధులను ఖర్చు చేసింది. భారీ వర్షాల కారణంగా నష్టపోయిన పంటలకు నష్ట పరిహారంతో పాటు బాధితులకు సాయం అందించేందుకు రూ.260 కోట్లు కేటాయించింది.

54,520 ఉద్యోగాల రిక్రూట్‌మెంట్ పూర్తి

అప్పులను తీరుస్తూనే మొదటి ఏడాదిలోనే ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం గ్యారంటీ అమలుకు శ్రీకారం చుట్టింది. మహాలక్ష్మి, గృహజ్యోతి తోపాటు యువ వికాసాన్ని అమలు చేసింది. గతంలో నిర్లక్ష్యానికి గురైన నిరుద్యోగులకు ఉద్యోగాలపై భరోసాను కల్పించింది. తొలి ఏడాదిలోనే వార్షిక జాబ్ క్యాలండర్‌ను విడుదల చేసింది. 54,520 ప్రభుత్వ ఉద్యోగాల రిక్రూట్‌మెంట్‌ను పూర్తి చేసి ఎంపికైన అభ్యర్థులకు నియామక ప్రక్రియను పూర్తి చేసింది. వీటితో పాటు చేయూత, రాజీవ్ ఆరోగ్య శ్రీ, ఆర్‌టిసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, రూ.500లకు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల లోపు ఉచిత గృహ విద్యుత్, వ్యవసాయానికి ఉచిత విద్యుత్, బియ్యం సబ్సిడీ, స్కాలర్‌షిప్‌లు, డైట్ ఛార్జీల పెంపు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు రూ.61,194 కోట్లు ఖర్చు చేసింది. బిసి, మైనారిటీలకు, ఎస్సీ, ఎస్టీ సంక్షేమానికి నవంబర్ నాటికే దాదాపు రూ.9,888 కోట్లను ఖర్చు చేసింది.

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక
బుధవారం - 04 - డిసెంబర్ - 2024

# పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలి

### సీపీఐ నార్పల మండల కార్యదర్శి గంగాధర్...




నార్పల /డిసెంబర్ 03(జనం రిపోర్టర్): పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఐ మండల కార్యదర్శి గంగాధర్ కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెంచిన విద్యుత్ చార్జీలకు నిరసనగా మంగళవారం తహసిల్దార్ అరుణ కుమారి కి సీపీఐ నాయకులు వినతి పత్రం అందించేసారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి గంగాధర్ మాట్లాడుతూ పెంచిన విద్యుత్ చార్జీలను తక్షణమే ఉపసంహరించుకోవాలని, గృహ అవసరాలకు బిగించే స్మార్ట్ మీటర్ల ప్రక్రియను తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు. గృహ అవసరాలకు వాడే వినియోగ విద్యుత్ చార్జీల పెంపు ప్రజలపై 7192 కోట్లు రూపాయలు అదనపు భారం పడుతుందని తెలిపారు. గత ప్రభుత్వం తొమ్మిది సార్లు విద్యుత్తు చార్జీలు పెంచినపుడు, ప్రతిపక్షంలో ఉన్న ఈ కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలలో భాగంగా ప్రతి బహిరంగ సభల్లో బాదుడే బాదుడు అని చెప్పి మేము అధికారంలోకి వస్తే పెంచిన చార్జీలు తగ్గిస్తామని, భవిష్యత్తులో కరెంటు చార్జీలు పెంచబోమని చెప్పడం జరిగింది. కానీ ఇప్పుడు అకస్మాత్తుగా గత ప్రభుత్వం విధానాల వల్ల మేము కరెంటు చార్జీలు పెంచడం చాలా హేయమైన చర్య అని తెలిపారు. పెంచిన విద్యుత్ చార్జీల అమలు ఈ డిసెంబర్ నెల 2024 నుంచి నవంబర్ 2026 వరకు ఈ మొత్తాన్ని చెల్లించాలని, తద్వారా యూనిట్ కు 0.92 పైసలువరకు ప్రతి కుటుంబం పైన భారం పడుతుందని వాపోయారు. కావున ఇప్పటికైనా ప్రభుత్వ పాలకులు పునరాలోచించుకోవాలని, పేద ప్రజలు కరెంటు బిల్లులు కట్టలేక అష్ట కష్టాలు పడుతూ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, పెంచిన ఈ విద్యుత్ సర్దుబాటు చార్జీలని కూటమి ప్రభుత్వమే భరించాలని తెలుపుతూ ,గృహలకు స్మార్ట్ మీటర్ల ప్రక్రియను కూడా ఆపాలని లేకుంటే భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ అద్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి చాపల రామాంజి, సిపిఐ పార్టీ సీనియర్ నాయకుడు నాగరాజు సుధాకర, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి పెద్ద పెద్దయ్య, నారాయణప్ప, వెంకట్రాముడు, తిరుపతమ్మ, హసీనా, నారాయణమ్మ, సంజీవ రాయుడు ,అల్తాఫ్ పెద్దన్న పాల్గొన్నారు.

# నేడే పెద్దపల్లి జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన...

### సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ శ్రీ హర్ష, పోలీస్ అధికారులు....



రామగుండం /డిసెంబర్ 03(జనం రిపోర్టర్): తెలంగాణలో ప్రజా పాలన విజయోత్సవంలో భాగంగా బుధవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించే యువశక్తి సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరై,దాదాపు 9000 మందికి ఉద్యోగ నియామక పత్రాలను అందచేస్తారని రాష్ట్ర పరిశ్రమలు,ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో రేపు తలపెట్టిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి,సభా ఏర్పాట్లపై ఆదివారం సాయంత్రం సచివాల యంలో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, రోడ్లు, భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, హోమ్ శాఖ ముఖ్య కార్యదర్శి రవి గుప్త, ప్రభుత్వ ముఖ్య కార్యద ర్శులు శ్రీధర్, సందీప్ సుల్తానియా, క్రిస్టినా చోంగ్తు, ఫైర్ సర్వీసుల డిజి నాగిరెడ్డి, అడిషనల్ డిజి మహేష్ భగవత్, సిఎంఒ అధికారి వేముల శ్రీనివాసులతోపాటు...సమాచార శాఖ ప్రత్యేక కమీషనర్ హరీష్, విద్యా శాఖ డైరెక్టర్ వెంకట నర్సిం హా రెడ్డి, పెద్దపల్లి జిల్లా కలెక్టర్ శ్రీ హర్ష రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీనివాస్ తదితరులు ఈ సమావేశా నికి హాజరయ్యారు. ఈ సందర్బంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఒక సంవత్సరం పూర్తయిన సందర్బంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో యువతకై ప్రత్యేకంగా నిర్వహిస్తున్న ఈ సభలో ఇటీవల గ్రూప్ ర్ 4 లో ఎంపికైన 8143 మందికి, 442 సివిల్ అసిస్టెంట్ సర్జన్లు, సింగరేణిలో ఉద్యోగాలు పొందిన వారికి రాష్ట్ర ముఖ్యమంత్రి నియామక పత్రాలను అందచేస్తారని వివరించారు. ఈ సభలోనే స్కిల్ యూని వర్సిటీలో బాగస్వామ్యమ య్యే 7 ఏజెన్సీలతో ఒప్పంద పత్రాలను సంతకం చేయడం జరుగుతుందని, డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ప్రారంభోత్సవం, సి.ఎం కప్ ప్రారంభంలతో పాటు వందలాది కోట్ల రూపాయల విలువైన అనేక కార్యక్రమాలను ముఖ్య మంత్రి ప్రారంభిస్తారని వెల్లడించారు. వివిధ రంగాల్లో ఉన్న ఉద్యోగ అవకాశాలను తెలియచేసే దాదాపు 40 స్టాళ్లను ఈ సభా వేదిక వద్ద ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఇప్పటికే, వరంగల్, మహబూబ్ నగర్ లో మాదిరిగానే పెద్దపల్లి సభకు విస్తృత ఏర్పాట్లను చేయాలని అధికారులను మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు.

# విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తున్న ప్రభుత్వం

### మెస్ చార్జీలు పెంచిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు

### దాతల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయిస్తాం

### బీసీ పొలిటికల్ జేఏసీ మదనాపూర్ మండల అధ్యక్షుడు బి.మహేందర్ నాయుడు



అమరచింత మదనాపురం వనపర్తి జిల్లా డిసెంబర్ 3 జనం రిపోర్టర్: ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తుందని బిసి పొలిటికల్ జెఎసి మదనాపూర్ మండల అధ్యక్షుడు మహేందర్ నాయుడు అన్నారు.మంగళవారం మదనాపూర్ మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను సందర్శించి, ప్రత్యేక అధికారి రేణుక సమక్షంలో వంటగది, వసతి ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిసి పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్



రాచాల యుగంధర్ గౌడ్ గారి ఆదేశాల మేరకు నేడు పరిశీలనకు వచ్చామన్నారు.మెనూ ప్రకారం భోజనం పెడుతున్నట్లు విద్యార్థులు చెప్పడం సంతోషకరమన్నారు. ప్రభుత్వం విద్యార్థుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని ఈ మధ్యనే మెస్ మరియు కాస్మొటిక్ చార్జీలు 40% పెంచిందన్నారు. ఇక్కడ సిసి కెమెరాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని, బిసి పొలిటికల్ జెఎసి ఆధ్వర్యంలో దాతల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయిస్తామని తెలిపారు. ప్రహరి గోడ లేకపోవడంతో విద్యార్థులకు చాలా ఇబ్బందిగా ఉందని స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి ప్రహరీ గోడ నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. విద్యార్థులకు మంచి భోజనం, వసతి కల్పిస్తున్న సిబ్బందిని. అభినందించారు. ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ జేఏసీ నాయకులు వెంకటన్న గౌడు, అంజన్న యాదవ్,రాఘవేందర్ గౌడ్,శివశంకర్, తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన్స్ యూనివర్సిటీ అధ్యాపకుడికి డాక్టరేట్ ప్రధానం



పొన్నూరు డిసెంబర్ 3 జనం రిపోర్టర్: చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని ఈసీఈ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ మడకా కృష్ణ చెన్నకేశవరావు అనే అధ్యాపకుడికి ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగంలో తమ యూనివర్సిటీ పీహెచ్‌డీ పట్టా అందించిందని వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ " ఇన్వెస్టిగేషన్స్ ఆన్ కాంపాక్ట్ సీపీడబ్ల్యూ ఫెడ్ సర్కులర్లీ పోలరైజ్డ్ వైడ్ అండ్ డ్యూయల్ బ్యాండ్ యాంటీనాస్ ఫర్ 5జీ, వైర్‌లెస్ ల్యాన్ అండ్ శాటిలైట్ అప్లికేషన్స్" అనే అంశంపై ఆయన పరిశోధన చేశారని తెలియజేశారు. ఈయనకు విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని ఈసీఈ డిపార్ట్‌మెంట్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పచియానన్ ముత్తుస్వామి గైడ్‌గా వ్యవహరించారని పేర్కొన్నారు. ఈయన తన పరిశోధనలో భాగంగా 2 ఎస్‌సీఐ, 4 స్కోపస్ పేపర్లు పబ్లిష్ చేశారని వెల్లడించారు. పీహెచ్‌డీ పట్టా పొందిన మడకా కృష్ణ చెన్నకేశవరావును వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది అభినందించారు.

# భవిత సెంటర్ నందు ఘనంగా వికలాంగుల దినోత్సవం




(కనిగిరి డిసెంబర్ 3 జనంరిపోర్టర్ ): స్థానిక ప్రభుత్వ పాఠశాలలో గల భవిత సెంటర్ నందు మంగళవారం ప్రపంచ వికలాంగుల దినోత్సవంనూ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ ఎస్.కె అబ్దుల్ గఫార్ గారు,ఎంఈఓలు డీ.వీ.సుబ్బారావు , యువి నారాయణ రెడ్డిలు పాల్గొని ప్రశంగించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జి. సంజీవ్ , మెప్మా సిటీ మేనేజర్ కె. రఘు ఏ. టి.బి.సి. రీజనల్ సెక్రెటరీ గూడూరి. బంగారయ్య ,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ ఎం. రమేష్ బాబు స్పెషల్ ఎడ్యుకేటర్ శ్రీ శ్రీమతి తిరుపతమ్మ గమరియు స్కూల్లో నీ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు భావిత సెంటర్ ఉపాధ్యాయులు.కే గోపాలకృష్ణ సైమన్ , ఆయా హబీబా విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఏడాది పాలనలో అద్భుత విజయాలు సాధించాం...

### ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి తీరుతాం....

### అభివృద్ధి పనులకు సీఎంచే శంకుస్థాపన..

### పెద్దపల్లిలో సభను విజయవంతం చేయాలి...

### ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు...



రామగుండం /డిసెంబర్ 03(జనం రిపోర్టర్): యువశక్తి, యువవికాస విజయోత్సవ సభ సందర్భంగా పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని, పెద్దపెల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన పత్రిక మీడియా సమావేశంలో రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మాత్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు.

ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మీడియా సమావేశంలో మాట్లాడుతూ...

బుధవారం పెద్దపల్లిలో యువ వికాస విజయోత్సవ సభ నిర్వహిస్తున్నామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, వివిధ శాఖల మంత్రులు బహిరంగ సభలో పాల్గొననున్నారని మంత్రి తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా శంకుస్థాపనలు చేయనున్నట్లు పేర్కొన్నారు. పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణంపై సీఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన ప్రకటన చేస్తారని తెలిపారు. ప్రాజెక్టు సర్వే కోసం నిధులు కేటాయింపు చేస్తారని వివరించారు. పెద్దపల్లి ఆర్టీసీ బస్ డిపో ఏర్పాటు ప్రకటన కూడా చేయనున్నారని తెలిపారు. పెద్దపల్లి, సుల్తానాబాద్ బైపాస్ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన, జిల్లా కేంద్రంలో రూ. 5కోట్లతో స్వశక్తి మహిళా ప్రాంగణం భవన నిర్మాణానికి శంకుస్థాపనలు చేయనున్నట్లు తెలిపారు. రామగుండం నియోజకవర్గంలో రూ. 60 కోట్లతో ఆర్అండ్‌బీ రోడ్ల నిర్మాణ పనులకు, మంథనిలో ఆర్అండ్‌బీ పెండింగ్ రోడ్ల పూర్తికి శంకుస్థాపనలు చేస్తారన్నారు. రూ. 10 కోట్లతో అంతర్గాంలో, మంథని గంగపురిలో, పోతారం గ్రామంలో 33/11 కేవీ సబ్ స్టేషన్ల నిర్మాణ పనులకు సీఎం శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. అంతర్గాం మండలం బ్రాహ్మణపల్లిలో బండ్లవాగు లిఫ్ట్ ఇరిగేషన్ పనుల పూర్తికి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. జిల్లాలోని పెద్దపల్లి, సుల్తానాబాద్, మంథని, రామగుండం మున్సిపాలిటీల పరిధిలో రూ. 51 కోట్లతో వివిధ అభివృద్ధి పనులను సీఎం ప్రారంభించనున్నట్లు వివరించారు. ఓదెల మండలం రూపునారాయణపేట వద్ద మానేరు నదిపై హైలెవల్ వంతెన నిర్మాణానికి రూ. 80 కోట్లతో చేపట్టే పనులకు శంకుస్థాపన చేస్తారని, కాల్వశ్రీరాంపూర్ నుంచి మొట్లపల్లి రూ. 25కోట్లతో, పీడబ్ల్యు రోడ్ నుంచి ఎల్లంపల్లి వరకు రూ. 7 కోట్లతో రోడ్ల నిర్మాణాలకు సీఎం శంకుస్థాపన చేస్తారన్నారు. రూ. 6కోట్లతో గర్రెపల్లి నుంచి ఎలిగేడు వరకు రహదారి విస్తరణ, రూ. 5కోట్లతో హుస్సేన్ మియా వాగుపై హైలెవల్ వంతెన నిర్మాణానికి, రూ. 12 కోట్లతో సుగ్లాంపల్లి నుంచి ధూళికట్ట వరకు రహదారి విస్తరణ పనులకు సీఎం శంకుస్థాపన చెస్తారని మంత్రి తెలిపారు. రామగుండంలో రూ. 60 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు, మంథనిలో బ్రిడ్జి, రోడ్ల నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేస్తారని మంత్రి పేర్కొన్నారు. మంథని ప్రభుత్వ ఆస్పత్రిని వంద పడకల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేస్తూ పనులకు శంకుస్థాపన చేస్తారని, గుంజపడుగులో 30 పడకల ఆస్పత్రి నిర్మాణం, పెద్దపల్లి 50 పడకల ఆస్పత్రిని 150 పడకల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేసే పనులను సీఎం ప్రారంభిస్తారని మంత్రి తెలిపారు. పెద్దపల్లి రూరల్, మహిళా, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లతోపాటు ఎలిగేడులో పోలీస్ స్టేషన్ ఏర్పాటు పై ప్రకటన చేస్తారని తెలిపారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జిల్లా గ్రంథాలయ భవన నిర్మాణానికి అన్ని హంగులతో పనులు నిర్వహించేలా శంకుస్థాపన చేయడంతోపాటు ఆర్అండ్‌బీ, పంచాయతీ రాజ్ రోడ్ల నిర్మాణాలకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేస్తారన్నారు. రూ. 23వేల కోట్ల రూపాయలతో రాష్ట్ర వ్యాప్తంగా 2లక్షల వరకు రైతులకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. జిల్లాలో 60,619 రైతులకు రుణమాఫీ జరిగిందన్నారు. సీఎం సభలో 500 మందికి సింగరేణి ఉద్యోగాల నియామకాలు, గ్రూప్- 4, ఇతర ఉద్యోగాలు దాదాపు 8500 మందికి ముఖ్యమంత్రి చేతుల మీదుగా నియామక పత్రాలు



అందించనున్నట్లు మంత్రి తెలిపారు. సీఎం సభకు జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో రైతులు, యువత, మహిళలు, అన్ని వర్గాల ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని మంత్రి శ్రీధర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, కార్పోరెషన్ల చైర్మన్లు జనక్ ప్రసాద్, ప్రకాశ్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్లు ఈర్ల స్వరూప, మినుపాల ప్రకాశ్‌రావు, నాయకులు ఊట్ల వరప్రసాద్, బుషనవేని సురేశ్ గౌడ్, బండారి రామ్మూర్తి, నూగిళ్ల మల్లయ్య, మస్రత్, సర్వర్ పాషా, ముడుసు సాంబరెడ్డి, బొడ్డుపల్లి శ్రీనివాస్, భూతగడ్డ సంపత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా59 వ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం.

### దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలి



రేపల్లె డిసెంబర్ 3 జనం రిపోర్టర్ : స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఆవరణలో 59వ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం కార్యక్రమం అరుణశ్రీ దివ్యాంగుల సేవా సంక్షేమ సంఘం వారు మంగళవారం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమం అనగాని సత్యప్రసాద్ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి మరియు వారి సోదరులు అనగాని శివప్రసాద్ ఆధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమానికి సంఘం అధ్యక్షులు జానం మురళి కృష్ణ అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ నాయకులు జీవి నాగేశ్వరరావు రాష్ట్ర వికలాంగుల సంఘం అధ్యక్షులు నీల జోజు బాబు ఎన్ఆర్ఐ పర్చూరు శ్రీనాథ్ సంఘం సేవ తత్పరులు మేక రామకృష్ణ భవిత స్కూల్ టీచర్ అనురాధ విశ్రాంత ఉపాధ్యాయులు కొక్కిలగడ్డ శివశంకర్ రాజు జిపిఎస్ వరప్రసాద్ రావు మరియు దివ్యంగా సోదర సోదరీమణులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమం నందు దివ్యాంగుల సమస్యలను తెలుసుకొని అధికారులు దృష్టికి తీసుకువెళ్లడం జరిగినది అదేవిధంగా కొన్ని ప్రధాన డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి ఆలపాటి మధుసూదన్ రావు సంఘం కోశాధికారి షేక్ ఖాదరవలి సంఘం సభ్యులు దోవా గోపీనాథ్ ఎన్ ఓబులేశ్వరావు మేక ఉమామహేశ్వరరావు పుట్టగంట గౌతమ్ బుద్ధ శాసన పాములు వాలంటీర్లుగా షేక్ ఇమ్రాన్ మరియు షేక్ హకీమ్ బాబా పాల్గొన్నారు. దివ్యాంగుల ప్రధాన సమస్యలను మురళీకృష్ణ వివరిస్తూ1. దివ్యాంగుల కుటుంబాలకు 300 యూనిట్లు ఉచిత కరెంటు 2. ప్రతి దివ్యాంగులకు రెండు సెంట్లు ఇళ్ల స్థలం ఇచ్చి ఇల్లు కట్టించాలి 3. చదువుకున్న దివ్యాంగులందరికీ ప్రతి సంవత్సరం బ్యాక్లాగ్ పోస్టులు విడుదల చేయాలి 4. వ్యాపారం చేసుకుంటున్న ప్రతి ఒక్క దివ్యాంగుని కి ఎలాంటి కండిషన్ లేకుండా సబ్సిడీ లోన్ ఇప్పించాలి 5. దివ్యాంగుల పెళ్ళికానుకకు ఎలాంటి కండిషన్ లేకుండా రెండు లక్షల రూపాయలు ఇవ్వాలి 6. దివ్యాంగుల పిల్లలకు కార్పొరేట్ స్కూళ్లలో ఉచిత అడ్మిషన్లు కల్పించాలి 7. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న దివ్యాంగుల అలవెన్స్ 2000 రూపాయల నుండి 5000 రూపాయలకు పెంచాలి 8. దివ్యాంగుల ఉద్యోగస్తులకు %ఖీ=వా% నుండి పూర్తి మినహాయింపు ఇవ్వాలి9. దివ్యాంగులైన ఉద్యోగస్తులకు కోరుకున్నచోట ఉద్యోగ విధులు నిర్వహించుటకు అవకాశం కల్పించాలి అని తెలియజేశారు

# దద్దాల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వికలాంగుల దినోత్సవం

### దద్దాల ఆధ్వర్యంలో దుప్పట్లు, గోడుగులు పంపిణి



(కనిగిరి డిసెంబర్ 3 జనంరిపోర్టర్ ): 65 వ ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా కనిగిరి నియోజకవర్గం లోని వికలాంగుల హక్కుల వేదిక కార్యాలయంలో దద్దాల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వైసీపీ ఇన్చార్జి నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 100 మంది వికలాంగులకు దుప్పట్లు గొడుగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి వికలాంగుల హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు ధూళిపాళ్ల మల్లికార్జునరావు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా నేడు వికలాంగుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నారని అన్నారు. దద్దాల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ప్రతి సంవత్సరం బ్రెయిలీ దినోత్సవం, వికలాంగుల దినోత్సవం సందర్భంగా సేవా కార్యక్రమాలు జరుపుతారని వారికి వికలాంగుల తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.అనంతరం మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గపూర్ మాట్లాడుతూ వికలాంగులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగులకు చట్టాలను సక్రమంగా అమలు చేయాలని వారి అభ్యున్నతికి తోడ్పడాలని అన్నారు. అనంతరం మాజీ పిడిసిసి బ్యాంక్ చైర్మన్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ దద్దాల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వైసిపి ఇన్చార్జి నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం చేయటం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, మాజీ పిడిసిసి బ్యాంక్ చైర్మన్ వైఎం ప్రసాద్ రెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, కనిగిరి జెడ్పిటిసి కస్తూరి రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మాణిక్యాలరావు, మాజీ ఏఎంసీ చైర్మన్ చింతగుంట్ల సాల్మన్ రావు, తదితరులు పాల్గొన్నారు

# అమరచింతలో కొనసాగుతున్న ప్రజాపాలన విజయోత్సవాలు



అమరచింత వనపర్తి డిసెంబర్ 3 జనం రిపోర్టర్: ప్రజా పాలన విజయోత్సవాలు కార్యక్రమంలో భాగంగా మంగళవారం అమరచింత పురపాలక సంఘం పరిధిలోని 2వ వార్డు పోచమ్మ గుడి ఆవరణలో " ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం లో భాగంగా జివిపి" (గార్బేజ్ వార్నబుల్ పాయింట్ )ను గుర్తించి చెత్త చెదారంతో నిండి ఉన్న అట్టి ప్రదేశాన్ని శుభ్రపరిచి పూలతో అలంకరించారు. ఈ సందర్భంగా మునిసిపల్ చైర్ పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడ్ కమిషనర్ నజీబ్ మాట్లాడుతూ పట్టణంలో అన్ని వార్డుల ప్రజలు తమ ఇంటి పరిసరప్రాంతాలను, రోడ్లకు ఇరువైపులా చెత్త వేయకుండా చూసుకోవాలని సూచించారు. అనంతరం దేశాయి మురళీధర్ రెడ్డి ప్రభుత్వాసుపత్రి లో పారిశుద్ధ్య కార్మికులకు ప్రత్యేక వైద్య బృందం చే



వైద్య శిబిరం నిర్వహించారు. కార్మికులకు బిపి, షుగర్, రక్త పరీక్షలుచేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్లు, ఆర్పీలు, డాక్టర్లు, ఆశ వర్కర్లు ,పారిశుద్ధ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ నియంత్రణ కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

### విద్యార్థులకు రంగోలి పోటీలు

రేపల్లె డిసెంబర్ 3 జనం రిపోర్టర్ : స్థానిక శ్రీ ఏ బి ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల రెడ్ రిబ్బన్ క్లబ్, ఆధ్వర్యంలో కమిషనరేట్ అఫ్ కాలేజీయేట్ వారి ఆదేశాల మేరకు ప్రపంచ ఎయిడ్స్ డే వారోత్సవాలలోభాగంగా మంగళవారం కళాశాలలో విద్యార్థులు మానవహారంగా నిలబడి ఎయిడ్స్ వ్యాధిని నివరించాలి అని పిలుపు నిచ్చారు.ఈ సందర్బంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.సి. రవి చంద్ర కుమార్ మాట్లాడుతూ గత వారం రోజుల నుంచి విద్యార్థులు వివిధ అంశాలు తీసుకొని రేపల్లె పట్టణ ప్రజలని చైతన్య పరుస్తూ అవగాహనా కార్యక్రమాలు చెపట్టారు అని తెలిపారు. రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎమ్. బుజ్జి బాబు మాట్లాడుతూ ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా విద్యార్థులకు కళాశాల ప్రాంగణంలో రంగోలి పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధమ విజేతలుగా ఎమ్. సుప్రియ, మహా లక్ష్మి, ద్వితీయ విజేతలగా శ్రీవల్లి, మానస మరియు తృతీయ బహుమతి శైలజ కు లభించింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బి.కోటేశ్వరరావు, డాక్టర్ వి. వి రవీంద్ర, డాక్టర్ ఎమ్. దాసు, కే.బాలగురవయ్య మరియు విద్యార్థులు పాల్గన్నారు...

# గంజాయి ,మతుపదార్థలు మనిషిని సర్వ నాశనం చేస్తాయి

రేపల్లె డిసెంబర్ 3 జనం రిపోర్టర్: గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల వ్యాసనం మనిషిని పూర్తిగా దహించివేస్తుంది అని బాపట్ల జిల్లా అసిస్టెంట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సూపరిడెంట్ బి వెంకటేశ్వర్లు అన్నారు చెరుకుపల్లి మండలం లోని పొన్నపల్లి గ్రామంలో గల గీతం జూనియర్ కళాశాల నందు మంగళవారం జరిగిన గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాలపై జరిగిన అవగాహనా సదస్సులో అన్నారు.ఆ కార్యక్రమాన్ని డిప్యూటీ కమీషనర్ అఫ్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ,ఒంగోలు కె హేమంత నాగరాజు మరియు అసిస్టెంట్ కమీషనర్ అఫ్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ కె విజయ ఒంగోలు వారి ఆదేశాల మేరకు నగరం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ అయిన శ్రీ మార్టూరి శ్రీరామ్ ప్రసాద్ నిర్వహించారు.ఈ సందర్భంగా బాపట్ల జిల్లా అసిస్టెంట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సూపరిడెంట్ బి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యువతీ ,యువకులు మత్తు పదార్ధల మోజులో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు.మనిషిని అన్నివిధాల పిల్చి పిప్పి చేసే దూరాలవాట్లకు వీలు అయిన%శీ%త దూరంగా వుండాలి అని పేర్కొన్నారు.మాదకద్రవ్యాలతో తమ జీవితాలనే కాక మొత్తం సమాజం జీవితాన్ని నాశనం చేస్తాయని తెలిపారు.కనుక మనందరి లక్ష్యం "%నాా్ చీూ యా ఐ=ఖ+వా%" అనే నినాదం కావాలి అని అన్నారు.అదేవిదంగా "డ్రగ్స్ ని తరిమేద్దం %-% ఆరోగ్యకర సమాజాన్ని నిర్మిద్దాం " అనే నినాదాన్ని అందరిలోకి తిసుకేల్దంమని విద్యార్థులందరి చేత ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమములో నగరం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ అయిన మార్టూరి శ్రీరామ్ ప్రసాద్ మరియు సిబ్బందితో పాటు గీతం జూనియర్ కళాశాల విద్యార్ధిని విద్యార్థులు,అధ్యాపక బృందం పాల్గొన్నారు ...

# రైతు సేవ కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ..




పొన్నూరు డిసెంబర్ 3 జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పొన్నూరు మండలంలోని దుప్పలపూడి, మన్నవ గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వహణ తీరు, 75 కేజీలు బస్తా ఏ గ్రేడ్ రకం రూ.1740 , బి గ్రేడు 75 కేజీలు బస్తా రూ .1725 ధాన్యం తేమశాతం 17 కంటే తక్కువగా ఉండాలని, మిగిలిన నాణ్యత ప్రమాణాలను పాటించి ఉన్న ఎడల, గోని సంచులు కూలీ ఖర్చులు రవాణా ఖర్చులు కూడా ప్రభుత్వం భరించి రైతుకు మేలు చేస్తుందని మండల ఏవో డేగల వెంకట్రామయ్య తెలిపారు.మండలంలోని అన్ని గ్రామాల రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సక్రమంగా సద్వినియోగపరచుకోవాలని ఆయన సూచించారు.ఎఫ్ ఎం ఎస్ పథకం ద్వారా ఇచ్చే ఉచిత మినుము, చిరు సంచుల పంపిణీ కార్యక్రమాన్ని పై రెండు గ్రామాలలో నాయకుల సమక్షంలో చేపట్టారు. రైతులు విబిఎన్8 అనే మినుము రకాన్ని కొద్ది కమతంలో రాబోయే దళవలో పల్లాకు తెగులు తట్టుకునే రకాన్ని సాగు చేసుకోవాలని తెలియజేశారు. దాల్వాకు పంటల భీమా కింద రైతులు తమ పంటలను కొద్ది మాత్రం ప్రీమియం చెల్లించి నమోదు చేసుకోవాలని తెలియజేశారు. నమోదుకు ఆఖరు తేది డిసెంబర్ 15 అని తెలియజేశారు. పంట బీమా నమోదు చేసుకునే రైతులు రైతు సేవ కేంద్రం సిబ్బంది నుండి పంట సాగు పత్రం తీసుకొని సి ఎస్ సి సెంటర్ల నందు నమోదు చేసుకోవాలని చేసుకోవాలన్నారు గుంటూరు జిల్లా డాట్ సెంటర్ శాస్త్రవేత్త శ్రీ వెంకట రాములు పాల్గొని మినుము, పెసర జొన్న,మొక్కజొన్న పంటలలో యాజమాన్య పద్ధతులు గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్రం సిబ్బంది మరియు గ్రామ రైతులు అందరూ పాల్గొన్నారు.

# రసాయన ఎరువుల వాడకాలు తగ్గించాలి



పొన్నూరు డిసెంబర్ 3 జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పెదకాకాని మిరపలో అత్యధికంగా రసాయనిక ఎరువులను వాడుతున్నారని, వాటి వినియోగం తగ్గించి సేంద్రియ, జీవన ఎరువులను వాడాలని మండల వ్యవసాయాధికారిణి పి.సంధ్యారాణి అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన పెదకాకానిలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మిరప, మినుము పంటలను రైతులతో కలిసి పరిశీలించి సమగ్ర సస్యరక్షణ విధానాలను సూచించారు. రవి పంటకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, వాతావరణ ఆధారిత పంట బీమా పథకం ద్వారా రైతులు స్వచ్ఛందంగా సమీప కామన్ సర్వీస్ సెంటర్ కు ఆధార్ కార్డు, లీజు ఒప్పంద పత్రం( అద్దె రైతులు), పంట సాగు విస్తీర్ణ సర్టిఫికెట్లను గ్రామ అగ్రికల్చర్ అసిస్టెంట్,వీహెచ్ఏ, రైతు సేవా కేంద్రం ఇన్చార్జి ద్వారా జారీ చేసిందై ఉండాలన్నారు. మొక్కజొన్న పంట ఎకరానికి రూ.114, జొన్న పంటకు రూ.48, మిరప పంటకు రూ.50,పెసర పంట ఎగరానికి రూ.45 లను బ్యాంకులో రైతులు ప్రీమియం చెల్లించాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులసమస్యలు పరిష్కరించాలి




రేపల్లె డిసెంబర్ 3 జనం రిపోర్టర్: మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులుకి స్కిల్డ్ వేతనాలు అమలుచేయాలిని...రాష్ట్రకమిటీ పిలుపు మేరకు మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు ఏపీ మున్సిప దుల్ ఇంజనీరింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్రకమిటీ పిలుపుమేరకు ఈరోజు రేపల్లె మున్సిపల్ ఆఫీస్ వద్ద విరామ సమయంలో ధర్నా నిర్వహించి కమిషనర్ కె.సాంబశివరావు కి వినతిపత్రం అందచేయటం జరిగింది.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సిహెచ్.మణిలాల్ మాట్లాడుతూ రాష్ట్రంలోని 123 మున్సిపాలిటీలలో ఇంజనీరింగ్ విభాగాలైన వాటర్ సప్లై స్ట్రీట్ లైటింగ్ టౌన్ ప్లానింగ్,ఫిట్టర్, మెకానిక్,డ్రైవర్,టర్న్ కాక్,ఫంచరింగ్ వెల్డర్, పెయింటర్,గార్డినర్,కంప్యూటర్ ఆపరేటర్,వెటర్నరీ,సెక్యూరిటీ గార్డ్స్, వాచ్ మెన్స్ తదితర విభాగాలకు చెందిన సుమారు 13వేలమంది కార్మికులు 20 నుండి 25 ఏళ్లుగా ప్రజలకు ప్రభుత్వం తరపున సేవలు అందిస్తున్నారు. వీరికి 2018సంవత్సరం వరకు పారిశుద్ధ్య కార్మికులతో పాటు సమానంగా జీతాలు చెల్లించారు,కానీ ప్రస్తుతం పారిశుధ్య కార్మికుల కంటే తక్కువ వేతనాలు చెల్లించటం వల్ల ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు,కావున జీవో ఎంఎస్ నెంబర్ 36,తేది.1/3/2024 ప్రకారం ఇంజనీరింగ్ కార్మికులకు జీతాలు చెల్లించాలి.కాంట్రాక్టువర్కర్స్ రెగ్యులేషన్ అండ్ అబాలిషన్ యాక్టు-1970,ప్రకారం శాశ్వత స్వభావం కలిగి ప్రమాదకరమైన విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ పారిశుద్ధ్య,ఇంజనీరింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి.ప్రమాదకరమైన పనులు నిర్వహిస్తున్న ఇంజనీరింగ్ కార్మికులకు రిస్క్ అలవెన్స్ చెల్లించాలి, పనిచేసేందుకు అవసరమైన పనిముట్లు, కిట్లు,సకాలంలో అందించాలి. చట్టబద్ధమైన వారాంతపు,క్యాజువల్, జాతీయసెలవులు అమలు చేయాలి, పారిశుధ్య కార్మికులకు ఇస్తున్న విధంగా 2జతల యూనిఫామ్,మరియు టిచ్చింగ్ చార్జి,చెప్పులు,సబ్బులు నూనెలు,టవల్స్ ప్రతిఏటా ఇవ్వాలి,ఇంజనీరింగ్ కార్మికులకు అదనపు పనులు కేటాయించినప్పుడు తప్పనిసరిగా టీఏ, డీఏలు చెల్లించాలి.గత సమ్మెకాల ఒప్పందాలలో భాగమైన రిటైర్మెంట్ బెనిఫిట్స్ పది సంవత్సరాలు సర్వీస్ గల వారి 75 వేల రూపాయలు,10 సంవత్సరాల కంటే అదనంగా సర్వీస్ ఉన్నవారికి ఏడాదికి 2000 రూపాయలు అదనంగా ఇవ్వడం,ప్రమాద మృతులకు 5 లక్షల నుండి 7లక్షల రూపాయలకు ఎక్స్ గ్రేషియోపెంపు,దహన సంస్కారాలకు ఆర్థికసహాయం 15వేల నుండి 20వేల రూపాయలకు పెంపుకు సంబంధించిన జీవోలను వెంటనే జారీచేయాలి,17 రోజుల సమ్మెకాలంజీతం చెల్లించాలిని అన్నారు. ఈ ధర్నాలో రేపల్లె మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల యూనియన్ అధ్యక్షులు డి. ప్రభాకరరావు,కార్యదర్శి ఎన్.రవిబాబు,శివ, రవి,రాఘవేంద్రరావు,రమేష్,యువరాజ్ తదితరులు పాల్గొన్నారు...

### సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా

## ప్రతిష్ట బందోబస్తు ఏర్పాటు...

పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్....




రామగుండం /డిసెంబర్ 03(జనం రిపోర్టర్): నేడు ముఖ్యమంత్రి గ్రూప్-4తో పాటుగా వివిధ పరీక్షల ద్వారా రిక్రూట్ అయిన అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రలను అందజేత, పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమాలలో భాగంగా పెద్ద కల్వలలో ముఖ్యమంత్రి పర్యటన ఉన్నందున పర్యటనకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాస్ తెలిపారు. సీఎం పర్యటన సందర్భంగా, పెద్దపల్లి రంగంపల్లి లోని వెంకట పద్మ ఫంక్షన్ హాల్లో బందోబస్తుకు వచ్చిన పోలీస్ అధికారులకు, సిబ్బందికి సిపి భద్రతారమైన సూచనలు ఇవ్వడం జరిగింది. మొత్తం 2000 మంది పోలీసు అధికారులు సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఎస్పి లు- 07, అదనపు ఎస్పీ లు- 03,డిఎస్పి, ఏసీపి లు - 15, సిఐ లు-.48, ఎస్ ఐ లు ు124, మహిళా ఎస్ఐ లు ు 15,ఏ ఎస్ ఐ, హెడ్ కన్స్టబుల్ లు -316.,పోలీస్ లు - 846,హెూమ్ గార్డ్ లు -384 మంది,క్విక్ రెస్పాన్స్ టీమ్ మెంబెర్స్ ు70, స్పెషల్ పార్టీ లు -10 పోలీసు అధికారులు సిబ్బందితో పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని సిపి తెలిపారు. పెద్దపల్లి కలెక్టరేట్ లోని హెలిప్యాడ్, పబ్లిక్ మీటింగ్, శిల పలకాల ప్రారంభోత్సవాల, రుప్ టాప్, పబ్లిక్ మీటింగ్, దయాస్, పార్కింగ్ ప్రాంతాల వద్ద ఉండే పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండి, అక్కడ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అధికారులకు భద్రతాపరమైన సూచనలు ఇచ్చారు. పోలీసు బందోబస్తును సెక్టార్లుగా విభజించి డీస్పీ లు, ఏసీపీ లు ఇంచార్జ్ లుగా బారి బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. రోప్ పార్టీలు, రోడ్ ఓపెనింగ్ పార్టీ లు, పెట్రోలింగ్ పార్టీలు, ట్రాఫిక్ డైవర్షన్, పికెటింగ్, బిడి టీమ్స్ మొదలగు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా పోలీస్ అధికారులు సిబ్బంది తమకు కేటాయించిన ప్రదేశలలో అప్రమత్తంగా ఉండి, విధులు నిర్వర్తించే సమయంలో సంయమనం పాటించాలని పక్కాగా విధులు నిర్వర్తించాలని, ముఖ్యంగా పార్కింగ్, ట్రాఫిక్ డైవర్షన్ సెక్టర్ పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ట్రాఫిక్ జామ్ కాకుండా చూడాలని సిపి తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి చేతన , మంచిర్యాల డిసిపి భాస్కర్ , కొమరం భీం ఆసిఫాబాద్ ఎస్పీ శ్రీనివాస్, అడిషనల్ డిసిపి అడ్మిన్ సీ. రాజు, రాజన్న సిరిసిల్ల అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, రామగుండం పోలీస్ కమిషనరేట్ ఎసిపిలు, సీఐ లు, ఎస్ఐ లు బందోబస్త్ హాజరైన అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.





## మల్లంపేట్ కౌన్సిలర్ అర్కల అనంతస్వామి అయ్యప్ప పడిపూజకు ముఖ్యఅతిథిగా కేపీ వివేకనంద ఎమ్మెల్యే ...



కుత్బుల్లాపూర్ జనం రిపోర్టర్ డిసెంబర్ 03: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట్ లోని 24వ వార్డు కౌన్సిలర్ అర్కల అనంత స్వామి ముదిరాజ్ గారి కుమారుడు అర్కల ఓంకార్ (కన్నె స్వామి) ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ శరణు శరణు అయ్యప్ప అంటూ తనను నమ్మి కొలిచే భక్తులను కాపాడుకునే దైవం ఆ హరిహరసుతుడు అయ్యప్ప అని అన్నారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ, స్థానిక నాయకులు, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి గారి చొరవతో రోడ్డు ప్రారంభం



కుత్బుల్లాపూర్ జనం రిపోర్టర్ డిసెంబర్03: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం 125 డివిజన్ పరిధిలోని కైసర్ నగర్ లో సీసీ రోడ్ పూర్తిగా పాడువటంతో బస్తి వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో బస్తి వాసులు లినియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి గారికి గత నెల సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి. ఇంచార్జి మంత్రివర్యులు శ్రీధర్ బాబు గారి స్పెషల్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి 15,50,000 రూ మంజూరు చేయించి ప్రారంభించిన నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అనంతరం బస్తి వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎండి .లాయక్, సయ్యద్ షఫీ, తౌఫిక్, సమీర్ ఖాన్, ఎం. డీ అజీమ్, ఎం. డీ ఇమ్రాన్, ఆసిఫ్ ఖాన్ , మహేందర్, కయూమ్ , ఎం. డి ఆసిఫ్ మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గ్యరెంటీల గారడీ6 అబద్ధాలు 66 మోసాలు

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి



అమరచింత మక్తల్ డిసెంబర్ 3 జనవరి రిపోర్టర్: కాంగ్రెస్ ఏడాది పాలన వైఫల్యాలపై 6 గ్యారంటీలు 66 మోసాలను అమలు చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం మక్తల్ నియోజకవర్గం లో బలరాంరెడ్డి ఇంటి ఆవరణలో ప్రసన్నబలరాంరెడ్డి అధ్యక్షతన బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి కాంగ్రెస్ 6 హామీలపైనా ప్రజల మనసు మళ్లించేందుకే రైతు పండగ సంబురాలు. ?రెండులక్షల రూపాయల రుణమాఫీ గాలికొదిలేసినట్లేనా సన్నాలకి 500/- సరే దొడ్డు వడ్ల సంగతేంటి వయో వృద్దుల పింఛన్లు 4000/- రూపాయలు ఎంతమందికి ఇచ్చారు. ?మహాలక్ష్మి పథకం ఏమైందని ప్రశ్నించారు. ?రైతు భరోసా కింది 15000/- కౌలు రైతుకు 12000/- ఎంతమందికి ఇచ్చారు? కల్యాణలక్ష్మి కింద తొలం బంగారం సంగతేంటి గృహలక్ష్మి పథకమేమైంది. ఆటో డ్రైవరికి ప్రతినెలా 1000/- ఎవరికన్నా ఇచ్చారా అని ప్రస్తుత పాలకులని ప్రశ్నించిన బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి.భారత ప్రధాన మంత్రి శ్రీ నరేంద్రమోడీ గారి పాలనలో భారతావని పులకించి పోతుందని, ప్రతి ఎకరాకు 19000/- రూపాయల ఎరువుల సబ్సీడీ రైతులకి ఇస్తున్నదని కొనియాడారు. గత ముఖ్యమంత్రి కెసిఆర్ అహంకారానికి, నియంతృత్వ పోకడలికి విసుగు చెందిన తెలంగాణ ప్రజానీకం, గత్యంతరం లేక హస్తానికి ఓటు వేసిందని తెలంగాణ కాంగ్రెస్ నాయకులను పాలకులు గుర్తుపెట్టుకొని ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ముందుకు వెళ్తే భవిష్యత్తు ఉంటుందని లేకుంటే తెరాస/బారాస కు పట్టిన గతే కాంగ్రెస్ కు పడుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో ప్రసన్న బలరాంరెడ్డి ,బలరాంరెడ్డి , జయానందరెడ్డి,కనకరాజు, అశోక్ , రాంమాధవ్ ,నల్లే నర్సప్ప రాఘవేందర్ యాదిరెడ్డి, విజయరాం తదితరులు పాల్గొన్నారు.

## గోడ పత్రికలు విడుదల చేసిన రాష్ట్ర మంత్రి అనగాని

### యువ ఉత్సవ్ 2024 గోడ పత్రికలను ఆవిష్కరించిన మంత్రి అనగాని

రేపల్లె డిసెంబరు 3 జనం రిపోర్టర్: యువత వారి నైపుణ్యాలును ప్రదర్శిండానికి యువజనోత్సవాలు చక్కటి వేదిక అని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రెవిన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖామాత్యులు అనగాని సత్యప్రసాద్ అన్నారు. భారత ప్రభుత్వం క్రీడా మరియు యువజన వ్యవహారాల మంత్రిత్వశాఖ నెహ్రూ యువ కేంద్ర గుంటూరు, శ్రీ వెలగపూడి రామకృష్ణ మెమోరియల్ కాలేజ్ మరియు మత్తి శివ శంకరరావు ట్రస్ట్ వారి సంయుక్త అద్వర్యంలో ఈ నెల 06వ తారీఖున శ్రీ వెలగపూడి రామకృష్ణ మెమోరియల్ కాలేజ్, నగరం లో జరగనున్న బాపట్ల జిల్లా స్థాయి యువఉత్సవ్ 2024 సంబంధించిన గోడ పత్రికలను ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రెవిన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖామాత్యులు అనగాని సత్యప్రసాద్ ఆవిష్కరించారు. ఈ సందర్భముగా మంత్రి మాట్లాడుతూ యువత జాతీయ స్థాయి వరకు తమ ప్రతిభ ప్రదర్శించడానికి యువజనోత్సవాలు ఉపయోగపడతాయని అన్నారు. ఈ సందర్భముగా నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువ అధికారి కిరణ్మయి దేవిరెడ్డి మాట్లాడుతూ యువతకు భారత్ 2047 అనే థీమ్ తో పెయింటింగ్, రైటింగ్, మొబైల్ ఫోటోగ్రఫీ, ఉపన్యాస, సైన్స్ మేళా మరియు సాంస్కృతిక కార్యక్రమాలులో పోటీలు నిర్వహించనున్నామని గెలిచినా వారికి కాష్ ప్రైజ్ మరియు ప్రశంస పత్రాలు తో పాటు రాష్ట్ర జాతీయ స్థాయి పోటీలకు పంపబడతారని తెలిపారు. ఈ కార్యక్రమం లో మత్తి శివ శంకరరావు ట్రస్ట్ చైర్మన్ మరియు రేపల్లె నియోజక వర్గ సమన్వయ కర్త (పీఓసి) మత్తి భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు

## హెూటల్స్ ను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించిన పురపాలక సంఘ కమిషనర్ రమణబాబు.



ఎన్టీఆర్ జిల్లా, నందిగామ /డిసెంబర్ 03(జనం రిపోర్టర్): హెూటల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పలు వంటశాలలను పరిశీలించారు వినియోగదారులకు సూచి శుభ్రతతో కూడిన నాణ్యమైన ఆహారాన్ని అందించాలని వాళ్లు కు సూచనలు చేసిన పురపాలక సంఘ కమిషనర్ రమణబాబు. హెూటల్ నిర్వాహకులు అందరూ తప్పనిసరిగా అనుమతులు ఫుడ్ లైసెన్స్ తప్పనిసరిగా తీసుకొని పలు సూచనలు చేశారు. రోడ్లని ఆక్రమించుకొని టిఫిన్ సెంటర్లో నిర్వహిస్తున్న వారికి నోటీసులు అందజేశారు కమిషనర్ రమణబాబు.

## పొన్నూరు భవిత కేంద్రంలో దివ్యాంగుల దినోత్సవం




పొన్నూర డిసెంబర్ 3. జనం రిపోర్టర్: పొన్నూరు భవిత కేంద్రంలో మంగళవారం ప్రపంచ దివ్యంగుల దినోత్సవ జరిగింది.ఎంఈఓ శ్రీనివాసరెడ్డి పాల్గొని దివ్యాంగులకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత సదుపాయాలన్నీ నియోగించుకోవాలని సూచించారు. దివ్యాంగుల ఉన్నతి భవిష్య త్తుకు ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటున్న కార్యక్రమం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. జడ్పీహెచ్ ఇన్చార్జి హెచ్ఎం శ్రీనివాసు, రోటరీ క్లబ్ మాజీ ప్రెసిడెంట్ రామారావు, ఐ ఆర్ టి విజయ్ కుమారి పాల్గొన్నారు. కార్యక్రమంలో విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు.

## మలిదశ తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలూదిన ఉద్యమకారుడు శ్రీకాంత చారి..

### ఆ మహనీయుడు బలి దానంతోనే ఉవ్వెత్తున ఎగిసిన ఉద్యమం..



నీలం మధు ముదిరాజ్..

జిన్నారం జనం రిపోర్టర్ డిసెంబర్03: మలిదశ తెలంగాణ ఉద్యమానికి తన ఆత్మబలిదానంతో ఊపిరులుది ఉద్యమం ఎగిసేలా చేసిన మహనీయుడు శ్రీకాంతాచారి అని మెదక్ పార్లమెంట్ కంటెస్టెంట్ కాంగ్రెస్ పార్టీ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. మంగళవారం శ్రీకాంత్ చారి వర్ధంతిని పురస్కరించుకొని చిట్కుల్లోని ఎన్ఎంఆర్ క్యాంప్ కార్యాలయంలో శ్రీకాంత్ చారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం సాగుతున్న సమయంలో ఉద్యమాన్ని అణచడానికి అప్పటి సమైక్యాంధ్ర పాలకులు పన్నాగాలు చేస్తున్న




తరుణంలో తన ఆత్మబలిదానంతో ఉద్యమం నిలబడాలని పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుని జై తెలంగాణ నినాదాలతో ఉద్యమకారుల్లో స్ఫూర్తినింపారని కొనియాడారు. ఆనాడు ఆ మహనీయుడు ఆత్మబలిదానంతో తెలంగాణ సమాజమంతా ఉవ్వెత్తున ముందుకు కదలి ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఉద్యమాన్ని ఉధృతం చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన ఉద్యమకారుల కుటుంబాలను రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి గౌరవిస్తుందన్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న జిల్లా విద్యాధికారి ఎంఈఓ

### -వడ్కపూర్ హెడ్మాస్టర్ పై చర్యలు తీసుకోవాలి

జూలపల్లి, డిసెంబర్03, జనం, రిపోర్టర్: విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ తన ఇష్టారీతిన ప్రవర్తిస్తున్న వడ్కాపూర్ జిల్లా పరిషత్ హైస్కూల్ లో పనిచేసే గుడిపాటి వీణావాణి పై చర్యలు తీసుకోవాలని ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసిన పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న జిల్లా విద్యాధికారి పైన కఠిన చర్యలు తీసుకోవాలని వీవైఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు అమరగాని ప్రదీప్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు అయన వరంగల్ ప్రాంతీయ విద్యా సంయుక్త సంచాలకులు ఆర్జేడి స్కూల్ ఎడ్యుకేషన్, వరంగల్ కి ఫిర్యాదు చేశారు. జూలపల్లి మండలం వడకాపూర్ జడ్పీ స్కూల్ ఉపాధ్యాయురాలు గుడిపాటి వీణావాణి నిబంధనలు ఉల్లంఘిస్తూ అక్రమంగా విధులు నిర్వహిస్తున్నారని జిల్లా విద్యాధికారికి తాను సంపూర్ణ ఆధారాలతో సహా ఫిర్యాదు చేస్తే ఆమెను కాపాడే ప్రయత్నం చేశారని ఆరోపించారు. ఈ ఫిర్యాదు పై విచారణ జరిపిన ఎంఈఓ జూలపల్లి, రమేష్ హెడ్మాస్టర్ వడ్కాపూర్ సైతం ఆమెను కాపాడేందుకు శతవిధాలా ప్రయత్నం చేసి తప్పులతడకగా రిపోర్ట్ తయారు చేసి, పై అధికారులకు పంపించారని పేర్కొన్నారు ఈ సంఘటనలపై సమగ్ర విచారణ జరిపించి సంబంధిత అధికారులందరి పైన కఠిన చర్యలు తీసుకోవాలని, తన ఉద్యోగ నిర్వహణలో విఫలమైన గుడిపాటి వీణవాణి ని సస్పెండ్ చేయాలని ఆయన వరంగల్ కి ఇచ్చిన ఫిర్యాదు లో కోరారు..

## ఈ నెల 7న విద్యా వ్యవస్థకే అతిపెద్ద పండగ



ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ /డిసెంబర్ 03(జనం రిపోర్టర్): రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 7న పాఠశాల విద్యావ్యవస్థకే అతిపెద్ద పండగగా రాష్ట్ర వ్యాప్తంగా మెగా తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశాన్ని (మెగా పీటీఎం) నిర్వహించనుందని.. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పాఠశాల విద్యాశాఖ అధికారులు, సమన్వయ శాఖల అధికారులు కృషిచేయాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు. మంగళవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ (ఎంపీటీఎస్) సన్నద్ధతపై ఎంఈవోలతో పాటు వివిధ శాఖల అధికారులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశం పాఠశాలల పటిష్టతకు, విద్యార్థి వికాసానికి, సమస్యల పరిష్కారానికి దిక్సూచిగా నిలుస్తుందన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య ఓ ఆత్మీయ వారధిని నిర్మిస్తుందని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, దాతలు, పూర్వ విద్యార్థులు తదితరులు ఈ కార్యక్రమానికి హాజరవుతారని, ఈ కార్యక్రమం ద్వారా పిల్లల చదువు, ప్రవర్తన, క్రమశిక్షణ తదితర వివరాలను తల్లిదండ్రులు తెలుసుకోవచ్చన్నారు. ఇంతటి ప్రాధాన్యమున్న కార్యక్రమానికి పటిష్ట ప్రణాళికతో ఏర్పాట్లు చేయాలని, సమన్వయ శాఖల అధికారులకు నిర్దేశించిన బాధ్యతలను తు.చ. తప్పకుండా పాటించాలని సూచించారు. పారిశుద్ధ్యం, ఆవరణ సుందరీకరణ, సైబర్ అవేర్‌నెస్ కార్యక్రమం నిర్వహణ, నిరంతర విద్యుత్ సరఫరా, హెూలిస్టిక్ ప్రొగ్రెస్ రిపోర్టుల పంపిణీ, ఆరోగ్య బుక్‌లెట్ల పంపిణీ, అతిథులకు, తల్లిదండ్రులకు ఆహ్వానం తదితరాలకు చర్యలు తీసుకోవాలన్నారు. రాజకీయాలకు అతీతంగా కార్యక్రమాన్ని నిర్వహించాలన్న ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా కార్యక్రమానికి హాజరయ్యే ప్రజాప్రతినిధులు ఏ పార్టీకి ప్రాతినిధ్యం వహిస్తున్నా.. పార్టీ జెండాలు, కండువాలు, రంగులు వేసుకొని రావద్దని విజ్ఞప్తి చేయాలని సూచించారు. తల్లిదండ్రులకు ఆహ్వానం పలకడం దగ్గరి నుంచి కామన్ లంచ్ వరకు ప్రతి కార్యక్రమాన్ని షెడ్యూల్ ప్రకారం సమర్థవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. సమావేశంలో ఏపీ ఫిజికల్ సైన్స్ టీచర్స్ ఫోరం రూపొందించిన పదో తరగతి పీఎస్ ప్రశ్నల నిధిని ఆవిష్కరించారు. సమావేశంలో డీఈవో యూవీ సుబ్బారావు, డీసీపీ ఎం.కృష్ణమూర్తి నాయుడు, వీఎంసీ అదనపు కమిషనర్ డా. డి.చంద్రశేఖర్, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, సమగ్రశిక్ష అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ జి.మహేశ్వరరావు, నందిగామ ఆర్‌డీవో కె.బాలకృష్ణ, తిరువూరు ఆర్‌డీవో కె.మాధురి, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, డీపీవో పి.లావణ్య కుమారి తదితరులు పాల్గొన్నారు.



## శ్రీకాంత్ చారి మరణం ఉద్యమానికి ఊపిరి పోసింది



హసన్ పర్తి మండలం డిసెంబర్ 3 జనం రిపోర్టర్: కల్వకుంట్ల కెసిఆర్ ఆమరణ దీక్ష విరమిస్తున్నట్లు వచ్చిన వార్తను చూసిన శ్రీకాంత్ చారి ఉద్యమము ఆగిపోతుందని భావించి. ఉద్యమం సజీవంగా ఉండి మరింత ఉధృతమైతే తప్ప పాలకులు స్పందించరని తన చావే దీనికి ఉపయోగమని ఆత్మహత్య చేసుకోవడం జరిగింది.ఆరోజు నుండి రాష్ట్రం వచ్చేవరకు ఉద్యమం ఉవ్వెత్తిన ఎగిసి పడింది 1200 వందల మంది అమరుల త్యాగాలు చేసిన కొన్ని మరణాలు కేంద్ర ప్రభుత్వం కనులు తెరిపించినాయి. ఇషాంత్ రెడ్డి మరణం ఉప ఎన్నికల్లో ఉద్యమ పార్టీల అభ్యర్థుల గెలుపుకు ఉపయోగపడింది తెలంగాణ వాదం ప్రజల్లో ఉందని నిరూపణ అయింది యాదిరెడ్డి మరణం ఢిల్లీ పార్లమెంట్ ముందు ఉరి బెట్టుకోవడం అప్పటి కేంద్ర ప్రభుత్వ పెద్దల కండ్లు తెరిపిస్తే. ఆంధ్ర వలస పాలకుల కుట్రలు తెంచుకొని శ్రీమతి సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చింది అమరుల త్యాగాల పునాదుల మీద ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం అమరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లి రాష్ట్రాన్ని సమగ్ర అభివృద్ధి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కి భీమదేవరపల్లి మండల ఉద్యమకారుల తరపున విజ్ఞప్తి చేస్తున్నాం ఈకార్యక్రమంలో డ్యాగల సారయ్య జేఏసీ చైర్మన్ భీమదేరుపల్లి మండల శాఖ, జేఏసీ రాష్ట్ర నాయకులు చెప్యాలా ప్రభాకర్, డాక్టర్ ఎద్దుల పురంతిరుపతి, ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు రేణు కుంట్ల బిక్షపతి మాదిగ, ఆదర్ శ్రీనివాస్ సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జేఏసీ కన్వీనర్, ఉప్పుల కుమారస్వామి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, ధర్మాల రామ్మూర్తి మాజీ ముల్కనూర్ ఎంపీటీసీ, బొల్లంపల్లి రమేష్, నాయకులు కోగల రమేష్రామచంద్ర రెడ్డి, కండే రమేష్ మాజీ సర్పంచ్, వంగర అంబాల చక్రపాణి ఎమ్మార్పీఎస్ నాయకులు, ఐలపాక స్వామి, పార్నందుల మహేందర్, అంబాల రాజు తదితరులు పాల్గొన్నారు

## ఎంపీ మంత్రి తెరాస జిల్లా అధ్యక్షుల అనూషర్ల సెటిల్మెంట్ కు అడ్డు అదుపుఉండదా



ఏటూరునాగారం /డిసెంబర్ 03(జనం రిపోర్టర్): ఏటూరునాగారం మండల కేంద్రం లో బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికారప్రతినిధి డా జాడి రామరాజు నేత మాట్లాడుతూ ఎంపీ బలరాం నాయక్ బంధువులు అయినా ధర్మంసోత్ జగ్గరాం నాయక్ ఫ్యామిలీ మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలోగల ములుగు నియోజకవర్గం లోగల ఏటూరునాగారం గ్రామపంచాయతీ పరిధిలో ఆకులవారి ఘనపురం శివారులోనిరుపేదలైన రెడ్డి లక్ష్మయ్య భూమి సర్వే నెంబర్ 247/7 గలభూమి ఆక్రమించుకోవడం కోసం నాఖిల్ డ్యాక్ మెంట్ సృష్టించిన జగ్గరాం నాయక్ ఫ్యామిలీ కి మద్దత్తు విస్తూ అవినీతి అక్రమాలకు పాల్పడితే ఊరుకునే ప్రసక్తే లేదాని అన్నారు అదేవిదంగా బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు కాకుల మరి లక్ష్మణ్ బాబు అనూషర్లు కాంగ్రెస్ పార్టీ నాయకురాలు నాటి ఎమ్మెల్యే నేటి మంత్రి అనూషర్ల అవినీతి అక్రమాలకు అడ్డు అదుపులేకుండా పోతున్నాదాని అన్నారు. అదేవిదంగానాటిజిసిసిఉద్యోగిగా అవినీతిఅక్రమాలకుపాల్పడిఎన్నిసార్లు సస్పెండ్అయ్యారో జీసీసీలోజగ్గరాం నాయక్ తో ఉద్యోగంచేసినవారిని తెలుసుకోండి ప్రభుత్వఅధికార్లతో పాటు అధికారపార్టీ నాయకులు మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ షోషల్ మీడియా అడ్వాటిజింగ్ పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళ శిశు సంక్షమా శాఖ మంత్రి తో పాటు మంత్రి అనూషర్లు దారంసోత్ జగ్గరాం నాయక్ ఫ్యామిలీ చరిత్ర తెలుసుకొని మద్దతూ ఇస్తే బాగుంటది అన్నారు అదేవిదంగా ఎంపీ మంత్రి అనూషర్లకు తెరాస జిల్లా అధ్యక్షులుకాకులమరి లక్ష్మణ్ బాబు అనూషర్ల కు చిత్త శుద్ధి ఉంటే ఏటూరునాగారంగ్రామ పంచాయతీ పరిధిలో ఆకులవారి ఘనపురం శివారులో సర్వే నెంబర్ 247/7గల భూమి నీ జగ్గరాం నాయక్ ఫ్యామిలీ కిభూమి అమ్మిన వ్యక్తులను తీసుకొచ్చి నిజానిజాలు తెలుసుకొని కాంగ్రెస్ తెరాస నాయకులు మాట్లాడితే బాగుంటదని అన్నారు అదేవిదంగా నా ప్రాణం ఉండగా తెరాస కాంగ్రెస్ నాయకులు అధికారం అడ్డుపెట్టుకొని నిరుపేదలైన ఆదివాసీ దళిత బహుజన మైనార్టీ వర్గాల సేంట్ భూమి కూడా ఆక్రమించుకునే అవకాశం ఇవ్వనానీ బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికారప్రతినిధి డా జాడి రామరాజు నేత అన్నారు

## టెక్నాలజీ ఉపయోగించి వేలిముద్రల ఆధారంగా 48 గంటల్లో దొంగను పట్టుకున్న నందిగామ పోలీసులు



ఎన్టీఆర్ జిల్లా, నందిగామ,/డిసెంబర్ 03(జనం రిపోర్టర్): ఈనెల 30వ తారీకు రుద్రవరం గ్రామంలో పట్టపగలే ఇంటి తాళం పగలగొట్టి బంగారం డబ్బు దోచుకెళ్లిన దొంగ.దొంగతనం జరిగిందని ఫిర్యాదు అందిన వెంటనే ఏసీపీ తిలక్ ఆదేశాల మేరకు సిఐవైవి ఎల్ నాయుడు స్పెషల్ టీం ఏర్పాటు చేసి 48 గంటల్లో దొంగను పట్టుకొని బంగారం నగదు స్వాధీనం చేసుకున్నారు. ఏసిపి ఏబీజీ తిలక్ మీడియాతో మాట్లాడుతూ ఈనెల 30వ తారీకు రుద్రవరం గ్రామంలో దొంగతనం జరిగిందని 30-11-24 వ తేదిన మద్యహ్నం సుమారు 12.30 గంటల సమయంలో నందిగామ రుద్రవరం గ్రామానికి చెందిన పసుపులేటి లక్ష్మి నందిగామ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిందితను ఇంటిలో లేని సమయంలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఇంటికి వేసిన తాళం పగుల కొట్టి ఇంటిలో లోకి ప్రవేశించి , ఇనుప బీరువా ను పగుల కొట్టి దానిలో లాకర్ లో ఉన్న కొంత డబ్బులను, బంగారపు వస్తువులను తీసుకోని వెళ్లాడు అని ఫిర్యాదు మేరకు సీఐ వైవి ఎల్ నాయుడు, ఎస్సై అభిమన్యుతో స్పెషల్ టీం ఏర్పాటు చేసి 48 గంటల్లో దొంగను పట్టుకొని బంగారం నగదు స్వాధీనం చేసుకున్నారు. సాంకేతిక టెక్నాలజీ ఉపయోగించి వేలిముద్రల ఆధారంగా దొంగను పట్టుకున్నామని ఇతను గతంలో కూడా కొన్ని దొంగతనాలు చేశాడని ఏసిపి తెలిపారు. దొంగతనం చేసిన వ్యక్తి చింతల గోపాల రావు, తండ్రి లేటు కృష్ణ, వయసు 30 సంవత్సరములు, కులము వడ్డెర, పోలంపల్లి గ్రామం, వత్సవాయి మండలం, ఎన్టీఆర్ జిల్లా. ప్రస్తుతము కోదాడ టౌన్, తెలంగాణా రాష్ట్రం నివసిస్తున్నాడు,ముద్దాయి వద్ద నుండి ఒక బంగారపు నానుత్రాడు షుమారు 16 గ్రాములు ఒక చిన్న ఉంగరము షుమారు 2 గ్రాములు,38,500/- నగదును సిజ్ చేయడం చేసామని ఏసిపి తెలిపారు. 48 గంటల్లో దొంగ ను చాకచక్యంగా పట్టుకున్న సీఐ వైవిల్ నాయుడు,ఎస్సై అభిమన్యు సిబ్బంది సంతోష్, జాలయ్య గోపాల్ ను అభినందించిన ఏసిపి.

## సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ సమస్యలు పరిష్కరించాలి

**జీలుగుమిల్లి/డిసెంబర్ 03(జనం రిపోర్టర్):** ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం సచివాలయం పనిచేస్తున్న సంక్షేమ విద్యా సహాయకులు (వెల్ఫేర్ అసిస్టెంట్) లు వారి సమస్యలు పరిష్కరించాలని స్థానిక ఎంపీడీవో వారికి మంగళవారం వినతి అందజేశారు. వారు మాట్లాడుతూ.. సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ గా గత ఐదు సంవత్సరాలుగా పనిచేస్తున్నాము అయినా ఇప్పటివరకు ప్రభుత్వం ప్రమోషన్ ఛానల్ చూపకపోవడం జాబ్ చాటు లేకపోవడం వల్ల సంక్షేమ సహాయకులు ఇబ్బందులకు గురవుతున్నామని ప్రభుత్వానికి మా సమస్యను వెంటనే పరిష్కరించాలని స్థానిక ఎంపీడీవో వారి దృష్టికి తీసుకొచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పంచాయతీల వెల్ఫేర్ అసిస్టెంట్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమతం గా వుండాలి



రేపల్లె డిసెంబర్ 3 జనం రిపోర్టర్: బాపట్ల జిల్లా ఎస్పీతుషార్ డూడి,ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు నిజాంపట్నం ఎస్ఐ కె తిరుపతిరావు నిజాంపట్నం మండల కేంద్రంలో ఉన్న %ూ% హై స్కూల్ నందు విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల, ఈవ్ -టీజింగ్, హెల్మెట్ యొక్క ప్రాధాన్యత మరియు రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు గురించి అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది... ఈసందర్భంగా యువత నెలజోలికి వెళితే జీవితాలు చిన్నాభిన్నం అవుతాయని తెలియ జేశారు

## పొలం పిలుస్తుంది కార్యక్రమం



**నార్పల/డిసెంబర్ 03(జనం రిపోర్టర్):** లో భాగంగా హెచ్చు సోదనపల్లి మరియు గంగనపల్లి రైతు సేవ కేంద్రాలను సందర్శించడం జరిగినది రైతులకు సంబంధించిన రబీ 2024 కాలంలో వేసిన పంటలను సందర్శించడం జరిగినది రబీ 2024 కాలానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వము పంటల బీమా పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగినది రబీ 2024 కాలానికి ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకము క్రింద పప్పు సెనగ, వరి, జొన్న, మొక్కజొన్న మరియు వేరుశనగ పంటలు కవర్ చేయబడినవి. 1.పప్పు శనగ ఎకరాకు 450 రూపాయలు 2.వరి పంటకు ఎకరాకు 630 రూపాయలు 3.మొక్కజొన్న పంటకు ఎకరాకు 526 రూపాయలు 4.వేరుశనగ పంటకు ఎకరానికి 480 రూపాయలు 5. జొన్న పంటకుఎకరాకు316రూపాయలు మీ సేవ సెంటర్ కు వెళ్లి రవి కాలంలో పంట వేసిన రైతు, పంటల బీమా పథకం కింద నమోదు చేయవలసి ఉంటుంది

పంటల బీమా పథకం కింద నమోదు చేయడానికి కావలసిన డాక్యుమెంట్స్

1. పట్టాదార్ పాస్ బుక్ కాపీ , 2. ఆధార్ కార్డు కాపీ , 3. ఈ పంట నమోదు పత్రము , 4. పంటకు సంబంధించిన ప్రీమియం అమౌంటు , రబీ కాలంలో వేసిన పంటను ఈ పంట ద్వారా నమోదు చేసుకోనవలెను. పంట నమోదు చేసుకోవడానికి సంబంధిత రైతు సేవ కేంద్రం వారిని సంప్రదించవలెను. పప్పు శనగ జొన్న మొక్కజొన్న వేరుశనగ పంటలకు చివరి తేదీ 15.12.2024 వరకు ఉంటుంది వరి పంటకు 31. 12.2024 వరకు ఉంటుంది కావున రైతులు పైన కరపరిచిన తేదీలలోపల పంటల బీమా పథకంలో సంబంధిత రైతులు మీసేవ సెంటర్లో ఎన్రోల్ చేసుకొనవలెను

## వికారాబాద్ మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా ప్రజాపాలన విజయోత్సవ వేడుకలు.!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 3 (జనం రిపోర్టర్): తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్న సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు డిసెంబర్ 1వ తారీకు నుంచి 9వ తారీఖు వరకు ప్రజల పాలన విజయోత్సవ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ అన్నారు. ప్రజా పాలన విజయోత్సవ వేడుకలలో భాగంగా ఈరోజు వికారాబాద్ మున్సిపల్ శాఖ తరపున, చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చౌరస్తా నుండి మున్సిపల్ కార్యాలయం వరకు విజయోత్సవ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ట్రాక్టర్లు, శానిటేషన్ ఆటోలతో ర్యాలీ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో వికారాబాద్ మున్సిపల్ అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం ప్రజా పాలన విజయోత్సవాలను పురస్కరించుకొని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కళాకారులు తెలంగాణ గీతాలు ఆలపించడం, వివిధ పాఠశాలల విద్యార్థులు నృత్య ప్రదర్శనలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా శానిటేషన్ విభాగంలో పనిచేస్తున్న పారిశుద్ధ్య సేవకులను చైర్ పర్సన్ సన్మానించడం జరిగింది. అనంతరం పారిశుద్ధ్య సేవకులకు హెల్త్ క్యాంప్ కూడా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్, టీపిఓ వేణు గోపాల్, మేనేజర్ కృపాకర్, మెప్మా రవి, మెప్మా వెంకట్, ఏఈ అనిల్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రీనివాస్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ ఏసు, అకౌంటెంట్ వాసవి, బిల్ కలెక్టర్లు, ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది రామకృష్ణ, జవాన్లు చిన్నయ్య, శ్రీను, ఆశయ్య, శంకర్, వివిధ పాఠశాలల విద్యార్థులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## హెల్మెట్ ధరించడం వలన కలిగే ప్రయోజనాలపై అవగాహన కలిగించిన ట్రాఫిక్ ఎస్ఐ నరేష్



**ఎన్టీఆర్ జిల్లా, నందిగామ/డిసెంబర్ 03(జనం రిపోర్టర్):** ఎన్టీఆర్ జిల్లా సిపి రాజశేఖర్ బాబు ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఏడిసిపి ప్రసన్నకుమార్ ఏసిపి తిలక్ ఆధ్వర్యంలో సిఐ సతీష్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ ఎస్సై నరేష్ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించటం వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన సదస్సు. నందిగామ పట్టణం గాంధీ సెంటర్లో ట్రాఫిక్ ఎస్సై నరేష్ అవగాహన సదస్సు నిర్వహించారు.ట్రాఫిక్ ఎస్సై నరేష్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని హెల్మెట్ ధరించడం వల్ల ఏదైనా ప్రమాదం జరిగిన ప్రాణా హాని ఉండదని తీవ్ర గాయాల నుండి తప్పించుకోవచ్చని ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించడం వల్ల మన ప్రాణాలను కాపాడుకోవచ్చు అని ట్రాఫిక్ ఎస్సై నరేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**నార్పల/డిసెంబర్ 03(జనం రిపోర్టర్):** మండలం గూగూడు గ్రామానికి చెందిన తలారి జయ శంకర్ (31) నిన్న రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించాడు. ఈ ఘటన నిన్న సాయంత్రం 7:30 గంటల ప్రాంతంలో ముచ్చుకుంట పల్లి గ్రామ శివారులో జరిగింది. తలారి జయ శంకర్ తన ఇంటి నిర్మాణం కోసం వచ్చిన బెల్దారి ధనంజయుడిని (తాడిమర్రి మండలం కునుకుంట్ల గ్రామానికి చెందినవాడు) కునుకుంట్ల గ్రామంలో వదిలి,తిరిగి గూగూడు గ్రామానికి వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం అతడిని ఢీకొట్టి పోయింది. రక్తపు మడుగులో పడిన జయ శంకర్‌ను స్థానికులు గమనించి, 108 అంబులెన్స్ ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే,డాక్టర్ల సూచనతో మెరుగైన చికిత్స కోసం కర్నూలుకు తీసుకెళ్తున్న సమయంలో మార్గమధ్యంలోనే అతడు మరణించాడు. జయ శంకర్‌కు భార్య త్రివేణి, ఇద్దరు పిల్లలు ఉన్నారు.భార్య ఫిర్యాదు మేరకు నార్పల %ూ×% కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## నవాబుపేట ఎంపీడీవో కార్యాలయం లో ముఖ్యమంత్రి సహాయనిది 14 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య..!!




వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ డిసెంబర్ 3 (జనం రిపోర్టర్): నవాబుపెట్ మండలం ఎంపీడీవో కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి విడుదలైన 14 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసిన స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య, బి బ్లాక్ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ గీతా సింగ్ నాయక్,మండల పార్టీ అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య,బి బ్లాక్ అధ్యక్షులుపోలీస్ మధుసూదన్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్,సామా వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర యూత్ జనరల్ సెక్రెటరీ ప్రసాద్ కుమార్, సంజీవరెడ్డి, శివ ప్రసాద్, ప్రభాకర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తలారి శేఖర్, బీసీ సెల్ అధ్యక్షులు శ్రీధర్, అధ్యక్షులు రామకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డి , కందడ నాగిరెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాజీ రాఘు, సంగా రెడ్డి, మల్లేష్, కుమార్, గోపాల కృష్ణా, అర్కతల మాజీ సర్పంచ్ వడ్డె రాములు, గుల్లగూడ శ్రీనివాస్ గౌడ్,అనిల్ కుమార్ రాథోడ్, ముబారక్పూర్ ఆనంద్ రెడ్డి, గంగ్యడా మల్లేశం మహేందర్ రెడ్డి, మహమ్మద్ ఏజాస్, ప్రసాద్,మల్లేష్, నర్సింలు ఏఎంసి డైరెక్టర్లు, వెంకటేశం, కందడి నరసింహారెడ్డి, ఖదీర్, రాజశేఖర్ రెడ్డి, కుమార్,మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పింగిలి వెంకట్రామ్ నరసింహారెడ్డిని పరమార్శించిన జయగిరి గ్రామ శాఖ



హసన్ పర్తి మండలం డిసెంబర్ 3 జనం రిపోర్టర్ : హసన్ పర్తి మండల పరిధిలోని పెంబర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పింగిలి వెంకట్రామ్ నరసింహారెడ్డి తల్లి మరణించగా విషయం తెలుసుకున్న జయగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామం పెంబర్తిలోని వారి స్వగృహానికి వెళ్లి వెంకట్ రెడ్డి తల్లి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జయగిరి గ్రామ శాఖ అధ్యక్షులు రామంచ ప్రభాకర్, గ్రామ కిసాన్ సెల్ అధ్యక్షులు, ఆలేటి కుమారస్వామి, గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు రేణు కుంట్ల ప్రవీణ్, గ్రామ మాజీ అధ్యక్షులు కొత్తకొండ వెంకటేష్, తాళ్ల పెల్లి రమేష్ గౌడ్, నాయకులు పోగుల రాజ్ కుమార్, హసన్ పర్తి మాజీ మండల అధ్యక్షులు మదన్ గౌడ్,మండల మహిళా అధ్యక్షురాలు జోరిక పూల, మండల ఉపాధ్యక్షురాలుస్వాతి, నాయకులు గొర్రె కిరణ్, మండల యూత్ అధ్యక్షులు చరణ్, తదితరులు పాల్గొన్నారు



## నవ్యాంధ్ర దివ్యాంగుల సేవాసమితి ఆధ్వర్యంలో నిరుపేదలకు భోజనం పంపిణీ

డిసెంబర్ 3 పొదిలి జనం రిపోర్టర్ : నవ్యాంధ్ర దివ్యాంగుల సేవాసమితి ఆధ్వర్యంలో ఈరోజు పొదిలి నివాసి రామాంజనేయరెడ్డి వెంకటలక్ష్మి భవాని కుమారుడి అన్నప్రాసన సందర్భంగా పొదిలి కాలేజీ రోడ్ లోని శ్రీపతి నగర్ లో నివసిస్తున్న నిరుపేదలకు భోజనం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నరసింహారావు సమితి నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## మీడియాపై దాడిని తీవ్రంగా ఖండించిన ఎమ్మెల్యే

**జీలుగుమిల్లి/డిసెంబర్ 03(జనం రిపోర్టర్):** ఏలూరు జిల్లా కొయ్యలగూడెంలో సోమవారం పాత్రికేయుడిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. మంగళవారం జిలుగుమిల్లి క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మీ ఎమ్మెల్యే మీకోసం అనే గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ప్రతి మండలంలోనూ ఒకరోజు గ్రీవెన్స్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుంది...అన్ని డిపార్ట్మెంట్ల అధికారులు అందుబాటులో ఉంటారు.. ప్రజలు వారి యొక్క సమస్యలు అర్జిల రూపంలో తెలియజేయవలసిందిగా తెలిపారు...ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వంపై పలువురు నిందలు వేయడం బాధాకరంగా ఉందని తెలియజేసారు..

## గురుకుల సంక్షేమ పాఠశాలలో విద్యార్థులకు పౌష్టికాకరమైన భోజనం పెట్టాలి..!!

### నవాబుపేట్ మండలబిఆర్ఎస్ పార్టీవర్కింగ్ ప్రెసిడెంట్ గణపురం శాంతి కుమార్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ డిసెంబర్ 3 (జనం రిపోర్టర్): బిఆర్ఎస్ విద్యార్థి విభాగం గురుకులాల్లో ఉన్న సమస్యలను తెలుసుకోవడానికి వెళ్తే ప్రభుత్వానికి వచ్చిన ఇబ్బంది ఏమిటి మీ పాలనలో అన్నీ బాగుంటే గురుకుల విద్యార్థులు ఎందుకు ఫుడ్ పాయిజన్ తో మరణిస్తున్నారు. అని బిఆర్ఎస్ పార్టీ నవబుపేట్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గణపురం శాంతి కుమార్ అన్నారు .బిఆర్ఎస్ విద్యార్థి నాయకులు గురుకుల పాఠశాలలో సమస్యలు తెలుసుకోవడానికి వెళ్తే ప్రభుత్వంలో వణుకు పుడుతుందని విద్యార్థులను రానివ్వకుండా అడ్డుకుంటున్నారని, అరెస్టులు చేస్తున్నారని దీనిని బిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం 11 నెలల పాలనలో గురుకులాలలో పరిస్థితులు అద్వానంగా తయారయ్యాయని ఇప్పటివరకు చాలా విద్యార్థులు చనిపోయారని దీనిని కాంగ్రెస్ ప్రభుత్వం కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తు ప్రభుత్వం తప్పిదాలు ఎక్కడ బయటపడతాయని బిఆర్ఎస్వి నాయకులను అడ్డుకుంటున్నారని ఇది మంచి పద్ధతి కాదని తెలిపారు. గురుకుల మరియు సంక్షేమ విద్యాలయాల్లో విద్యార్థులకు పౌష్టిక కరమైన భోజనం పెట్టాలని విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. లేకుంటే ప్రభుత్వంపై బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

## దివ్యాంగుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోంది

### ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య




**ఎన్టీఆర్ జిల్లా, నందిగామ,/డిసెంబర్ 03(జనం రిపోర్టర్):** అంతర్జాతీయ దివ్యంగుల దినోత్సవం పురస్కరించుకుని నందిగామ పట్టణంలో దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. స్థానిక నెహ్రూ నగర్ నందు ఉన్న దివ్యాంగుల పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాట్లాడుతూ..మీరు వికలాంగులు కాదని, శరీరకంగా ఏదో ఒక లోపం ఉన్న గానీ, మీ మనసులు చాలా గొప్ప మనుసులని కొనియాడారు. ఈ పాఠశాలలో దివ్యాంగులను సంరక్షణ చేస్తున్న వారి దృక్పథం కొనియాడదగింది అన్నారు. కూటమి అధికారంలోకి రావడంతో దివ్యాంగుల్లో జోష్ నెలకొందని, ఇప్పటివరకు నెలకు రూ.3వేలు మాత్రమే పెన్షన్ అందుకుంటుఅన్న వారికి రూ.6 వేలు అందటున్నాయన్నారు. ఎన్నికల హామీలో భాగంగా జూలైలో ఒక్కొక్క లబ్ధిదారుడికి పెండింగ్ బకాయితో కలిపి రూ.15వేలు పెన్షన్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అందజేసినట్లు తెలిపారు. పాఠశాలలోని చిన్నారులందరికీ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

## టీడబ్ల్యూజేఎఫ్ లో చేరిన సీనియర్ జర్నలిస్టులు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 3 (జనం రిపోర్టర్): వికారాబాద్, సిద్దిపేటకు చెందిన సీనియర్ జర్నలిస్టులు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్)లో చేరారు. దాదాపు మూడు దశాబ్దాలుగా జర్నలిస్టుగా పనిచేస్తున్న బి.నర్సిములు మంగళవారం ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య వైస్ ప్రెసిడెంట్ పులిపలుపుల ఆనందం సమక్షంలో సభ్యత్వం తీసుకున్నారు. బి.నర్సిములు గతంలో తెలంగాణ ఆల్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కోశాధికారిగా,డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పని చేశారు. ఆయనతో పాటు మరో ఇద్దరు సీనియర్ జర్నలిస్టులు విజయకుమార్, ఆంజనేయులు కూడ ఫెడరేషన్ లో చేరి సభ్యత్వం తీసుకున్నారు. వీరికి రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం ఫెడరేషన్ సభ్యత్వం ఇచ్చి సంఘంలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమం మరియు సమస్యల పరిష్కారం కోసం టీడబ్ల్యూజేఎఫ్ తప్ప ఏ ఒక్క సంఘం సరిగా పనిచేయడం లేదని, నాయకుల వ్యక్తిగత ప్రయోజనాల కోసం జర్నలిస్టు సంఘాలను వాడుకుంటున్నారని, అందుకే తాము జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న ఫెడరేషన్ లో చేరుతున్నామని అన్నారు. ఫెడరేషన్ నాయకత్వంపట్ల తమకు నమ్మకం ఉందని, త్వరలో వివిధ జిల్లాలలో ఉన్న తమ తోటి జర్నలిస్టులను సంఘంలోకి ఆహ్వానిస్తామని అన్నారు. ఈ సందర్భంగా వారిని రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అభినందించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని, జర్నలిస్టుల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించాలన్నారు ఏఒక్క జర్నలిస్ట్ కు అన్యాయం జరిగిన ఫెడరేషన్ ముందుంటుందన్నారు. జర్నలిస్ట్ లు తమ వృత్తి తోపాటు ఫెడరేషన్ బలోపేతానికి పనిచేసేవారికి ప్రాధాన్యత గుర్తింపు నిస్తామంటూ పలు సూచనలు చేశారు. గతంలో మాత్మగాంధి కూడ జర్నలిస్ట్ గా పనిచేసిన రోజుల్లో చేసేవృత్తికి దర్మం ఉండాలన్నారని గుర్తు చేశారు. ప్రస్తుత పరిస్తుతుల్లో ఆర్నలిజం విలువలు కోల్పోతుందని మామిడి సోమయ్య ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిజం సమాజానికి నాల్గవ స్తంభం అని తెలిసినకుడా కాపాడుకోలేని పరిస్థితి ఉందన్నారు సమాచారం అనేది లేకపోతే సమాజం గుడ్డిదౌతుందని సమాజహిత విలువలకు దేశ అభివృద్ధికోసం తోటి జర్నలిస్ట్ సహోదరులంతా కృషి చేయాలని సోమయ్య కోరారు.

## ద్విచక్ర వాహనాలను తనిఖీచేసిన ఎస్ఐ మాధవరావు



(కనిగిరి డిసెంబర్ 3 జనంరిపోర్టర్ ): కనిగిరి వేములపాడు ఆర్అండ్ బి రోడ్డులో మంగళవారం హనుమంతునిపాడు ఎస్ఐ కె.మాధవరావు పలు ద్విచక్ర వాహనాలను తనిఖీచేశారు. ఈ చలానాలను చెక్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఈచలానా, డ్రైవింగ్ లైసెన్స్ తప్పని సరిగా కలిగిఉండాలని లేని యడల చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తెలిపారు. హెల్మెంట్ తప్పనిసరిగా ధరించి ప్రాణాలు కాపాడుకోవాలని ఆయన కోరారు

## మార్చి 15 నుంచి పదో తరగతి పరీక్షలు?



ఎటపాక డిసెంబర్ 03, 2024,జనం రిపోర్టర్: ఆంధ్రప్రదేశ్ : వచ్చే ఏడాది మార్చి 15 నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు నిర్వహించనున్నారు. పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు రాబట్టేందుకు సంక్రాంతి సెలవుల్లో ప్రత్యేక తరగతులు నిర్వహించేందుకు విద్యాశాఖ భావిస్తున్నట్లు తెలిసింది. ఉదయం 8 నుంచి సాయంత్రం 5 గంటల వరకు, ఆదివారాల్లోనూ క్లాసులు నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించారు. పరీక్షల కారణంగా సంక్రాంతి సెలవులను మూడు రోజులకు కుదించారు.

## పదవి విరమణ చేసిన చేసిన హెూంగార్డు సత్తయ్యను సన్మానం చేసిన జిల్లా ఎస్పీ..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 3 (జనం రిపోర్టర్): జిల్లా పోలీస్ కార్యాలయం లోని కమ్యూనికేషన్ విభాగంలో దీర్ఘకాలంగా సేవలందించిన హెూం గార్డ్ అధికారి సతయ్య పదవీ విరమణ చేయడంతో జిల్లా ఎస్పీ ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పదవీ విరమణ పొందిన హెూం గార్డ్స్ అధికారులకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటామని, ఏదైనా అవసరం ఏర్పడితే నేరుగా సంప్రదించాలని కోరారు. అలాగే, హెూం గార్డ్స్ అధికారులు పోలీస్ శాఖకు చేసే సేవలు ఎంతో విలువైనవని, వారి సేవలను ఎప్పటికీ మరువలేమని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఆర్ ఐ డేవిడ్, జిల్లా హెూంగార్డ్స్ ప్రసిడెంట్ సుధాకర్,తెలంగాణ రాష్ట్ర హెూంగార్డ్స్ ఆర్గనైజేషన్ సెక్రెటరీ చాంద్ పాషా,జిల్లా లోని హెూంగార్డ్స్ అధికారులు, తదితరులు పాల్గొనడం జరిగింది.

## లబ్ధిదారులకు యల్ ఓ సి అందించిన తాండూర్ ఎమ్మెల్యే



కోట్ పల్లి జనం రిపోర్టర్ (డిసెంబర్ 03: కోట్ పల్లి మండలానికి చెందిన ఉప్పరి మల్లీశ్వరి నిమ్స్ అసుత్రిలో చికిత్స పొందుతుంది. ఉప్పరి మల్లీశ్వరి ఆరోగ్య పరిస్థితిని కోట్ పల్లి నాయకులు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి దృష్టికి తీసుకుపోయిన వెంబడే స్పందించిన ఆయన రూ.250000 ఎల్ ఓ సి ఉప్పరి మల్లీశ్వరి భర్త ఉప్పరి నర్సింలుకు అందించారు. అనంతరం కోట్ పల్లి అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించిచారు.కోట్ పల్లి అభివృద్ధికి తప్పకుండా సహకరిస్తానని మాట ఇచ్చినట్టు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి. పెద్దేముల్ మాజీ జెడ్పిటిసి ధారాసింగ్. మాజీ జెడ్పిటిసి మల్లేశం. మాజీ మత్సశాఖ అధ్యక్షులు నక్కల బందయ్య . వికారాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ దినేష్ కుమార్. కోట్ పల్లి ఉప సర్పంచ్ రియాజుద్దీన్. వార్డ్ నెంబర్ పెదెల్లి నరసింహులు . బండి నరసింహులు. ఎర్ర బొవాన్నోళ్ళ బొవయ్య. అజీమ్ ఖురేషి . గంగారం పద్మారావు . సంకు బాలయ్య . ఉప్పరి రమేష్. ప్రభాకర్. రాసనం అనంతి . ఇందల్ అనంతయ్య . తదితరులు పాల్గొన్నారు.

## న్నత చదువులు ల తో పాటు ఆరోగ్యం కుడా చాలా ముఖ్యమని , ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 3 (జనం రిపోర్టర్): వికారాబాద్ జిల్లా మున్సిపల్ పరిధిలోని ఎన్నెపల్లి చౌరస్తా నుండి మంగళవారము ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమాలలో భాగంగా మున్సిపల్ పరిది లో ఏర్పాటు చేసిన జిల్లా కేంద్రంలోని ఎన్నపల్లి చౌరస్తా నుండి ఎన్ టి ఆర్ చౌరస్తా వరకు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్ పి నారయణ రెడ్డి, అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుదీర్, మున్సిపల్ చైర్మెన్ మంజుల రమేష్, జిల్లా అధికారులు, విద్యార్థిని విద్యార్థులు యువకులతో కలిసి 2 కె రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విజయోత్సవాల కార్యక్రమాలను తొమ్మిది రోజులపాటు శాఖల వారీగా నిర్వహించడం జరుగుతుందని, ఆయా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములై కార్యక్రమాలను విజయవంతం చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరు ఎంత ఎదిగిన ప్రతిరోజు 24 గంటల సమయంలో ప్రతిరోజు ఉదయం గంటపాటు ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కోసం ఒక గంట పాటు ఆరోగ్య సూత్రాలను పాటించాలని సూచించారు. చిన్నతనం నుండే ఆరోగ్య సూత్రాలను పాటిస్తే వయసు పెరిగిన కొద్ది ఎలాంటి ఇబ్బందులు ఉండవని, ఆరోగ్యంగా ఉండాలంటే ఆరోగ్య సూత్రాలను పాటిస్తూ వ్యాయామం చేయాలని సూచించారు. 2 కె రన్ విజయవంతం చేసిన అధికారులను జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మంజుల రమేష్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల ప్రజా పాలన పై ముఖ్య ఉద్దేశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఎ.శ్రీనివాస్ , డి వై ఎస్ ఓ హనుమంతరావు, డి టి డి ఓ కమలాకర్ రెడ్డి ,మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహమ్మద్ ,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సుధాకర్ రెడ్డి, బి.సి.మైనార్టీ, ఎస్ టి హాస్టల్స్ విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విభిన్న ప్రతిభావంతులను ప్రోత్సహిద్దాం...




నరసాపురం. డిసెంబర్ 3 జనం రిపోర్టర్: దివ్యాంగులను చూసి జాలి చూపే బదులు వారు ఎంచుకున్న ఆశయాల సాధనకు ప్రతీ ఒక్కరూ ప్రోత్సహి ద్దామని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. మంగళవారం నరసాపురంలో జరిగిన అంతర్జాతీయ విభిన్న ప్రతిభావం తుల దినోత్సవ సభ నిర్వహించారు. ఈసభలో



పాల్గొన్న పలువురు వక్తలు మాట్లడతూ దివ్యాంగుల సమస్యలను పరిష్కరించడంలోనూ వారు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ సతీమణి సునీత, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు, బీజేపీ ఇన్చార్జ్ మేకల సతీష్, మున్సిపల్ చైర్ పర్సన్ బర్రి వెంకట రమణ, వైస్ చైర్మన్ కొత్తపల్లి నాని, పొన్నాల నాగబాబు, వలవలనాని, బందెల రవీంద్ర, కోటిపల్లి సురేష్, కోటిపల్లి వెంకటేశ్వర రావు, నిప్పులేటి తారకరామారావు, దివ్యాంగ సంఘ నాయకులు చిక్కాల వాసు, గౌరవ అధ్యక్షుడు అప్పారావు, కెవిఎన్ఆర్, బాలు, రాబర్ట్, బాష తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ లో హెచ్ పి గ్యాస్ ఇంటికి సప్లై చేస్తే గ్యాస్ అమౌంట్ కాకుండా అదనంగా 40 రూపాయలు చెల్లించాల్సిందే...!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 3 (జనం రిపోర్టర్): వికారాబాద్ మున్సిపల్ రెండో వార్డు ధన్నారం మూడు కిలోమీటర్ల దూరంలో మాత్రమే వుంది అయినా గ్యాస్ ఇంటికి సప్లై చేయడానికి అదనంగా 40 రూపాయలు వసూలు చేస్తున్నారు. 860 రూపాయలు బిల్లు వస్తే 900 రూపాయలు వసూలు చేస్తున్నారు. ఓ పక్క మహాలక్ష్మి పథకం కింద వచ్చే గ్యాస్ సబ్సిడీ రావడంలేదని ప్రజలు అంటుంటే దానికి తోడు అదనంగా వసూలు చేస్తున్నారు.అదనంగా ఎందుకు వసులు చేస్తున్నారు అని అడిగితె డెలివరీ ఛార్జింగ్ అని దబాయిస్తున్నారు 3 కిలోమీటర్లు దురానికి డెలివరీ చార్జీలు ఏంటి అని గ్యాస్ వినియోగదారులు మండిపడుతున్నారు. దయచేసి సంబంధిత అధికారులు ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## వర్షాలు తగ్గే వరకు వరి కోతలు వద్దు



చుండూరు /డిసెంబర్ 03, జనం రిపోర్టర్: వర్షాలు తగ్గేవరకు రైతులు వరి కోతలు చేయవద్దని చుండూరు మండల వ్యవసాయ అధికారి బి ఆదం బాబు అన్నారు. మంగళవారం అంబేద్కర్ నగర్, చుండూరు గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదం బాబు మాట్లాడుతూ రైతులు వరి కోతలను వర్షం తగ్గేంత వరకు ఆపాలని చెప్పారు. అదేవిధంగా కోత కోసి ఉంచిన ధాన్యాన్ని వర్షానికి తడవకుండా జాగ్రత్తగా నిల్వ చేసుకోవాలని సూచించారు. మండలంలోని ప్రతి ఒక్క రైతు సేవా కేంద్రం నందు ధాన్యం కొలుగోలు కేంద్రం ఏర్పాటు చేశామని, గోనె సంచులు కూడా ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం నందు అందుబాటులో ఉన్నాయని, కావున రైతులందరూ ఈ విషయాన్ని గమనించి వారి యొక్క ధాన్యాన్ని రైతు సేవా కేంద్రాల ద్వారా అమ్ముకోవచ్చునని తెలియజేశారు.

## జాతీయ స్థాయి రగ్బీ పోటీలకు టంగుటూరు విద్యార్థి



నందలూరు, డిసెంబర్ 3, జనం రిపోర్టర్ : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నవంబర్ 29,30 తేదీలలో గుంటూరు లో జరిగిన రగ్బీ అండర్ 17 రాష్ట్రస్థాయి పోటీలో మండలంలోని టంగుటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన జి. దిలీప్ కుమార్ అనే విద్యార్థి ఎంతో ప్రతిభ కనబరచి జాతీయ స్థాయి పోటీలకు స్టాండ్ బై నెంబర్ వన్ గా ఎంపిక అయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ ఎంపికైన విద్యార్థి డిసెంబర్ నెల 25 వ తేదీలో పాట్నాలో జరిగే జాతీయస్థాయి టోర్నమెంట్ లో పాల్గొంటారని అన్నారు. ఈ నేపథ్యంలో ఫిజికల్ డైరెక్టర్ గణేష్ బాబు, ఉపాధ్యాయులు చాంద్ భాషా,మస్తానయ్య, రమేష్ బాబు, లక్ష్మీనారాయణ రెడ్డి, మోహన్ రాజు,లక్ష్మీదేవి, శశికళ, రజిని, నాగార్జున, బాదుల్లా, ఉపాధ్యాయులు, జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థి ని ఉదయం ఘనంగా సన్మానించి, అభినందించారు.

## ఎన్ ఎం ఎం ఎస్ పరీక్ష విజయవంతం



నందలూరు, డిసెంబర్ 3, జనం రిపోర్టర్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కూల్ అసిస్టెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా రాజంపేట డివిజన్ పరిధిలోని మండలాల్లో (ఎన్ ఎం ఎం ఎస్) నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్ షిప్ నమూనా పరీక్షను విజయవంతంగా నిర్వహించడం జరిగిందని రాజంపేట డివిజన్ కన్వీనర్ షేక్ రౌఫ్ బాష తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ 200 మంది విద్యార్థులు, 15 మంది స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులు ఈ పరీక్షలకు హాజరు కావడం శుభపరిణామం అని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో 8 వ తరగతి చదువుతున్న గ్రామీణ ప్రాంత నిరుపేద ప్రతిభా వంతులైన విద్యార్థుల కోసం ప్రతి ఏటా కేంద్ర ప్రభుత్వం వారు ఈ పరీక్ష నిర్వహిస్తారని, ఇందులో ప్రతిభ కనబరిచిన వారికి 9 వ తరగతి నుండి ఇంటర్ వరకు 4 సంవత్సరాల పాటు ఏడాది కి 12000 రూపాయలు చొప్పున నగదు ప్రోత్సాహక బహుమతి ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. పరీక్షలకు హాజరైన విద్యార్థులకు బహుమతులను అందజేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట డివిజన్ పరిధిలోని స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులు గాడి శివశంకర రెడ్డి, రాజయ్య, ధర్మరాజు నాయక్,మల్లెల హరికృష్ణ,అబ్బు, సంజీవ ప్రసాద్,షేక్ షఫీవుల్ల, పుత్తా వెంకటేశ్వర్లు,ఆనంద్,శివరామకృష్ణ, సూరే క్రిష్ణయ్య,వారాల శ్రీనివాసులు,విద్యార్థులు, పాల్గొన్నారు.

## జనసేన పార్టీ బలోపేతనికి కృషి

### - యల్లటూరు శ్రీనివాస రాజు

### జనసేన పార్టీ లో 300 కుటుంబాలు చేరిక



నందలూరు, /డిసెంబర్ 03, జనం రిపోర్టర్: మండలం లోని లేబాక గ్రామంలో రాజంపేట పార్లమెంట్ జనసేన పార్టీ సమన్వయకర్త యల్లటూరు శ్రీనివాస రాజు సమక్షంలో నందలూరు మండల వైయస్సార్సీపి మండల కన్వీనర్ అన్నం నాగేంద్ర మూర్తి తో పాటు దాదాపు 300 కుటుంబాలు జనసేన పార్టీలో చేరడం జరిగినది. మంగళవారం నాడు జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులకు డప్పు వాయిద్యాలతో, బాణసంచ కలుస్తూ ఘన స్వాగతం పలికారు. పార్టీలో చేరిన వారందరికీ జనసేన పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరాజు మాట్లాడుతూ జనసేన పార్టీ విలువలు కలిగిన పార్టీ అని, అటువంటి పార్టీలో చేరే ప్రతి ఒక్కరికి సముచిత స్థానం ఉంటుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వంలో ఆయన పనితీరు ఏ విధంగా ఉందో నేడు ప్రతి ఒక్కరికి తెలిసిన విషయమేనని, అటువంటి నీతి, నిజాయితీ, పోరాట పటిమ కలిగిన నాయకత్వంలో మేము పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నామని, నేడు మీలాంటి నాయకత్వం కలిగిన వారు జనసేన పార్టీలో సభ్యులు అయినందుకు మాకు ఎంతో ఆనందంగా ఉందని, నేడు పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు. రానున్న రోజుల్లో జనసేన పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పనిచేయాలని, ఎవరికైనా ఎటువంటి సమస్య వచ్చిన పార్టీ ఎల్లవేళలా వారికి అండగా ఉంటుందని, మండల అభివృద్ధికి జనసేన పార్టీ కట్టుబడి ఉందన్నారు.



అనంతరం పార్టీలో చేరిన అన్నం నాగేంద్ర మూర్తి మాట్లాడుతూ పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలు నచ్చి జనసేన పార్టీలో చేరడం జరిగిందని, ముఖ్యంగా శ్రీనివాసరాజు నాయకత్వంలో జనసేన పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. నాతోపాటు వైసీపీ నుండి పలువురు మాజీ సర్పంచులు, నాయకులు దాదాపు 300 కుటుంబాలు జనసేన పార్టీ తీర్థం పుచ్చుకోవడం సంతోషంగా ఉందని పార్టీ లో చేరిన వారందరికీ అన్నివేళల అండగా ఉంటానని, మండలంలో పార్టీని మరింతగా బలోపేతం చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, రైల్వే కోడూరు జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఆలం రమేష్, మాజీ జెడ్పిటిసి యల్లటూరు శివరామరాజు, మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, ఉమ్మడి కడప జిల్లా పార్టీ కార్యక్రమాల కార్యదర్శి గురివి గారి వాసు, జనసేన వీర మహిళ రెడ్డి రాణి, ఏబీవీపీ రెడ్డి చర్ల శివ మరియు పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన జనసైనికులకు, నాయకులకు, వీర మహిళలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న మల్టీ జోన్-1 ఐజి చంద్రశేఖర్ రెడ్డి.....



రామగుండం/డిసెంబర్ 03, జనం రిపోర్టర్: ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర పర్యటన సందర్భంగా భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించిన మల్టీ జోన్-1 చంద్రశేఖర్ రెడ్డి సభా ప్రాంగణాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా, ఐజి సభా ప్రాంగణంలో భద్రతా ఏర్పాట్లు, వేదిక నిర్వహణ, విఐపీ ప్రాంతాల సమీక్ష నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో పోలీసు బందోబస్తు ఏర్పాటు పరిశీలించారు. విఐపీల కోసం ప్రత్యేక ప్రవేశ ద్వారాలు, ఇతర ఏర్పాట్లు పై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రధాన రహదారులు, వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యేక ప్రాంతాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రజల ఎలాంటి ఇబ్బంది లు కలగా కుండా, ఎలాంటి సంఘటనలు జరగకుండా భద్రత అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అధికారులకు సూచనలు జారీ చేశారు. పెద్దపల్లి డిసిపి చేతన ,రాజన్న సిరిసిల్ల ఎస్పీ అఖిల్ మహాజన్ , మెదక్ ఎస్పి ఉదయ్ కుమార్ రెడ్డి, మంచిర్యాల డిసిపి భాస్కర్ , కొమరం భీమ్ అసిఫాబాద్ ఎస్పీ శ్రీనివాస్, ఏసిపిలు పాల్గొన్నారు.

## గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చెయ్యాలి... అంబటి.




పొన్నూరు డిసెంబర్ 3. జనం రిపోర్టర్: గ్రామస్థాయి నుండి వైయస్సార్సీపీని బలోపేతం చేయవలసిన ఆవశ్యకత మన అందరి భుజస్కందాల పైన ఉందని పొన్నూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ పేర్కొన్నారు. మంగళవారం పొన్నూరు పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశంలో పాల్గొని ఆయన ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాబోవు రోజుల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ని గ్రామస్థాయి,మండల స్థాయి, నియోజకవర్గ స్థాయిల్లో పటిష్ట పరచాలని ఆదేశించిన దరిమిలా ప్రతి ఒక్క వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త, నాయకులు అందరూ కలిసి ఐకమత్యంగా ఉండి ప్రజల తరఫున పోరాటం చేయవలసిన బాధ్యత మనందరి పైన ఉందని అన్నారు. నియోజకవర్గస్థాయిలో పలు అనుబంధ విభాగాలకు సంబంధించినటువంటి పదవుల్లో మంచి క్రమశిక్షణ కలిగినటువంటి కార్యకర్తని ఎన్నుకోవాలని దానికి మనందరం కలిసి ఐకమత్యంగా ఉండి పార్టీని పునర్ నిర్మాణం చేయడంలో ప్రతి ఒక్క కార్యకర్త ,నాయకుడు పాలుపంచుకొని కలిసి మెలిసి పార్టీని బలోపేతం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు.



## పాస్టర్స్ ఫ్యామిలీ క్రిస్మస్

### ఏలేశ్వరం మండలం పాస్టర్ ఫ్యామిలీ క్రిస్మస్ వేడుకను పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ ఆధ్వర్యంలో



ఏలేశ్వరం, డిసెంబర్ 3, జనం రిపోర్టర్: స్థానిక వెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో ఏలేశ్వరం మండలం పాస్టర్స్ ఫ్యామిలీ క్రిస్మస్ వేడుకలను పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యురాలు వరుపుల సత్యప్రభ రాజా విచ్చేశారు. ఈ సందర్భంగా సత్య ప్రభ మాట్లాడుతూ ఈ ఫ్యామిలీ క్రిస్మస్ కు నన్ను పిలవడం చాలా సంతోషంగా ఉందని, క్రిస్మస్ అంటేనే శాంతికి ప్రేమకి నిదర్శనం అని ఆమె అన్నారు. అందరికీ ముందుగా ఆమె క్రిస్మస్ శు



భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ముఖ్య ప్రసంగికులు బి. జాన్ రత్నం మాట్లాడుతూ ఏసుక్రీస్తు జన్మించిన ముఖ్య ఉద్దేశాన్ని బట్టి ఆయన ప్రపంచాన్ని శాంతి కల్పించడానికి రక్షణ కల్పించడానికి వచ్చి ఉన్నాడని యేసు క్రీస్తు అందరికి దేవుడని, కులానికి,మతానికి చెందిన వ్యక్తి కాదని ఆయన సంబోధించారు. అంతేకాకుండా సర్వ మానవాళికి శాంతి సమాధానం ప్రేమ ఐక్యత కలిగి ఉండాలని ఆ ఉద్దేశాన్ని ఆయన ప్రకటించారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ వరుపుల తమ్మయ్య బాబు, ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి,కౌన్సిలర్లు అలమండ చలమయ్య,బోదిరెడ్డి గోపి,మూది నారాయణస్వామి, బద్రవరం ఎంపీటీసీ కొప్పుల బాబ్జి, ప్రముఖ ప్రసంగికులు పలివెల ప్రవీణ్ పాల్,పట్టణ ప్రముఖ వైద్యులు సఖిరెడ్డి విజయబాబు, వైద్యులు సౌమ్య, ఏలేశ్వరం మండలం పాస్టర్స్ ఫెలోషిప్ గౌరవ అధ్యక్షులు జాన్ విల్సన్ బాబు, ఫౌండర్ ఎస్ ఏ లేజా, కమిటీ ప్రెసిడెంట్ రెడ్డి ఆనందపాల్, వైస్ ప్రెసిడెంట్ కుంపట్ల పాల్ ప్రసాద్, సెక్రెటరీ సంపత్ ప్రభుదాస్, ట్రెజరర్ వాసా సామ్యేల్, జాయింట్ ట్రెజరర్ పల్లి నెల్సన్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పోతల రమేష్, వాసా లాజర్, కొముకూరు సమర్పణ, బత్తిన సునీత పాల్ తదితర మండల పాస్టర్స్ పాల్గొన్నారు.

## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్.....

### ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ట్రాఫిక్ అడ్వైజరి...

రామగుండం/డిసెంబర్ 03, జనం రిపోర్టర్: పెద్దపల్లి లో గ్రూప్ -4 అభ్యర్థులకు నియామక పత్రాల అందచేత, పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమాల నేపథ్యంలో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా సామాన్య ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ సమస్య కలగకూడదని, ప్రజల సౌకర్యార్థం ముందస్తుగా ట్రాఫిక్ డైవర్షన్స్ గురించి పోలీస్ వారి సూచనలు ఇవ్వడం జరుగుతుంది. మంగళవారం అనగా ఈ రోజు ఉదయం నుండి



ట్రాఫిక్ డైవర్షన్స్ ఏర్పాటు చేయడం జరుగుతుంది ప్రజలందరూ సహకరించగలరని విజ్ఞప్తి చేశారు. 10 గంటల నుండి ముఖ్యమంత్రి పర్యటన ముగింపు వరకు ప్రజలు కింద తెలిపిన ఇతర ప్రత్యామ్నాయ రవాణా మార్గాలు చూసుకోవాలని పోలీస్ వారి సూచన.

ట్రాఫిక్ డైవరషన్ లు.. రామగుండం నుండి కరీంనగర్ వైపు వెళ్ళు అన్ని వాహనాలు ధర్మారం-%ఠ% రోడ్(బసంత్ నగర్) ద్వారా కుక్కలగూడూరు, రాజారాంపల్లి, ధర్మారం, చొప్పదండి ద్వారా కరీంనగర్ వైపు వెళ్ళాలి. మంథని వైపు నుండి కరీంనగర్ వైపు వెళ్ళు భారీ వాహనాలు అప్పన్నపేట, ధర్మారం- ఎక్స్ రోడ్(బసంత్ నగర్) ద్వారా కుక్కలగూడూరు, రాజారాంపల్లి, ధర్మారం, చొప్పదండి ద్వారా కరీంనగర్ వైపు వెళ్ళాలి. మంథని వైపు నుండి కరీంనగర్ వైపు వెళ్ళు 4 వీలర్లు అప్పన్నపేట నుండి ఎడమ వైపు తీసుకుని బొంపల్లి, దొంగతుర్తి, ధర్మారం, చొప్పదండి ద్వారా కరీంనగర్ వైపు వెళ్ళాలి. కరీంనగర్ నుండి రామగుండం, మంథనివైపు వెళ్ళు భారీ వాహనాలు ముగ్దుంపూర్-ఎక్స్ రోడ్ నుండి కరీంనగర్-లక్సెట్టిపేట రోడ్ ద్వారా చొప్పదండి, ధర్మారం, రాజారాంపల్లి వద్ద కుడి వైపు తీసుకుని కుక్కలగూడూర్, ధర్మారం-ఎక్స్ రోడ్ ద్వారా రాజీవ్ రహదారి (కరీంనగర్-రామగుండం) కు చేరుకుని రామగుండం, మంథనివైపు వెళ్ళాలి. కరీంనగర్ నుండి పెద్దపల్లి, రామగుండం వైపు వచ్చే 4 వీలర్ లు సుల్తానాబాద్ మండలం నారాయణపూర్-%ముఇ% రోడ్ నుండి నారాయణపూర్, కోదురుపాక, నిమ్మనపల్లి, పెద్దపల్లి సాగర్ రోడ్ , జూనియర్ కాలేజ్ రోడ్(మూన్ గార్డెన్ రోడ్), అయ్యప్ప జంక్షన్ ద్వారా రామగుండం,మంథని వైపు వెళ్లవచ్చు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా కార్యక్రమాలు చేసిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని, రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ హెచ్చరించారు. చట్టవ్యతిరేక, ప్రజా శాంతి కి, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదన్నారు. ఎలాంటి సంఘటనలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణం ఉండాలని అన్ని వర్గాల ప్రజలు శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా పోలీసులతో సహకరించాలని సిపి కోరారు.

## రక్షణ చర్యల వైఫల్యం వల్లే 7.ఎల్.ఇ.పి లో ప్రమాదం....

### ప్రమాదానికి కారకులైన అధికారుల పై చర్యలు తీసుకోవాలి.....

### గుర్తింపు సంఘం ఏఐటీయుసి ఉప ప్రధాన కార్యదర్శి వై.వి.రావు డిమాండ్....



రామగుండం /డిసెంబర్ 03, జనం రిపోర్టర్: సింగరేణి ఆర్జీ టూ ఏరియా లోని జిడికే 7.ఎల్.ఇ.పి లో మంగళవారం జరిగిన ఇసుక బంకర్ ప్రమాదం లో హెడ్ ఓవర్ మెన్ సత్యనారాయణ రక్షణ చర్యల వైఫల్యం వల్లే మృతి చెందాడని, అధికారుల నిర్లక్ష్యం చేయడం వల్ల ఇట్టి ప్రమాదం జరిగిందని, ప్రమాదానికి కారకులైన అధికారుల పై చర్యలు తీసుకోవాలని గుర్తింపు సంఘం (సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్) ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి వై.వి.రావు డిమాండ్ చేశారు. మంగళవారం గోదావరిఖని సెవెన్ ఎల్ ఇ పి లో జరిగిన బంకర్ ప్రమాదం లో హెడ్ ఓవర్ మెన్ మృతి చెందారన్న విషయం తెలిసిన వెంటనే ఆయన గని వద్దకు వెళ్ళి ప్రమాదం వివరాలు తెలుసుకుని అనంతరం ఆయన మాట్లాడుతూ.. సింగరేణి లో టెక్నాలజీ మారినా గనుల్లో ఇంకా ప్రమాదాలు జరగడం అధికారులు, కార్మికులు మృతి చెందడం విచారకరమని, మూసి వేసిన గనిని తెరిపించే సమయం లో అధికారులు సరైన రక్షణ చర్యలు చేపట్టలేదని, రక్షణ పరికరాలు తీసుకోవాలని, జాగ్రత్తలు పనులు చేపట్టే విషయం లో అధికారుల నిర్లక్ష్యం ఉందని ఆయన ఆరోపించారు. సింగరేణి లో గత కొన్ని సంవత్సరాలుగా వివిధ గనుల్లో అధికారులు మరణించడం బాధాకరమని, యాజమాన్యం సరైన రక్షణ చర్యలు చేపట్టక మూలంగా ఇట్టి ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే సెవెన్ ఎల్ ఇ పి లో ఇసుక బంకర్ ప్రమాదం లో హెడ్ ఓవర్ మెన్ సత్యనారాయణ మృతి చెందారని ఆయన ఆరోపించారు. సత్యనారాయణ మృతి కి కారకులైన అధికారుల పై యాజమాన్యం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా సత్యనారాయణ మృతి కి ఏఐటియుసి సంతాపం వ్యక్తం చేస్తుందని, వారి కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం ఏఐటీయుసి ఆర్జీ వన్, టూ, త్రీ బ్రాంచి కార్యదర్శులు ఆరేల్లి పోషం, జీగురు రవిందర్, ఎం.రాంచంద్రా రెడ్డి, నాయకులు మాదన మహేష్, రంగు శ్రీనివాస్, అన్నారావు, శ్యాంసన్, గొడిశల నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి పర్యావరణ పరిరక్షణ

### పరిరక్షణ సమితి అధ్యక్షుడు డాక్టర్ ఎస్. విజయబాబు పిలుపునిచ్చారు

ఏలేశ్వరం, డిసెంబర్ 3,జనం రిపోర్టర్: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపవచ్చు అని ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సమితి అధ్యక్షుడు డాక్టర్ ఎస్ విజయబాబు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన స్థానిక తాసిల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న నంది వీధిరోడ్డు, నంది విగ్రహం దగ్గర నుండి మెయిన్ రోడ్ వరకు రిటైర్డ్ తాసిల్దార్ కర్రోతు సత్యనారాయణ ఆర్థిక సహకారంతో 25 మొక్కలను సంఘ సభ్యుల ఆధ్వర్యంలో నాటారు. ప్రతి మొక్కకు ఐరన్ సెక్యూరిటీ గార్డ్ లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ విజయబాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ పరిసరాల్లో మొక్కలు నాటడంతో పాటు అవి పెరిగి పెద్ద అయ్యే వరకు ప్రత్యేక శ్రద్ధను తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమములో సంఘం ఉపాధ్యక్షులు అనుసూరి నాగేశ్వరరావు, కార్యదర్శి గోళ్ల నాగేశ్వరరావు, కోశాధికారి కోట శ్రీనివాస చక్రవర్తి, జాయింట్ సెక్రెటరీ తిరగట్టి సత్యనారాయణ, రౌతు సహదేవుడు, చిదంబరం, నిత్యానందం, పెచ్చెట్టి కృష్ణ ,నూతన సభ్యులు వెల్లంపల్లి రాజా, తాళ్లూరు గొల్లాజి తదితరులు ఉన్నారు.

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక
బుధవారం - 04 - డిసెంబర్ - 2024




## మౌళికకు న్యాయం జరిగే వరకూ పోరాటం

పొన్నూరు నవంబరు 3. జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా, పొన్నూరు మౌళికకు న్యాయం జరిగే వరకూ పోరాటం తప్పదని జనసేన పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ బోయిన పార్వతీ నాయుడు వెల్లడించారు. గుంటూరు జిల్లా పొన్నూరు మండలం ఆరెమండ గ్రామంలో 11 రోజుల నుండి భర్త ఇంటిముందు ఆందోళన చేసిన నేపథ్యంలో ఆమె బాధిత మహిళ మౌళికను మంగళవారం పరామర్శించి మాట్లాడారు. స్థానిక పోలీసులు చొరవ తీసుకొని మౌళికకు న్యాయం చేయాలన్నారు.

## ములుకుదురు సర్పంచిని పరామర్శించిన అంబటి



పొన్నూరు డిసెంబర్ 3 జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పొన్నూరు మండలం ములుకుదురు గ్రామ సర్పంచ్ కందుల సుబ్బారావు ఇటీవల అనారోగ్యానికి గురయ్యాడు. విషయం తెలుసుకున్న పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ మంగళవారం ములు కుదురు గ్రామంలోని సుబ్బారావు ఇంటికి వెళ్లి అంబటి పరామర్శించారు. త్వరలో కోలుకొని ప్రజాసేవతో పాటు పార్టీ సేవలో పాల్గొనాలని ఆయన ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని ధైర్యం నింపారు. వైయస్సార్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిల్లో మెరుగైన వైద్యచికిత్సలు అందించాలి:పిఓ కట్టా సింహాచలం



రాజవొమ్మంగి,రంపచోడవరం,వై. రామవరం, గంగవరం, డిసెంబర్ 3 జనం రిపోర్టర్:ఏజెన్సీలోని ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చిన రోగులకు వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించి ఆయా వ్యాధులకు ఉచిత మందులు అందజేయాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం రాజవొమ్మంగి మండలం జడ్డంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాని, వై. రామవరం గ్రామంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సి హెచ్ సి ) వై రామవరం మండలం పి.ఎర్రగొండ గ్రామంలో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ను, గిరిజన సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలను, గంగవరం మండలంలోని కొత్తాడ గ్రామంలో గోకులం షెడ్లను రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం వారితోపాటు, అసిస్టెంట్ కలెక్టర్ భావన పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ జడ్డంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా ఎప్పటికప్పుడు వివిధ రకాలైన మందులు అందుబాటులో ఉంచి అదేవిధంగా ఆసుపత్రులకు వచ్చిన రోగులకు వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించి ఆయా వ్యాధులకు ఉచిత మందులు అందజేయాలని సంబంధిత వైద్యాధికారులను ఆయన ఆదేశించారు. అదేవిధంగా వై. రామవరం గ్రామంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను పరిశీలించి ఈ సిహెచ్సి లో ఎంతమంది వైద్యాధికారులున్నది ఎంతమంది సిబ్బంది ఉన్నది ప్రతిరోజు ఈఆసుపత్రికి ఏ ఏ వ్యాధులతో వచ్చుచున్నది అదేవిధంగా ఎంతమంది గర్భిణీ స్త్రీలు ఉన్నది ఆయన ఆరా తీశారు. అదేవిధంగా రోగులకు ఏ విధంగా వైద్య సేవలు అందించుచున్నది ఆస్పత్రికి వచ్చిన రోగులను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్ట్ అధికారి వారు, అసిస్టెంట్ కలెక్టర్ వారు బీపీ షుగర్ టెస్టులు చేయించుకున్నారు. అదేవిధంగా పి.ఎర్రగొండ గ్రామంలో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ భవన పనులు, సిబ్బందికి సంబంధించిన క్వాటర్స్ పనులు పరిశీలించారు. ఈ భవన పనులు వేగవంతంగా క్వాలిటీతో పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిధంగా బాలికల గురుకుల పాఠశాలను పరిశీలించి విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఉపాధ్యాయులు పాటలు చెప్పాలని అదేవిధంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం మెనూ అమలు చేయాలని అదేవిధంగా విద్యార్థులకు ఎవరికైనా అనారోగ్యంగా ఉన్న ఎడల వెంటనే ఆసుపత్రికి తీసుకొని వెళ్లి వైద్యం చేయించాలని సంబంధిత అధికారులను ప్రాజెక్ట్ అధికారి ఆదేశించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు చెప్పిన పాఠాలు అర్థమవుతున్నది లేనిది విద్యార్థులను ప్రాజెక్ట్ అధికారి అడిగి తెలుసుకున్నారు. గంగవరం మండలం కొత్తాడ గ్రామంలో గోకులం షెడ్ను ప్రాజెక్ట్ అధికారి, అసిస్టెంట్ కలెక్టర్ పరిశీలించారు. ప్రాజెక్ట్ అధికారి వారి వెంట గిరిజన సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఐ. శ్రీనివాసరావు,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగరాజు,ప్రిన్సిపాల్ పి. రామకృష్ణ, భైరవ పాల్గొన్నారు.



## ఈనెల 8వ తేదీన ఏకపాత్రాభినయ పోటీలు. ఆరేటి



పొన్నూరు డిసెంబర్ 3. జనం రిపోర్టర్: భారత కమ్యూనిస్టు పార్టీ భారత దేశం లో 1925సం. డిసెంబరు 26న స్థాపించడం జరిగిందని 2024సం. డిసెంబరు 26వ తేదీకి 100 సంవత్సరాలవుతున్న సందర్భముగా ఆంధ్ర ప్రదేశ్ ప్రజా నాట్యమండలి, అభ్యుదయ రచయితల సంఘం, అఖిల భారత యువజన సమాఖ్య, అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐటియుసి ఆధ్వర్యములో ఈనెల 8వ తేదీన గుంటూరు క్రొత్త పేట లోని %జూ×% కార్యాలయంలో ఉదయం 9 గ పాటలు, ఏ కపాత్రాభినయపోటీలు నిర్వహించటం జరుగుతుందని ఆంధ్ర ప్రదేశ్ ప్రజా నాట్యమండలి గుంటూరు జిల్లా కార్యదర్శి అరేటి రామారావు అన్నారు. మంగళవారం సిపిఐ పార్టీల కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. కళలు , సాహిత్యం పట్ల అభిరుచి కలిగిన యువతను ప్రోత్సహించేందుకు నిర్వహించే ఈ పోటీల్లో పాల్గొన్న వలసినదిగా యువ కళా కారులను కోరారు. పాటలు,ఏ కపాత్రాభి నయము లో ప్రథమ బహుమతి రు/3000 లు, ద్వితీయ బహుమతి రు/2000.లు తృతీయ బహుమతి రూ1000/లు గా నిర్ణయించటం జరిగింది అని అన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన వారు డిసెంబరు 16,17 తేదీలలో విజయవాడలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలోపాల్గొను టకు ఎంపిక చేయటం జరుగుతుందని అన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా జరిగే ఈ పోటీలలో ఉత్సాహవంతులైనకళాకారులు పాల్గొనాల్సిందిగా కోరారు. ఈకార్యక్రమంలో గేయరచయి త దేవరకొండ శ్రీనివాస్ గాయకులు ఘంటా. రాజేంద్ర కుమార్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# గత పాలకుల నిర్లక్ష్యంతో చీకట్లు నిండిన రామగుండం.....

### స్వశక్తి మహిళా సంఘాల ద్వారా సౌర విద్యుత్ ప్లాంట్ లను ఏర్పాటు....

### - ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్...



రామగుండం/డిసెంబర్ 03, జనం రిపోర్టర్: గత పాలకుల నిర్లక్ష్యంతో చీకట్లు నిండిన రామగుండం నగరంలో కొత్త విద్యుత్ ప్రాజెక్ట్ లతో వెలుగులు నింపే ప్రయత్నం చేస్తున్నామని, రామగుండం శాసన సభ్యులు ఎం . ఎస్. రాజ్ ఠాకూర్ అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి ఏడాది పాలన పూర్తి కావస్తున్న నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో కార్యాలయ ఆవరణలో మంగళ వారం అర్బన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాలకు ముఖ్య అతిధిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ... బొందల గడ్డగా మారిన రామగుండం నగరానికి పునర్వైభవం తీసుకువచ్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, జిల్లా మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. త్వరలో ప్రారంభం కానున్న 3 %ఖ% 800 మెగా వాట్ల విద్యుత్ ప్రాజెక్ట్ తో పాటు స్వశక్తి మహిళా సంఘాల ద్వారా సౌర విద్యుత్ ప్లాంట్ లను కూడా ఏర్పాటు చేయించనున్నట్లు తెలిపారు. సుమారు 30 వేల కోట్లతో కొత్త విద్యుత్ ప్రాజెక్ట్ లు ఏర్పాటు చేయించి 40 వేల మందికి స్థానికంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలను పెంపొందించే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. పాడు పడిన క్వార్టర్ లను తొలగించి షాపింగ్ కాంప్లెక్స్ లు నిర్మించి, తక్కువ అద్దెతో చిరువ్యాపారులకు ఇప్పించే ప్రయత్నం చేస్తుంటే గిట్టని వారు రాద్ధాంతం చేస్తున్నారని అన్నారు. రోడ్ల విస్తరణలో ఏ ఒక్క పేద వాడికి నష్టం జరగదని అన్నారు. రామగుండం లోని స్వశక్తి మహిళలను బడావ్యాపార వేత్తలుగా తీర్చిదిద్దడానికి బ్యాంకర్ల సహకారంతో, సబ్సిడీ రుణాలు మంజూరు చేయిస్తున్నట్లు తెలిపారు.స్వశక్తి మహిళలకు ప్రమాద బీమా , ఋణ భీమా కల్పిస్తున్నట్లు తెలిపారు. ఏడాది పాలనలో తమ ప్రభుత్వం హామీ ఇచ్చిన గృహ జ్యోతి , మహా లక్ష్మీ వంటి ఆరు గ్యారంటీలతో పాటు ఋణ మాఫీ , సన్న వరికి బోనస్ , , 835 కోట్ల సి ఎం రిలీఫ్ ఫండ్ ఇలా అనేక సంక్షేమ కార్యక్రమాలు , అభివృద్ధి పనులు అమలు చేస్తున్నదని అన్నారు. ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా బుధవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న బహిరంగ సభకు భారీ ఎత్తున తరలివచ్చి ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలపాలని అన్నారు. రామగుండం నగర మేయర్ బంగి అనిల్ కుమార్ మాట్లాడుతూ... రామగుండం నగరంలో ఈ ఒక్క ఏడాది లోనే మునుపెన్నడూ లేనంత అభివృద్ధి జరిగిందని అన్నారు. శాసన సభ్యుడిగా ఎం.ఎస్.రాజ్ ఠాకూర్ ఎన్నికైన వెంటనే సుమారు రూ 250 కోట్ల రూపాయల నిధులు ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించడంతో నగరంలో అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నాయని అన్నారు. ఎమ్మెల్యే చొరవతో నర్సింగ్ కళాశాల ప్రారంభం అయిందని అన్నారు. ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా బుధవారం పెద్దపల్లిలో నిర్వహించే ముఖ్యమంత్రి సభకు భారీ ఎత్తున తరలివచ్చి శు భాకాంక్షలు తెలపాలని కోరారు. ఈ సందర్భంగా స్వశక్తి సంఘాలకు స్త్రీ నిధి ద్వారా మంజూరైన ఒక కోటి రూపాయలు , బ్యాంక్ లింకేజ్ ద్వారా రూ 4 .10 కోట్ల రూపాయల విలువైన చెక్కులను ను ఎమ్మెల్యే చేతుల మీదుగా లబ్దిదారులకు పంపిణీ చేశారు. మహిళా సమాఖ్యలకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకోవడానికి 45 టాబ్ లను అందజేశారు. పద్నాలుగు మంది ఉత్తమ పారిశుద్ధ్య కార్మికులకు శాలువా కప్పి జ్ఞాపిక ప్రదానం చేశారు. పారిశుద్ధ్య సిబ్బందికి వ్యక్తిగత రక్షణ కిట్ లను పంపిణీ చేశారు. రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో ఉన్న అన్ని పట్టణ ఆరోగ్య కేంద్రాలు ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు , బస్తీ దవాఖాన ల వైద్యులు , సిబ్బంది ఆద్వర్యంలో వైద్య శిబిరాలు నిర్వహించి ఉచిత వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ముగ్గుల పోటీలలో భాగంగా మహిళలు వేసిన రంగవల్లులు అలరించాయి. తెలంగాణ సాంస్కృతిక సారధి కళా బృందాల ఆద్వర్యంలో నిర్వహించిన ఆటా పాట ఆకట్టుకుంది. మెప్మా స్వశక్తి మహిళలు సాంస్కృతిక కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. పలువురు స్వశక్తి మహిళలు వివిధ స్టాళ్లలో తాము తయారు చేసిన తినుబండారాలు , తయారు చేసిన వస్తువులతో ప్రదర్శన నిర్వహించారు. ఎమ్మెల్యే , మేయర్ అన్ని స్టాల్ లను సందర్శించి వారిని అభినందించారు. కార్యక్రమానికి హాజరైన వారందరికీ నగర పాలక సంస్థ భోజన వసతి కల్పించింది . ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కార్పొరేటర్లు మహంకాళి స్వామి , బొంతల రాజేష్ , కొలిపాక సుజాత , బాల రాజ్ కుమార్ నాయకులు పాతపెల్లి ఎల్లయ్య , పొన్నం లక్ష్మణ్ , గణముక్కుల తిరుపతి , మెప్మా డిస్ట్రిక్ట్ మిషన్ కో ఆర్డినేటర్ సతీష్ బాబు , స్త్రీ నిధి రీజనల్ మేనేజర్ దుర్గా ప్రసాద్ , మేనేజర్ రాజారావు నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ రాజలింగు , ఎగ్జామినర్ సంతోష్ కుమార్ , ఎస్ ఇ శివానంద్ , డి ఇ లు హన్మంతు నాయక్ , జమీల్ , ఎ ఇ మీర్ , సీనియర్ అసిస్టెంట్ పబ్బాల శ్రీనివాస్, సానిటరీ ఇన్స్పెక్టర్ లు నాగ భూషణం , సునీల్ రాథోడ్ , ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్ , మెప్మా టి ఎం సి ఊర్మిళ , సి ఓ లు , ఆర్ పి లు , మహిళా సమాఖ్యలు , స్వశక్తి మహిళా సంఘాల ప్రతినిధులు , నగర పాలక సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.





## ఏపీ కాంగ్రెస్ సెక్రటరీ జక్కా శ్రీనువాస్ ప్రథమ వర్థంతి




పొన్నూరు డిసెంబర్ 3. జనం రిపోర్టర్: ఏపీ కాంగ్రెస్ సెక్రటరీ, కసుకర్రు గ్రామ మాజీ సర్పంచ్, నిడుబ్రోలు- జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల 81- 82 పూర్వ విద్యార్థుల గ్రూపు సృష్టికర్త కీ.శే.జక్కా శ్రీనివాస్ ప్రథమ వర్ధంతి సందర్భంగా గ్రూపు సభ్యులు కొందరు సహకారంతో పొన్నూరు విద్యానగర్, కసుకర్రు లో గల వృద్ధుల ఆశ్రమంలో ఆహారము, దుప్పట్లు పంపిణీ మంగళవారం చేశారు. ఈ కార్యక్రమంలో 81-82 బ్యాచ్ మేట్స్ ఏమినేని బ్రహ్మం, కరిముల్లా,గౌస్, కరిముల్లా బేగ్, చెక్క శ్రీనివాసరావు, మామిళ్ళపల్లి శ్రీనివాసరావు, కాకుమాను లాజర్ బాబు, కనికచర్ల వెంకటేశ్వరరావు (పొడి), తుమ్మల ప్రశాంత రాజు మరికొందరు పాల్గొన్నారు.

## నవాబుపేట మండల పరిధిలో జోరుగా ఎర్ర మట్టి దంద..!!

### రాత్రి 10..అయితే రాజ్యమే మాదంటున్న ట్రాక్టర్లు, టిపర్ల దళారులు..!!

### అనుమతులు లేకుండా మైనింగ్ తవ్వితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు....!!

### నల్గొండ అడిషనల్ ఎస్పీ రాములు నాయక్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ డిసెంబర్ 3 (జనం రిపోర్టర్): మండలం నుంచి అనుమతులు లేకుండా ఎర్రమట్టి తరలింపు జోరుగా కొనసాగుతున్నదినే సమాచారంతో ఎంక్వయిరీ చేస్తున్నామని నల్గొండ జిల్లా అడిషనల్ ఎస్పీ రాములు నాయక్ అన్నారు. వికారాబాద్ జిల్లా నవాబుపేట మండలంలోని పలు గ్రామాలలో ఎర్రమట్టి దందా జోరుగా కొనసాగుతుందని ఇటీవల నవాబుపేట్ పోలీస్ స్టేషన్ ను ఐజి



సత్యనారాయణ, ఎస్పీ కె. నారాయణరెడ్డి ఐపీఎస్ విజిట్ చేసినప్పుడు ఐజి గారి దృష్టికి వచ్చిందనితెలిపారు. ఐజి సత్యనారాయణ ఆదేశాలతో అర్కాతల,వట్టిమీనపల్లి,మీనపల్లి కలాన్, గేట్ వనంపల్లి, మాదారం,యావపూర్,పుల్ మామిడి,చిట్టి గిద్ద, గ్రామాలలో ఎంక్వయిరీ చేస్తున్నామని అన్నారు. మొదటి రోజు చిట్టి గిద్ద,ఆర్కతల, యావపూర్ గ్రామాలలో మాజీ సర్పంచులు,గ్రామ కార్యదర్శులను,గ్రామ పోలీసులతో కలిపి 14 మందిని మిర్యాలగూడ టౌన్ సిఐ నాగార్జునతో కలిసి ఎంక్వయిరీ చేశామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అనుమతులు లేకుండా మైనింగ్ నడుస్తుందా లేదా అనే కోణంలో క్షేత్రస్థాయిలో ఎంక్వైరీ చేస్తున్నామని ఇంకా విచారణ కొనసాగిస్తామని అన్నారు.

## చేబ్రోలులో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం



పొన్నూరు డిసెంబర్ 3. జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా చేబ్రోలు గ్రామంలోని భవిత కేంద్రంలో మంగళవారం ప్రపంచ దివ్యంగుల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.చేబ్రోలు మండల విద్యాశాఖాధికారి రాయల సుబ్బారావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలను ఉపాధ్యాయులు, తల్లితండ్రులు ఓర్పుతో సంయమనంతో వారిని అర్థం చేసుకొని శిక్షణను ఇస్తే వారిలో ఆత్మస్థైర్యాన్ని పెంపోదించి వారిని సాధారణ పిల్లలతో కలిపి విద్యానభ్యసించే స్థాయికి తీసుకురావొచ్చని తెలిపారు. పిల్లల వారి ఉన్నతికి కృషిచేస్తోన్న భవిత కేంద్రం ఉపాధ్యాయులు అనురాధ, రాజేష్ లను ఎంఈఓ రాయల సుబ్బారావు ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులను ప్రధానం చేశారు. తల్లిదండ్రులు, చిన్నారులు , భవితా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## వికలాంగుల సంక్షేమం కోసం కృషి చేసింది కేసీఆరే.

### కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదైనా వికలాంగులకే చేసిందేమీ లేదు.

### మనోధైర్యంతో ప్రపంచాన్ని జయించే సత్తా ఉంద.

### ఎంతో మంది ఆదర్శంగా నిలుస్తున్నారు.

### ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా వారితో కలిసి కేక్ కట్ చేసిన ఎమ్మెల్సీ కవిత.

### శేరిలింగంపల్లి వికలాంగులకు నూతన వస్త్రాలు అందజేత.

### రవీందర్ యాదవ్ పేదల కోసం అహర్నిషలు శ్రమిస్తున్నారు -ఎమ్మెల్సీ కవిత.

### కేసీఆర్ ఉంటేనే వికలాంగులకు భరోసా -రవీందర్ యాదవ్.



రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, డిసెంబర్ 03, (జనం రిపోర్టర్): వికలాంగులకు అండగా నిలిచి ఆదుకుంది భారాస అధినేత కేసీఆర్ మాత్రమేనని ఆ పార్టీ ఎమ్మెల్సీ కవిత అన్నారు. అధికారంలోకి రాగానే రూ. 3000 పింఛన్ ను ఇవ్వడంతో పాటు దాన్ని పెంచిన ఘనత కూడా కేసీఆర్ దేనని వెల్లడించారు. ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి వికలాంగులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం వారికి నూతన వస్త్రాలను అందించారు. ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ ను ఎమ్మెల్సీ కవిత కొనియాడారు. సామాన్యుల కోసం, పేద ప్రజల అభ్యున్నతి కోసం రవీందర్ యాదవ్ నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. వికలాంగులను కాంగ్రెస్ పార్టీ విస్మరించిందని చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చలేదన్నారు. దివ్యాంగుల సంక్షేమాన్ని చేసి చూపించింది కేవలం కేసీఆర్ మాత్రమేనన్నారు. వికలాంగులు అన్నింట్లోనూ రాణించాలన్నారు. మనోధైర్యంతో ప్రపంచాన్ని జయించే శక్తి వికలాంగులకు ఉందని, ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో సాధించిన ఘనతలు ఉన్నాయని గుర్తు చేశారు. భారాస పేదల పక్షాన నిలవడమే కాకుండా కంటికి రెప్పలా కాపాడుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ తో పాటు శేరిలింగంపల్లి నుంచి తరలి వచ్చిన నేతలు, పలువురు వికలాంగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. వికలాంగులు అన్నింట్లో రాణించాలని, మనోధైర్యంతో ప్రపంచాన్ని జయించే సత్తా ఉందని చెప్పారు. భారాస అధికారంలోకి రాగానే వికలాంగుల సంక్షేమం కోసం పలు కీలక నిర్ణయాలతో కేసీఆర్ అండగా నిలుస్తారని ధీమా వ్యక్తం చేశారు..

# మోడీ మౌనం వీడాలి

## అదానీ వ్యవహారంపై జెపిసి విచారణ

### ఇండియా బ్లాక్ నేతల డిమాండ్




న్యూఢిల్లీ : సౌర విద్యుత్ ప్రాజెక్టు కోసం భారత్‌లోని వివిధ రాష్ట్రాల్లోని ప్రభుత్వ పెద్దలకు అదానీ గ్రూపు భారీగా ముడుపులు ముట్టజెప్పిందని అమెరికా కోర్టులో కేసు నమోదైంది. అదానీ వ్యవహారంపై గత ఆరు రోజులుగా పార్లమెంటు ఉభయ సభలు దద్దరిల్లుతున్నాయి. ప్రతిపక్షపార్టీ ఎంపీలు అదానీ వ్యవహారంపై నిగ్గుతేల్చాలని చర్చకు పట్టుబడుతున్నా.. కేంద్ర ప్రభుత్వం మాత్రం మొగ్గుచూపడం లేదు. ఈ నేపథ్యంలో మంగళవారం ఇండియా బ్లాక్ నేతలు పార్లమెంటు వెలుపల అదానీపై వచ్చిన ఆరోపణలపై జెపిసి (జాయింట్ పార్లమెంటరీ కమిటీ) చేత విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ నిరసన చేశారు. లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీతోపాటు, పలువురు పార్టీ నేతల ఎంపీలు మోడీ అదానీలు ఇద్దరూ ఒక్కటే ( 'మోడీ –అదానీ ఆర్ వన్!) అని రాసిన బ్యానర్‌ను పట్టుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ నిరసన తెలిపిన ఫొటోలను ఫేస్‌బుక్‌లో పోస్టు చేసి.. 'కోట్లాది అదానీల నుండి ఎవరు ప్రయోజనం పొందుతారు? మోడీజీ' అన్ని ప్రశ్నిస్తూ నిరసన చేస్తున్నారు' అని రాసుకొచ్చారు. కాగా, ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ మీడియాతో మాట్లాడుతూ.. 'మోడీ ప్రభుత్వ పాలనకు అదానీ వ్యవహారం ఓ స్పష్టమైన సంకేతం. వారి విధానాలకు దేశవ్యాప్తంగా వ్యతిరేకత వచ్చింది. ఏది ఏమైనా అదానీ అభియోగాలపై ప్రభుత్వం స్పందించాలని ఈరోజు పార్లమెంటు సమావేశాలకు వెళ్లబోయే ముందే మేము నిరసన చేశాము' అని ఆయన అన్నారు. ఇక 'అదానీ కుంభకోణం, మణిపూర్, సంభాల్ వంటి ఘటనలపై సభలో చర్చ జరగాలని పట్టుబట్టాం. దానికోసం 267 నోటీసులు ఇచ్చాము. ప్రజా సమస్యలపై చర్చించేందుకు మా ప్రయత్నాలు మేం చేశాం. కానీ సభ జరగడం లేదు. అందుకే ప్రజానుకూల సమస్యలను లేవనెత్తడానికి మేము నిరసన చేశాము' అని సిపిఐ ఎంపి పి సంతోష్‌కుమార్ మీడియాకు తెలిపారు.

## తుఫాను బాధితులను ఆదుకుంటాం : స్టాలిన్‌కు మోడీ ఫోన్



న్యూఢిల్లీ : ఫెంగల్ తుఫాను తమిళనాడుని అతలాకుతలం చేసింది. ఈ తుఫాను వల్ల 14 జిల్లాల్లో 1.5 కోట్ల మంది ప్రజలపై ప్రభావం చూపిందని, 2.11 లక్షల హెక్టార్లలో పంట నష్టం జరిగిందని, మౌలిక వసతులు పూర్తిగా దెబ్బతిన్నాయని వీటి పునరుద్ధరణకు పునరావాసాల పనుల కోసం నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫండ్ (ఎన్‌డిఆర్ఎఫ్) నుండి రెండు వేల కోట్ల రూపాయలను విడుదల చేయాలని ప్రధాని నరేంద్ర మోడీని తమిళనాడు సిఎం స్టాలిన్ కోరారు. ఆయన మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. ఈ తుఫాను వల్ల జరిగిన నష్టాన్ని సమగ్రంగా అంచనా వేయడానికి కేంద్ర బృందాన్ని నియమించాలని స్టాలిన్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోడీ మంగళవారం తమిళనాడు సిఎం ఎం.కె స్టాలిన్‌కు ఫోన్ చేశారు. ఫెంగల్ తుఫాను వల్ల నష్టపోయిన తమిళనాడుకు అన్నివిధాలా సాయం అందిస్తామని మోడీ స్టాలిన్‌కు హామీ ఇచ్చారు. కాగా, భారీ వర్షాల కారణంగా తమిళనాడులోని నీలగిరి జిల్లాలోని అన్ని పాఠశాలనను మూసివేస్తున్నట్లు ఆ జిల్లా మెజిస్ట్రేట్ లక్ష్మీ భవ్య మంగళవారం తెలిపారు.ు

## రాజీ ఎలా చేసుకున్నారు

### హెూంమంత్రి అనితపై చెక్‌బౌన్స్ కేసులో హైకోర్టు




అమరావతి : తనపై నమోదైన చెక్‌బౌన్స్ కేసులో ఇరుపక్షాల మధ్య రాజీ కుదిరిందని హైకోర్టును హెూంమంత్రి వంగలపూడి అనిత ఆశ్రయించారు. ఫిర్యాదుదారు, తన మధ్య రాజీ కుదిరిన నేపథ్యంలో విశాఖలోని 7వ స్పెషల్ మేజిస్ట్రేట్ కోర్టులోని కేసును కొట్టేయాలని ఆమె కోరారు. ఏ విధంగా రాజీ చేసుకున్నారో వివరించకపోవడాన్ని హైకోర్టు ఆక్షేపించింది. అనిత తనకు ఇవ్వాల్సిన డబ్బు ఇవ్వలేదంటూ కింది కోర్టులో ఫిర్యాదు దాఖలు చేసిన వేగి శ్రీనివాసరావుతో స్వయంగా మాట్లాడింది. ఎంత మొత్తానికి రాజీ కుదిరిందో ఆరా తీసింది. కింది కోర్టులో తప్పుడు కేసు వేశారనే అభియోగాల మాటేమిటని ప్రశ్నించింది. కింది కోర్టులోని కేసును ఏం చేస్తారని కూడా ప్రశ్నించింది. దీనిపై శ్రీనివాసరావు.. తాను అనితపై తప్పుడు కేసు పెట్టలేదని, డబ్బు కోసం తిరగలేక రాజీ చేసుకున్నట్లు చెప్పారు. అనిత తరపున న్యాయవాది సతీష్ కల్పించుకుని రాజీ జరిగినందున శ్రీనివాసరావు తనపై దాఖలు చేసిన చెక్‌బౌన్స్ కేసును కింది కోర్టులో కొనసాగించరాదన్నారు. దీనిపై హైకోర్టు.. ఇదెలా రాజీ అవుతుందని, పోరాటం చేయకపోవడం వల్ల రాజీ చేసుకోవడం ఎలా అవుతుందని కూడా ప్రశ్నించింది. రాజీని రికార్డ్ చేయడానికి వీలుగా అన్ని వివరాలు తమకు నివేదించాలని అనితను ఆదేశించింది. ఈ నెల 10న జరిగే విచారణకు శ్రీనివాస్‌రావు ఆన్‌లైన్ ద్వారా హాజరయ్యేందుకు అనుమతి ఇచ్చింది. ఈ మేరకు జస్టిస్ విఆర్‌కె కృపాసాగర్ సోమవారం ఆదేశించారు. అనిత 2015 అక్టోబరు ఒకటిన వేగి శ్రీనివాసరావు నుంచి ఎన్నికల ఖర్చుల నిమిత్తం రూ.70 లక్షలు అప్పు తీసుకున్నారు. ఆ మొత్తం తీర్చకపోవడంతో 2018లో అనితపై శ్రీనివాసరావు సూట్ వేశారు. ఇటీవల అనిత హెూంమంత్రి అయ్యారు. ఇరుపక్షాల మధ్య రాజీ కుదిరిందని ఆమె హైకోర్టును ఆశ్రయించారు.

## వెయిట్ లిఫ్టర్ ప్రేమ్ సాగర్ కు ఘన సత్కారం...



జనం రిపోర్టర్ గుంటూరు : . గుంటూరు. నాగార్జున విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్న జాతీయస్థాయి ఇంటర్ యూనివర్సిటీ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ 2024-25 పోటీల్లో కాంస్య పథకం సాధించిన దేవరకొండ ప్రేమ్ సాగర్ ను మంగళవారం నాడు గుంటూరులోని బ్యాంక్ ఆఫ్ బరోడా రీజనల్ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. రీజనల్ మేనేజర్ కృపా కిరణ్ రెడ్డి, చీఫ్ మేనేజర్ ప్రదీప్, ప్రేమ్ సాగర్ ను దుశ్శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. అలాగే ప్రేమ్ సాగర్ తండ్రి దేవరకొండ ప్రవీణ్ కుమార్ కు అభినందనలు తెలియజేశారు. తమ సహెూద్యోగి ప్రవీణ్ కుమారుడు జాతీయస్థాయిలో రాణించటం సంతోషంగా ఉందని, ప్రేమ్ సాగర్ మరిన్ని పథకాలు సాధిస్తూ అంతర్జాతీయ స్థాయిలో కీర్తి గడించాలని రీజినల్ మేనేజర్ కృపాకిరణ్ రెడ్డి కొనియాడారు. తమ బ్యాంకు నుండి సంపూర్ణ సహాయ సహకారాలు అందే విధంగా చూస్తామని చీఫ్ మేనేజర్ ప్రదీప్ ప్రేమ్ సాగర్ కు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఆఫ్ బరోడా రీజినల్ మేనేజర్ ఎస్ కృపాకిరణ్ రెడ్డి, చీఫ్ మేనేజర్ ప్రదీప్, ప్రేమ్ సాగర్ తండ్రి ప్రవీణ్ కుమార్ మరియు కార్యాలయ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం చర్చ నుంచి పారిపోతోంది

### పార్లమెంట్‌లో ప్రతిపక్షాల ఆందోళన

### ఉభయ సభలు వాయిదా

### లోక్‌సభలో కోస్టల్ షిప్పింగ్ బిల్లు

అదానీ ముడుపుల వ్యవహారంపై ప్రధాని మోడీ మౌనం వీడాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. అదానీ గ్రూప్ లంచంపై చర్చించాలని, ఈ అంశంపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) వేయాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్షాలు ఆందోళన చేయడంతో పార్లమెంట్ ఉభయ సభలు దద్దరిల్లాయి. ప్రభుత్వం చర్చకు ముందుకు రాకపోవడంతో పార్లమెంట్ ఉభయ సభలు వాయిదాల పర్వంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. నిమిషాల్లోనే లోక్‌సభ, రాజ్యసభ మంగళవారానికి వాయిదా పడ్డాయి. తొలుత లోక్‌సభ ప్రారంభం కాగానే స్పీకర్ ఓం బిర్లా ప్రశ్నోత్తరాలు నిర్వహించేందుకు ప్రయత్నించారు. దీంతో ప్రతిపక్ష సభ్యులు వెల్‌లోకి దూసుకెళ్లి ఆందోళన చేపట్టారు. అదానీ అంశంపై ప్రధాని స్పందించాలంటూ నినాదాలను హెూరెత్తించారు.ఈ ఆందోళనల మధ్యే కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్ కోస్టల్ షిప్పింగ్ బిల్లును ప్రవేశపెట్టారు. అనంతరం సభను వాయిదా వేశారు.

న్యూఢిల్లీ–ఇటు లోక్‌సభ, అటు రాజ్యసభలోనూ ప్రతిపక్షాలు పట్టువీడటంలేదు. అదానీ ముడుపుల వ్యవహారంలో కేంద్రం వైఖరి తెలియజేయాలంటూ ఆందోళనలు కొనసాగుతూనే ఉన్నాయి. సోమవారం లోక్‌సభలో ప్రతిపక్షాల ఆందోళనను హైజాక్ చేసేలా.. స్పీకర్ ఓం బిర్లా వ్యవహరించారు. ఎలాగైనా ఓ ప్రశ్న అడిగేందుకు అనంతపురం ఎంపీ అంబికా జి.లక్ష్మీనారాయణను స్పీకర్ పిలిచారు. ఆయన ప్రశ్నకు కేంద్ర స్కిల్ మంత్రి జయంతి చౌదరి సమాధానం చెప్పారు. వెంటనే లక్ష్మీనారాయణ సప్లిమెంటరీ ప్రశ్న అడిగారు. దానికి సమాధానం చెప్పిన తరువాత, సభను మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేశారు. తిరిగి ప్రారంభమైన సభలోనూ ప్రతిపక్షాలు తమ ఆందోళన కొనసాగించాయి. మరోవైపు రాజ్యసభలో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. చైర్మెన్ జగదీప్ ధన్కర్ సభను ప్రారంభిస్తూ ప్రతిపక్ష సభ్యులు ఇచ్చిన 20 వాయిదా తీర్మాన నోటీసులను తిరస్కరించారు. మధ్యాహ్నం 12 గంటలకు సభను వాయిదా వేసిన ఆయన తిరిగి ప్రారంభమెన రెండు నిమిషాల్లోనే సభను మంగళవారానికి వాయిదా వేశారు. నాలుగు రోజుల్లో కేవలం 54 నిమిషాలు లోక్‌సభ, 75 నిమిషాలు రాజ్యసభ కార్యకలాపాలు జరిగాయి. గత సోమవారం కేవలం ఆరు నిమిషాల పాటే లోక్‌సభ కార్యకలాపాలు జరగగా, బుధ, గురువారాల్లో రోజుకు 14 నిమిషాలు, శుక్రవారం 20 నిమిషాల పాటు మాత్రమే సభ కొనసాగింది. రాజ్యసభలో గత సోమవారం 33 నిమిషాలు కార్యకలాపాలు జరుగగా, బుధవారం 13 నిమిషాలు, గురువారం 16 నిమిషాలు, శుక్రవారం 13 నిమిషాల పాటే సభ జరిగింది.



### చర్చ నుంచి ప్రభుత్వం పారిపోతోంది : ప్రతిపక్షాలు

అమెరికా కోర్టులో గౌతమ్ అదానీపై చార్జిషీట్, సంభాల్ హింసతో సహా పలు సమస్యలపై పార్లమెంటులో చర్చలు జరగకుండా ప్రభుత్వం తప్పించుకుంటుందని ప్రతిపక్షాలు విమర్శించాయి. అదానీ, మణిపూర్, సంభాల్, అజ్మీర్‌లపై తక్షణ చర్చకు ఇండియా బ్లాక్ పార్టీలు నోటీసులు ఇచ్చాయని, కానీ మోడీ ప్రభుత్వానికి పార్లమెంటు పని చేయడం ఇష్టం లేదని ఆరోపణలు చేశాయి. అందుకే చర్చకు అంగీకరించటం లేదని పేర్కొన్నాయి. "ఈ పరిస్థితి నిజంగా అసాధారణమైనది. ప్రతిపక్షం చర్చను కోరుతోంది. కానీ ప్రభుత్వం దాని నుంచి పారిపోతోంది" అని కాంగ్రెస్ నేత జైరాం రమేష్ అన్నారు. నవంబర్ 26న రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏండ్లు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగంపై రెండ్రోజుల పాటు చర్చ జరగాలని ప్రతిపక్ష ఇండి యా బ్లాక్ పార్టీలు కూడా కోరుతున్నాయని ఆయన అన్నారు. ఈ చర్చకు సంబంధించిన తేదీలను మోడీ ప్రభుత్వం ఇంకా ప్రకటించలేదని పేర్కొన్నారు.

### పార్లమెంటరీ ప్రతిష్టంభన ముగింపునకు అంగీకారం

### పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు

పార్లమెంటరీ ప్రతిష్టంభన ముగింపునకు ప్రభుత్వం, ప్రతిపక్షాలూ అంగీకరించాయి. ఉభయ సభల్లో రాజ్యాంగంపై చర్చకు అంగీకరించాయి. నవంబర్ 25న శీతాకాల సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి అదానీ, సంభాల్ హింసాకాండ, మణిపూర్‌లో అశాంతి వంటి విషయాలపై ప్రతిపక్షాల నిరసనల ఫలితంగా లోక్‌సభ, రాజ్యసభలు నిరంతరం వాయిదా పడుతూ వస్తోన్నాయి. మంగళవారం నుంచి లోక్‌సభ, రాజ్యసభలు సజావుగా సాగుతాయని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు విశ్వాసం వ్యక్తం చేశారు. పార్లమెంటరీ ప్రతిష్టంభనను తొలగించేందుకు అధికార బీజేపీ, ప్రతిపక్ష పార్టీలు సోమవారం ఒక ఒప్పందానికి వచ్చినట్టు తెలిసింది. పార్టీల ఫ్లోర్ లీడర్లతో స్పీకర్ ఓం బిర్లా సమావేశం నిర్వహించారు. సమావేశానికి హాజరైన కిరెణ్ రిజిజు విలేకరులతో మాట్లాడుతూ డిసెంబర్ 13, 14 తేదీల్లో లోక్‌సభలో రాజ్యాంగంపై చర్చను, డిసెంబర్ 16, 17 తేదీల్లో రాజ్యసభలో చర్చ జరుగుతుందని చెప్పారు. రాజ్యాంగ సభ రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏండ్లు పూర్తయిన సందర్భంగా పార్లమెంట్ ఉభయ సభల్లో చర్చలు జరపాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. మంగళవారం నుంచి పార్లమెంట్ సజావుగా సాగుతుందని రిజిజు విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సమావేశానికి హాజరైన పలువురు ప్రతిపక్ష నేతలు కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

## 'కులగణన'పై ఈయనకు గుర్రెందుకు

మాజీ డీజీపీ అరవిందరావు నవంబర్ 23న ఆంధ్రజ్యోతి దినపత్రికలో కులగణనను వ్యతిరేకిస్తూ ఒక వ్యాసం రాశారు. కులగణన చేయడం భారతీయ సమాజాన్ని విడగొట్టే కుట్రగా చెప్పారు. ఇది బ్రిటీషు పాలకులు భారతీయ సమాజాన్ని విభజించే ఎజెండాతో అనుసరించిన పంథా అని అన్నారు. అలాంటి పరిస్థితి రాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదని, కులగణన జరిగితే సమాజంలో అల్లకల్లోలం ఏర్పడుతుందని, దాన్ని పోలీసులుగాని, ఆర్మీగాని అదుపు చేయలేరని ఆందోళన పడ్డారు. తన వాదనను సమర్థించుకోవడానికి అవాస్తవాలు చెప్పారు,వక్రీకరణలు జోడించారు. నిజానికి ఈ దేశ మూలవాసులకి అసలైన మొదటి శత్రువులు నాడు పశ్చిమాసియా నుండి వచ్చిన ఆర్యులే. ఆ తర్వాతనే మరేవరైనా కావొచ్చు. అరవిందరావు వర్ణవ్యవస్థ అనాదిగా ఉందని, అదేమి భారతదేశ ప్రత్యేకత కాదని, ఇలాంటి వ్యవస్థలు ప్రపంచమంతా వున్నాయన్నారు. ఆయన చెప్పింది పాక్షిక సత్యమే. బ్రిటీషువారు వచ్చాకే భారతదేశంలో వర్ణవ్యవస్థ ఉనికిలోకి వచ్చిందనడం, వారొచ్చిన తర్వాతనే దేశంలో విచ్ఛిన్నకర పరిస్థితులు దాపురించాయనడం, అస్పృశ్యత బ్రిటీష్ వారు రాకముందు లేదనడం, అమాయకత్వం లేదా తెలివితక్కువతనం లేదా మోసకారితనం అవుతుంది. బ్రిటీషు వారికి నల్ల జాతీయులంటే చులకన భావన ఉంది. దేశ సంపద కొల్లగొట్టారు. ఉద్యమాలను అణచివేశారు. కాని వారి కాలంలో తమ అవసరార్థం ఈ దేశ ప్రజలకు ఉపయోగపడే సంస్క రణలు అనేకం చ్టేశారన్నది వాస్తవం. వేల ఏండ్లుగా సాగుతున్న బ్రహ్మణిజాన్ని దాని ఆధిపత్యాన్ని దెబ్బతీసే విధంగా మూఢచారాలను నిషేధించారు. "సతీసహగమనం" రద్దు చేశారు. వర్ణాశ్రమ ధర్మానికి భిన్నంగా విద్య ప్రజలందరికి అందించే ప్రయత్నం చేశారు. విద్య అంటే మత గ్రంథాలు, పురాణాలు వల్లె వేయడం కాదని లోకజ్ఞానాన్ని పెంచే లెక్కలు, సైన్సు, చరిత్ర, భూగోళం, సామాజిక శాస్త్రం వంటివని వాటిని భోదనాంశాలుగా చేశారు. ఫలితంగానే పూలే, పెరియార్, అంబేద్కర్ లాంటి మహనీయులు నాటి భారతీయ సమాజం నుండి తయారయ్యారు. వారికి సేవకులను తయారు చేసుకోవడమూ అందులో ఇమిడి ఉంది. అది వేరే విషయం. అరవిందరావు కులవ్యవస్థ ఇస్లాం వచ్చాకో, క్రైస్తవం అవతరించాకో ప్రారంభమయినట్లు చెప్పడం మోసకారితనమ వుతుంది. ఈ విషయమై స్వామి వివేకానంద ఏమి చెప్పారో చూడండి. "అస్పృశ్యులు అనబడే ప్రజలను ఈనాటి అధ్వాన్న స్థితికి దిగజార్చింది ఎవరు? ఎవరు దీనికి బాధ్యులు? దీనికి ఆంగ్లేయులు మాత్రం కారణం కాదు. అనేక పారమార్థిక, వ్యవహారిక సిద్ధాంతాలను కనిపెట్టిన




హిందూమతంలోని కుటిలులే ఇందుకు కారణం" అని స్పష్టంగా చెప్పారు. రామకృష్ణ మఠం ప్రచురించిన "స్వామి వివేకానంద" పుస్తకంలోని పదహారో పేజీలో ఈ విషయం స్పష్టంగా ఉంది. స్వామి వివేకానంద చెప్పిందైనా అరవిందరావు పరిగణలోకి తీసుకొని ఉంటే బావుండేది. వర్ణవ్యవస్థగా చెప్పబడేది కేవలం సమాజ అవసరాల కోసం, సౌలభ్యం కోసం ఏర్పడ్డ వృత్తుల విభజన మాత్రమే, ఆ వృత్తులు వంశ పారంపర్యం కాదు. అక్కడ ఉచ్చం, నీచం, అంటరానితనం అంటూ తారతమ్యాలు లేవు. ఒక వృత్తి నుండి మరే వృత్తికైనా మారే స్వేచ్ఛ వుండేది. ఎలాంటి వివక్షలు లేవని ఆయన వాదన. ఆయన నిజంగానే ఆ వాదనను నమ్మేవారయితే మనుస్మృతిని రామాయణ, మహాభారతంలో వర్ణవ్యవస్థకు అనుకూలంగా ఉన్న అంశాలను ఖండ ఖండాలుగా చీల్చి చెండాడేవారు. కానీ, మన సమాజంలోని వర్ణ కుల వ్యవస్థకు గ్రీస్ మరికొన్ని ప్రాచీన నాగరిక దేశాలకు చెందిన బానిస వ్యవస్థలకు మౌలిక తేడాలున్నవి. రెండింటిలో దోపిడీ చేసే వారికి దోపిడీ చేయబడే వారికి మధ్య వైరుధ్యమే ప్రధానమైనది. అయితే ప్రధాన తేడా ఏమిటంటే అక్కడ బాని సల పేరిట దోపిడీ చేసేవారు. ఇక్కడ వర్ణం, కులం ముసుగులో దోపిడీ కొనసాగింది. ఈ వ్యవస్థలను నిలబెట్టడానికి, దీర్ఘకాలిక ప్రయోజనాలను బలపర్చు కోవడానికి ఒక సైద్ధాంతిక, తాత్విక మత చట్రం, నిర్మితమైనది. బయటి ప్రపంచ దేశాలలో కులవివక్ష, అంటరానితనం, మైల సిద్ధాంతం వగైరాల్లేవు. ఆర్థిక అవసరాల కోసం ఏర్పాటు చేసుకున్న తత్కాలిక నిర్బంధ చట్టాలవి. దేవుడే అసమానతలు సృష్టించాడని, దేవుడి నోటి నుండి, బ్రాహ్మణులు బాహువుల నుండి క్షత్రియులు, తొడల నుండి వైశ్యులు, పాదాల నుండి శూద్రులు పుట్టారని, హిందువులు పవిత్రంగా భావించే గ్రంథాలన్నీ చెపుతాయి. శూద్రుల పట్ల వివక్ష పాటించాలని, దళితులను అంటరానివారిగా చూడాలని, మహిళలను అణిచి ఉంచాలని చెపుతాయి. ఇతర వ్యవస్థల్లో ఇది మనకు కనపడదు. కానీ అరవిందరావు రెంటిని ఒకే గాట కట్టి మాయ చేస్తున్నారు. యూరప్‌లో కూడా కులవ్యవస్థ ఉన్నట్లు, అది పారిశ్రామిక విప్లవం ద్వారా అంతమయినట్లు ఆధారం లేని వాదనలు చేస్తున్నారు. ఇంగ్లీషు వారు రాకపోతే మన దేశంలోనూ పారిశ్రామిక విప్లవం వచ్చి కులవ్యవస్థ పటాపంచలయ్యేదని అన్నారు. వారు చెప్పిన మరో అవాస్తవం ఏమిటంటే, హిందుమత గ్రంథాలు కులవ్యవస్థకు మూలమైన వర్ణవ్యవస్థ భారతీయ సమాజానికి ఏ నష్టం చేయలేదన్నది. పైగా లాభమే చేసిందని వాధిస్తున్నారు. కులగణన ద్వారా ప్రస్తుత ఆధిపత్య వర్ణాలకు ప్రయోజనకారిగా వున్న వర్ణ, కులవ్యవస్థలు నిర్వీర్యమవుతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత నిచ్చెనమెట్ల కులవ్యవస్థలో బ్రహ్మణ, క్షత్రియులకు ఎలాంటి ఇబ్బందులు లేవు. చదువు, సంపదలు కింది కులాలకు నిషేధించి తాము సమాజంపై పెత్తనం చేస్తూ సుఖ, సౌఖ్యాలు అనుభవించారు. ఇప్పటికి అనుభవి స్తున్నారు. వారు ఈ సౌకర్యాలు కొనసాగాలనుకోవడం సహజం. మన సమాజంలో కులం కొందరికి వరమైతే, కోట్లాను కోట్లమందికి శాపంలా దాపురించింది. సంపన్నులంతా ఎక్కువగా అగ్రకులాల నుండే వున్నారు. పేదలంతా దాదాపు ఎస్సీ, ఎస్టీ, బీసి కులాల నుండే వున్నారు. కులం ప్రభావితం చేయని రంగమంటూ లేదు. ఒక ఉదాహరణ చూస్తే ఇదెంత వాస్తవమో గమనించవచ్చు. ఈ ఏడాది జూన్ 30న దినపత్రికలలో ఈ వార్త వచ్చింది. ప్రపంచ అసమానతల నివేదిక వారు బహిర్గత పర్చారు. భారతదేశంలోని శతకోటీశ్వరులలో 88శాతం అగ్రకులస్తులే. జనాభాలో 15శాతం కూడా లేని అగ్రకులాలకు చెందినవారే సంపన్నుల్లో 88శాతం వున్నారు. మిగతా కులాలన్నింటి నుండి కేవలం 12శాతం మాత్రమే. ఇదే పరిస్థితి, రాజకీయ, న్యాయవ్యవస్థ, బ్యూరోక్రసి, మీడియా అధిపతుల్లోనూ కనిపిస్తుంది. గత మూడు, నాలుగు తరాల నుండి బీసీ, ఎస్సీ, ఎస్టీ కులాలకు వారు చదువుకొని విజ్ఞాన వంతులవుతున్నారు. ఆర్థికంగా మధ్య తరగతి వర్గాలలోకి చేరగలుగుతున్నారు. చైతన్యవంతులు కాగలుగుతున్నారు. తరతరాలుగా తమ పూర్వీకులకు జరిగిన అన్యాయాలు గుర్తిస్తున్నారు. ఇప్పటికీ తాము అన్నిరంగాల్లో వెనుకబడిన విషయా

## అధిక వాటా సమంజసమా..



మన దేశం అనాదిగా నిచ్చెన మెట్ల కుల వ్యవస్థలో కూరుకుపోయింది. అయితే, ఈ వ్యవస్థలో దళితులను అట్టడుగు స్థానంలో ఉంచడం దారుణం. తద్వారా దళితవర్గాలు వేల ఏండ్ల నుంచి సామాజిక హక్కులకు నోచుకోక.. అస్పృశ్యత, అంటరానితనాన్ని అనుభవించారు. అందుకే, వారి అభ్యున్నతి కోసం అంబేద్కర్ నాడు రాజ్యాంగంలో 15 శాతం రిజర్వేషన్లు కల్పించారు. షెడ్యూల్డ్ కులాల్లో 59 ఉపకులాలు ఉండగా.. ప్రధానంగా మాదిగ, మాలలు అత్యధికంగా ఉన్నారు. అయితే, వారిలో జనాభాపరంగా అత్యధికంగా ఉండి, వెనుకబడిన కులం మాదిగ. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో మాదిగలను పలు రకాల పేర్లతో పిలుస్తారు. ఉమ్మడి ఏపీలో మాలలతో పోలిస్తే మాదిగలే అత్యధికులు. కానీ, వారు విద్య, ఉద్యోగ, రాజకీయపరంగా వెనుకబడ్డారు. మెజారిటీలైన మాదిగ కులానికి రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లలో తగిన వాటా దక్కకపోవడమే అందుకు ప్రధాన కారణం. ఈ విషయాన్నీ పలు కమిషన్లు కూడా ధృవీకరించాయి. దళిత సామాజికవర్గంలోని మాల, మాదిగ వర్గాల నడుమ అసమానతల కారణంగా ఈ రెండింటి మధ్య వైరుధ్యం పెరిగింది. ఈ నేపథ్యంలోనే మందకృష్ణ మాదిగ, తదితర మాదిగ మేధావుల నేతృత్వంలో 1994న మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఏర్పడింది. దీని ఆధ్వర్యంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఉద్యమం మొదలైంది. దీంతో నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 1996లో వర్గీకరణ అంశంపై జస్టిస్ పి.రామచంద్రమూర్తి కమిషన్‌ను నియమించారు. వెనకబాటుతనం ఆధారంగా షెడ్యూల్డ్ కులాలను ఏ, బీ, సీ, డీ అనే నాలుగు వర్గాలుగా వర్గీకరణ చేయాలని ఈ కమిషన్ సిఫారసు చేసింది. అంతేకాదు, ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను విద్య, ఉద్యోగాల్లో వర్తింపజేయాలని సూచించింది. ఈ కమిషన్ నివేదిక మేరకు 2000 సంవత్సరం నుంచి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను అమలుపరిచారు. దీని ప్రకారం బీ వర్గంలో ఉన్న మాదిగలకు 7 శాతం, సీ వర్గంలో ఉన్న మాలలకు 6 శాతం, ఇతర ఉపకులాలకు మిగతా శాతాన్ని వర్తింపజేశారు. దీంతో కొంతవరకు మాదిగలకు విద్య, ఉద్యోగాల్లో లబ్ధి చేకూరింది. అయితే, ఎస్సీ కులాల్లో సామాజిక సమానత్వం కోసం అమలుపరిచిన ఉప వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని మాల సోదరులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీంతో ఉమ్మడి ఏపీలో అమల్లో ఉన్న ఎస్సీ ఉప వర్గీకరణను సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఇదే ఈవీ చెన్నయ్య వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా–2004 కేసుగా పేర్కొంటారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో మాదిగ ఉప కులాలు నిరసన వ్యక్తం చేసి, వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చాయి. దీంతో 2007లో అప్పటి కేంద్ర ప్రభుత్వం ఉషా మెహ్రా కమిషన్‌ను నియమించింది. రిజర్వేషన్ల వర్గీకరణ అవసరమని ఈ కమిషన్ కూడా నొక్కిచెప్పింది. కానీ, ఓట్ల రాజకీయం కోసం ప్రభుత్వాలు ఇన్నాళ్లు దాటవేశాయి. ఇటీవల స్టేట్ ఆఫ్ పంజాబ్, ఇతరులు వర్సెస్ దేవీందర్‌సింగ్ కేసులో గతంలో ఇచ్చిన తీర్పును పునఃసమీక్షించి 2024 ఆగస్టు 1న రాష్ట్రాలు ఎస్సీ వర్గీకరణ చేసుకోవచ్చని సర్వోన్నత న్యాయస్థానం తీర్పు ఇచ్చింది. ఈ తీర్పుతో 20 ఏండ్ల నిరీక్షణకు తెరపడింది. సుప్రీం కోర్టు తీర్పులో పలు విషయాలను ప్రస్తావించింది. ఎస్సీ కులాల్లో ఎక్కువ, తక్కువలున్నాయాని చెప్పింది. సామాజిక, ఆర్థిక స్థితిగతుల గణాంకాలను సేకరించి, వాటి ఆధారంగా వర్గీకరణ చేయాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ తీర్పు తర్వాత మాలల్లో అలజడి మొదలైంది. మాల, మాదిగ సోదరుల మధ్య విమర్శలు తీవ్రస్థాయికి చేరాయి. ఈ రెండు కులాల మధ్య వైషమ్యాలు మరింత పెరిగిపోతుండటం విచారకరం. ఈ విమర్శల పరంపరలో రాజకీయ నాయకులు భాగం కావడం ఆందోళనకరం. మాలలతో పోలిస్తే మాదిగలు వెనకబడ్డారనేది వాస్తవం. మాదిగలు ఇప్పటికీ పారిశుద్ధ్య కార్మికులుగా జీవిస్తున్నారు. విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో మాదిగలు వెనుకబడ్డారు. వాస్తవానికి, ఏపీలో మాలల జనాభా ఎక్కువ. బ్రిటిష్ పరిపాలనలో ఆంధ్ర ఉన్న సమయంలోనే వీరు విద్య, ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకున్నారు. నైజాం పాలనలో ఉన్న మాదిగలు మాత్రం చర్మకార వృత్తికే పరిమితమయ్యారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో మాదిగలు కన్నా తక్కువ సంఖ్యలో ఉన్న మాల సోదరులు రిజర్వేషన్లలో మెజారిటీ వాటాను కోరడం ఎంతవరకు సబబు? ఏండ్ల నుంచి అణచివేతకు గురైన జాతిగా మాదిగ సమాజం సామాజిక వివక్షను అనుభవిస్తున్నది. అణచివేతకు గురైన వర్గాన్ని, ఆధిపత్యం వర్గంతో సమానం చేయడానికే కదా రిజర్వేషన్లను అంబేద్కర్ కల్పించారు. ఈ క్రమంలో రిజర్వేషన్ ఫలాల్లో కూడా అసమాన పంపిణీ జరగడం వల్ల మరింత నష్టం చేకూరుతుంది. కాబట్టి, జనాభా ప్రాతిపదికన నిష్పక్షపాతంగా ఎస్సీ వర్గీకరణ చేయాల్సిన అవసరం ఉన్నది.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com